VELTHURU TELUGU DAILY

వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ :శుక్రవారం 02.10.2026

సంపుటి : 09 సంచిక : 110 పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com

2

క్రెడిట్‌కార్డు ఛార్జీలు తగ్గిస్తామని.. రూ.3.50 లక్షల స్వాహా

9/11 తరహా మారణహోమాన్ని భారతీయుడు నివారించాడు: మోదీ

- ఫ్లైదుబాయ్ పైలట్ స్మిత్ మచ్చర్ 174 మంది ప్రాణాలను కాపాడినట్లు ప్రశంసలు
- మచ్చర్ ధైర్యాన్ని ప్రధాని మోదీ 9/11 తరహా మారణహోమాన్ని నివారించిన ఘటనగా అభివర్ణించారు
- అసాధారణ ధైర్యం, సమయస్ఫూర్తితో మచ్చర్ స్పందించారని మోదీ కొనియాడారు

11

అణు పరీక్షలను పసిగట్టేందుకు అమెరికా కొత్త ప్రయోగం..!

- అణు పరీక్షలను గుర్తించేందుకు అమెరికా నెవాడాలో కొత్త ప్రయోగం.
- అణుయేతర రసాయన పేలుడు పదార్థాలతో ప్రయోగం నిర్వహణ.
- తక్కువ స్థాయి అణు విస్ఫోటనాలను గుర్తించడమే

2

ఆ పైలట్‌కు 'ఉగ్ర' భావజాలం: నెతన్యాహు

- ఫ్లైదుబాయ్ పైలట్‌పై ఉగ్ర భావజాలం ఆరోపణలు ఉన్నాయని నెతన్యాహు పేర్కొన్నారు.
- ఘటనపై ఉగ్రవాదం, ఇతర కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది.
- సౌదీ, ఇజ్రాయెల్, యూఏఈ, అమెరికా, ఒమన్ అధికారులు దర్యాప్తులో భాగస్వామ్యం

2

ఉద్యోగులకు రెండు డీఏలు..

10 సాగునీటి ప్రాజెక్టులకు బ్రేక్

- రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయాలు
- కరువు పరిస్థితులపై అఖిలపక్ష భేటీ
- 65 లక్షల టన్నుల ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు
- విద్యుత్తు డిమాండ్‌కు అనుగుణంగా కొత్త ప్రాజెక్టులు
- డిజిటల్ మీడియా ప్రకటనలకు ప్రత్యేక విధానం

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 1

రాష్ట్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు రెండు డీఏలు మంజూరు చేయాలని నిర్ణయించింది. 2024 నుంచి బకాయి ఉన్న డీఏల్లో రెండు డీఏలను వెంటనే మంజూరు చేయడంతో పాటు, అప్పటి నుంచి బకాయి ఉన్న ఎరియర్స్‌ను వాయిదాల్లో చెల్లించాలని నిర్ణయించింది. ఉద్యోగ సంఘాలతో ఇటీవల జరిగిన చర్చల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల ప్రతి ఏడాది రాష్ట్ర ప్రభుత్వంపై రూ.2,500 కోట్ల ఆర్థిక భారం పడనుంది.

కరువు పరిస్థితులపై చర్చ.. అఖిలపక్ష సమావేశం

రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించింది. ఈ వానాకాలంలో రాష్ట్రంలో దాదాపు 17 శాతం వర్షపాతం లోటు నమోదైందని, నిన్నటితో రుతుపవనాల కాలం ముగిసిందని పేర్కొంది. దాదాపు 235 మండలాల్లో తీవ్ర వర్షాభావంతో కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో తక్షణం చేపట్టాల్సిన చర్యలపై కేబినెట్ సబ్‌కమిటీలో చర్చించాలని నిర్ణయించింది. త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైతు సంఘాలతో పాటు వివిధ రంగాల నిపుణులతో సమావేశాలు నిర్వహించి, ఎల్‌నినో పరిస్థితులు, చేపట్టాల్సిన ఉపశమన చర్యలపై సలహాలు, సూచనలు స్వీకరించాలని నిర్ణయించింది. కరువు మండలాలను ప్రకటించడంతో పాటు రాష్ట్రానికి తగిన సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రివర్గం కోరింది. త్వరలో మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితిని నివేదించనుంది.

65 లక్షల టన్నుల ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారు. ఈ సీజన్‌లో దాదాపు 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని పౌరసరఫరాల శాఖ అంచనా వేసింది. కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రివర్గం ఆదేశించింది.

20 వేల మెగావాట్లకు చేరిన విద్యుత్తు డిమాండ్

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో విద్యుత్తు వినియోగం గణనీయంగా పెరిగిందని కేబినెట్ పేర్కొంది. సాధారణంగా రోజుకు 15 వేల మెగావాట్ల విద్యుత్తు వినియోగం ఉండగా, ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో 19,892 మెగావాట్ల పీక్ డిమాండ్‌కు చేరింది. గత ఏడాది 16,613 మెగావాట్ల గరిష్ట వినియోగం నమోదైంది. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్తు ఉత్పత్తి, సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించింది. ఎక్కడా విద్యుత్తు కోత లేకుండా అవసరమైనంత విద్యుత్తును సమకూర్చుకోవడంతో పాటు డిమాండ్ మేరకు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని

మిగతా 2వ పేజీలో..

ఈనెల 4న మధ్యాహ్నం కరీంనగర్ కు అమిత్ షా రాక

- బండి సంజయ్ తో కలిసి ప్రతిమ మెడికల్ కాలేజీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు హాజరుకానున్న అమిత్ షా
- ప్రతిమ డీమ్డ్ యూనివర్శిటీ బిల్డింగ్ పనులకు శంకుస్థాపన చేయనున్న అమిత్ షా
- అమిత్ షా పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన బండి సంజయ్

2

రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. చంద్రబాబు పిల్లి

- నా ఆస్తులు.. రేవంత్ కుటుంబ ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి
- సవాల్ చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2

చెక్కుల చెల్లింపులకు తొలగిన చిక్కులు

- సర్పంచ్, ఉప సర్పంచ్‌ల మధ్య పంచాయితీకి చెక్
- గ్రామ పంచాయతీల్లో అడ్డంకులు లేకుండా ప్రభుత్వం కీలక ఆదేశాలు
- మంత్రి సీతక్క ఆదేశాలతో జిల్లా కలెక్టర్లకు పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు
- చెక్కులపై సంతకాలు లేదా డిజిటల్ సంతకాల్లో కారణం లేకుండా జాప్యం చేస్తే చర్యలు
- 7 పని దినాల్లో సంతకం చేయకపోతే కలెక్టర్ విచారణ
- జాప్యం ఉద్దేశపూర్వకమని తేలితే చట్ట ప్రకారం చర్యలు

11

వృద్ధుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- 33 జిల్లాల్లో దశలవారీగా వృద్ధాశ్రమాలు
- చేయూత పింఛన్ ద్వారా 15.60 లక్షల మందికి లబ్ది
- ప్రతి జిల్లాలో వృద్ధుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారి
- వృద్ధాప్యంలో ఆర్థిక భారం పడకుండా పది లక్షల వరకు నగదు రహిత వైద్యం

2

2

శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి మహేష్ కుమార్ గౌడ్‌కు ఘన ఆహ్వానం

- మారగాని శ్రీనివాస్ రావు ఆహ్వాన పత్రికను అందజేశారు
- అక్టోబర్ 4న రవీంద్ర భారతిలో కళ్యాణ మహోత్సవం
- భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకుల విజ్ఞప్తి

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్

- డీఏలతో రాష్ట్ర ప్రభుత్వంపై రూ.2,500 కోట్ల అదనపు భారం.
- తెలంగాణలో విద్యుత్ వినియోగం 19,892 మెగావాట్లకు చేరింది.
- రాష్ట్రంలో 17 శాతం తక్కువ వర్షపాతం, 235 మండలాల్లో కరవు పరిస్థితులు.
- ఎల్‌నినో పరిస్థితులపై అత్యవసర నివేదిక, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయం.

2

వృద్ధుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- 33 జిల్లాల్లో దశలవారీగా వృద్ధాశ్రమాలు
- చేయూత పింఛన్ ద్వారా 15.60 లక్షల మందికి లబ్ధి
- ప్రతి జిల్లాలో వృద్ధుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారి
- వృద్ధాప్యంలో ఆర్థిక భారం పడకుండా పది లక్షల వరకు నగదు రహిత వైద్యం
- వృద్ధుల సంరక్షణ కోసం 1700 మందికి జెరియాట్రిక్ కేర్ వింగ్ లో శిక్షణ
- 30 డే కేర్ కేంద్రాల్లో ఉచిత సేవలు
- ట్రిబ్యునళ్లలో కేసుల దాఖలు ప్రక్రియ సులభతరం
- ట్రిబ్యునళ్లలో 2,505 భరణం కేసులు దాఖలు కాగా 1,346 కేసులు పరిష్కారం
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 01:

వృద్ధుల గౌరవం, భద్రత, ఆరోగ్యం, ఆర్థిక భరోసాకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు.వృద్ధులు తమ సమస్యలను సులభంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా ప్రతి జిల్లాలో ప్రత్యేక అధికారిని నియమించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాల అమలు, వారి హక్కుల పరిరక్షణ, ఫిర్యాదుల పరిష్కారాన్ని జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ముఖ్య అతిథిగా అలాగే సహచర బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 1990 డిసెంబర్ 14న తీర్మానం 45/106 ద్వారా అక్టోబర్ 1ను అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. వృద్ధుల సేవలను గుర్తించడం, వారి జీవనాన్ని ప్రభావితం చేస్తున్న సమస్యలపై సమాజంలో అవగాహన కల్పించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశమన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 3.53 కోట్ల జనాభాలో 32.69 లక్షల మంది వృద్ధులు ఉన్నారని, వృద్ధుల సంక్షేమంపై అవగాహన పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు వారోత్సవాలు నిర్వహించారని, ఇందులో భాగంగా జిల్లాల వారీగా వివిధ అవగాహన, వైద్య, సామాజిక కార్యక్రమాలు చేపట్టారని మంత్రి తెలిపారు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయకుండా పిల్లల్లో బాధ్యత పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. తల్లిదండ్రుల పోషణ, సంరక్షణకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలను సమర్థంగా అమలు చేస్తూ వృద్ధులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

30 డే కేర్ కేంద్రాల్లో ఉచిత సేవలు

వృద్ధుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 30 డే కేర్ కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు.ఆయా కేంద్రాల్లో పౌష్టికాహారం, వైద్య సేవలు, ఆటలు, వినోద కార్యక్రమాలను ఉచితంగా అందిస్తున్నారనీ వివరించారు.వృద్ధుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు నిర్వహణ ట్రిబ్యునళ్లలో కేసుల దాఖలు ప్రక్రియను సులభతరం చేశారు. గత ఏడాది నిర్వహణ ట్రిబ్యునళ్లలో 2,505 భరణం కేసులు దాఖలు కాగా 1,346 కేసులు పరిష్కారమయ్యాయన్నారుఅప్పిలేట్ ట్రిబ్యునల్‌లో దాఖలైన 409 అప్పీళ్లలో 234 పరిష్కరించారనీ తెలిపారు.తల్లిదండ్రులను నిరాదరించిన పిల్లల నుంచి ఆస్తిని తిరిగి తల్లిదండ్రుల పేరున బదలాయించేందుకు కలెక్టర్ల ఆధ్వర్యంలోని అథారిటీల వద్ద 209 కేసులు నమోదుకాగా 135 పరిష్కరించారనీ అప్పిలేట్ అథారిటీ వద్ద నమోదైన 18 అప్పీళ్లలో 15 పరిష్కరించడం జరిగిందని వివరించారు.

14567కు ఫోన్ చేస్తే చేయూత

వృద్ధులకు అత్యవసర సమయంలో సహాయం అందించేందుకు 14567 టోల్‌ఫ్రీ ఎల్డర్ లైన్ అందుబాటులో ఉందనీ మంత్రి తెలిపారు. వేధింపులు, నిరాదరణ, ఒంటరితనం, ఆశ్రయం వంటి సమస్యలపై వృద్ధులు ఈ సేవలను వినియోగించుకోవచ్చన్నారు. అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయిలో సహాయక బృందాలు స్పందించి వారికి అండగా నిలుస్తున్నాయన్నారు.రాష్ట్రంలో సామాజిక భద్రతకు చేయూత పింఛన్లు కీలకంగా నిలుస్తున్నాయనీ అర్హులైన 15.60 లక్షల మంది వృద్ధులకు నెలకు రూ.2,016 చొప్పున పింఛన్ అందిస్తూ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు.వృద్ధాప్యంలో ఎదురయ్యే తీవ్రమైన అనారోగ్య సమస్యలతో కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నిరాదరణకు గురైన, నిరాశ్రయులైన వృద్ధులకు సురక్షితమైన ఆశ్రయం, దుస్తులు, పౌష్టికాహారం, ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు 33 జిల్లాల్లో దశలవారీగా వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేస్తున్నమన్నారు ప్రస్తుతం 10 వృద్ధాశ్రమాలు నిర్వహణలో ఉన్నాయన్నారు.

వృద్ధుల సంరక్షణలో నైపుణ్యం కలిగిన సిబ్బందిని తీర్చిదిద్దేందుకు 1,700 మందికి జెరియాట్రిక్ కేర్‌గివింగ్‌లో శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు వృద్ధులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు.

వృద్ధుల కోసం ప్రత్యేక సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ప్రత్యేక గుర్తింపు కార్డులు, మెరుగైన వైద్య సదుపాయాలు, ఆర్థిక భద్రత వంటి అంశాలపై ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశారు.వృద్ధులు తమ జీవితానుభవాన్ని, జ్ఞానాన్ని సమాజానికి అందించిన మార్గదర్శకులని, వారిని గౌరవించడం ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడి బాధ్యత అని వక్తలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వృద్ధుల సంక్షేమం, సేవా కార్యక్రమాలకు విశేషంగా కృషి చేసిన పలువురు ప్రముఖులను మంత్రులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీమతి విజేంద్ర బోయి, దివ్యాంగుల సంక్షేమ శాఖ సంచాలకులు సర్వేశ్వర్‌రెడ్డి, పలువురు అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వృద్ధులు పాల్గొన్నారు.

శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి మహేష్ కుమార్ గౌడ్‌కు ఘన ఆహ్వానం

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాస్ రావు కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈ నెల 4వ తేదీ రవీంద్ర భారతి లో ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను మహేష్ కుమార్ గౌడ్‌కు అందజేశారు. ప్రతి ఏటా హరిహర ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు మారగాని శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం తెలుగు రాష్ట్రాల ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన అన్నారు. ప్రతి ఏటా ఈ మహోత్సవాన్ని మరింత ఘనంగా నిర్వహించేందుకు హరిహర ఫౌండేషన్ కృషి చేస్తోందని తెలిపారు.మహేష్ కుమార్ గౌడ్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించిన సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:

దసరా పండుగ సమీపిస్తున్న వేళ ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కారు శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 2024 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏల్లో రెండింటికి సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ ఆమోదం తెలిపింది. డీఏల వల్ల రాష్ట్రప్రభుత్వంపై రూ.2,500 కోట్ల అదనపు భారం పడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ .. మంత్రి వర్గ నిర్ణయాలను మీడియా సమావేశంలో వివరించారు.ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో విద్యుత్ వినియోగం పెరిగిందని, నిన్న ఒక్కరోజే 19,892 మెగా వాట్ల విద్యుత్ వినియోగం జరిగిందన్నారు. నిన్నటితో వర్షాకాలం ముగిసినట్టు వాతావరణశాఖ తెలిపిందని, సగటున 17శాతం మేర తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. దాదాపు 235 మండలాల్లో తీవ్ర వర్షాభావంతో కరవు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్ అత్యవసర నివేదిక సిద్ధం చేస్తోందని తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీ నివేదిక సిద్ధం చేశాక.. త్వరలో కేబినెట్ సమావేశమవుతుందన్నారు. ఎల్‌నినో పరిస్థితులపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 5,800 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు టెండర్లు పిలవాలని నిర్ణయించినట్టు తెలిపారు. తెలంగాణ డిజిటల్ మీడియా అడ్వర్టైజ్‌మెంట్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెల్పిందన్నారు. తొలిదశలో కోహెడ ఫ్రూట్ మార్కెట్‌కు రూ.650 కోట్లు మంజూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని పొంగులేటి వివరించారు.

ఉద్యోగులకు రెండు డీఏలు..

మొదటి పేజీ తరువాయి

పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి, విద్యుత్తు సమీకరణపై దృష్టి పెట్టాలని నిర్ణయించింది. దాదాపు 7,800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి లక్ష్యంగా యూనిట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో 3,000 మెగావాట్ల సౌర విద్యుత్తు, 4,000 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్, 800 మెగావాట్ల పవన విద్యుత్తు యూనిట్లు ఉన్నాయి. కేంద్ర నిబంధనల మేరకు బిడ్డింగ్ విధానంలో ఈ ప్రాజెక్టులను చేపట్టాలని నిర్ణయించింది.

కోహెడలో ఫ్రూట్ మార్కెట్.. పెండింగ్ ప్రాజెక్టుల పునఃసమీక్ష

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడలో వరల్డ్ క్లాస్ ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ మార్కెట్‌ను పూర్తిగా ప్రభుత్వ నిధులతోనే ఏర్పాటు చేయాలని సూచించింది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పునఃసమీక్షించాలని నిర్ణయించింది. ఇప్పటికే ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఈపీసీ విధానంలో చేపట్టిన ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉంటే రద్దు చేయాలని అధికారులను ఆదేశించింది. ఇందులో భాగంగా 10 ఈపీసీ సాగునీటి ప్రాజెక్టులను నిలిపివేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తెలంగాణలో డిజిటల్ మీడియా అడ్వర్టైజింగ్‌కు ప్రత్యేక పాలసీ అమలు చేసే ప్రతిపాదనను మంత్రివర్గం పరిశీలించింది. కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ రూపొందించిన డిజిటల్ అడ్వర్టైజ్‌మెంట్ పాలసీకి అనుగుణంగా రాష్ట్రంలో ఈ విధానానికి ఆమోదం తెలిపింది. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ పోస్టు మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మరో నలుగురు గ్రూప్1 అధికారులను ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున పని చేసేందుకు నియమించాలని నిర్ణయించింది.

రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. చంద్రబాబు పిల్లి

- నా ఆస్తులు.. రేవంత్ కుటుంబ ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి
- సవాల్ చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఆర్మూర్, వెలుతురు అక్టోబర్ 01

తెలంగాణలో రైతులు, చేనేత కార్మికులు, యువత, బీసీలు, దళితులు, మైనారిటీలు సహా అన్ని వర్గాల ప్రజలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు గురువారం నాడు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆశన్నగారి జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్‌రావు, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు అన్నదాతలు గోస పడుతున్నారని తెలిపారు. ఆరు గంటలు కూడా కరెంట్ రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, రైతుబంధు రావడం లేదని, యూరియా దొరకడం లేదని కంటతడి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ఒక్క ఫోన్ చేస్తే యూరియా పొలం వద్దకే వచ్చేదని రైతులు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. ప్రజలు తమ పక్షాన నిలబడి ఈ ప్రభుత్వంపై పోరాడాలని కోరుతున్నారని చెప్పారు. కేసీఆర్ గారు ఆనాడే చెప్పారు.. మోసపోకండి.. మోసపోతే గోసపడ్తం అని. ఇవాళ అన్నివర్గాల ప్రజలు గోసపడుతున్నరు" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. దశాబ్దాల పాటు కాంగ్రెస్ రైతులను ఇబ్బంది పెట్టిందని, అదే కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.

ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి "వెనకటి రోజులు మళ్లీ తెస్తా" అని చెప్పారని, ఇప్పుడు సాగునీరు లేని రోజులు, కరెంట్ రాని రోజులు తిరిగి తెచ్చారని కేటీఆర్ విమర్శించారు. ప్రజలు మోసం చేసేవాళ్లనే నమ్ముతారని రేవంత్ రెడ్డి గతంలో చెప్పిన మాటలు ఇప్పుడు నిజమయ్యాయని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టుపై లక్ష కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు చేసిందని అన్నారు. కాళేశ్వరం మీద కమిషన్ వేశారని, విద్యుత్ కొనుగోళ్లపై కమిషన్ వేశారని, ఫార్ములా ఈ వ్యవహారంపై కేసులు పెట్టారని, బ్యాంకు ఖాతాల వ్యవహారాలపై విచారణ జరిపారని, అయితే వీటి నుంచి ఏమి తేల్చారని ప్రశ్నించారు. ప్రజల మనసు ఖాళీగా ఉంటే కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలు గుర్తుకొస్తాయని, అందుకే ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రభుత్వం కొత్త అంశాలను తెరపైకి తెస్తోందని ఆరోపించారు. సిరిసిల్ల పర్యటనలో ముఖ్యమంత్రి చేనేత కార్మికుల సమస్యలపై సమాధానం చెప్పకుండా వెళ్లారని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సిరిసిల్లలో పలువురు చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు, విద్యార్థుల స్కూల్ యూనిఫాం ఆర్డర్లు నిలిచిపోయాయని, నేతన్న బీమా పరిస్థితి ఏమైందని ప్రశ్నించారు. చనిపోయిన చేనేత కార్మికుల కుటుంబాలకు పరిహారం ప్రకటిస్తారని, నేతన్న బీమాపై ప్రకటన చేస్తారని ఆశించినా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ముఖ్యమంత్రి సిరిసిల్ల పర్యటనను జరిపిన తీరుపై కేటీఆర్ ఫైర్ అయ్యారు.. భారీ సంఖ్యలో పోలీసులను మోహరించి పర్యటించడం ప్రజల మధ్య పర్యటనలా లేదని విమర్శించారు. "నల్లమల పులి అని చెప్పుకుంటడు.. నాలుగు వేల మంది పోలీసులను పెట్టుకుని పోతాడా? నువ్వు నల్లమల పులివి కాదు.. చంద్రబాబు పిల్లి" అని విమర్శించారు. ముఖ్యమంత్రి చుట్టూ పోలీసులు తప్ప ప్రజలు కనిపించలేదని, బీఆర్ఎస్ నాయకులను ముందుగానే అరెస్టు చేసి, దుకాణాలు మూసివేయించారని ఆరోపించారు.

క్రెడిట్‌కార్డు ఛార్జీలు తగ్గిస్తామని.. రూ.3.50 లక్షల స్వాహా

నేషనల్ న్యూస్, వెలుతురు అక్టోబర్ 01:

ఇప్పటి వరకు బ్యాంక్ ఖాతాలు, ఏటీఎం కార్డుల నుంచి డబ్బులు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు.. ఇప్పుడు క్రెడిట్ కార్డుదారులను లక్ష్యంగా చేసుకొని రూ.లక్షలు కాజేస్తున్నారు. ఇలాంటి ఘటనే డిచ్‌పల్లి మండలం ధర్మారం (బి) గ్రామంలో జరిగింది. క్రెడిట్ కార్డుకు వార్షిక ఫీజు 3,500 ఉంటుందని, వివరాలు అప్‌డేట్ చేస్తే ఫీజు తగ్గిస్తామని చెప్పి.. దాదాపు రూ.3.50 లక్షలు కాజేశారు. గత నెల 22న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.స్థానికంగా కార్ల కొనుగోలు, అమ్మకాల వ్యాపారం చేసే ఓంకార్.. ఐదారు క్రెడిట్ కార్డులను వినియోగిస్తుంటారు. 15 రోజుల క్రితం ప్రైవేటు బ్యాంక్ నుంచి కొత్తగా క్రెడిట్ కార్డు ఇస్తామని ఫోన్ రావడంతో బాధితుడు వివరాలు ఇచ్చారు. క్రెడిట్ కార్డు కుడా వచ్చింది. వారం తర్వాత మీరు క్రెడిట్ కార్డు కొత్తది తీసుకున్నారు కదా.. వార్షిక ఫీజు రూ.3,500 చెల్లించాల్సి ఉంటుందని సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి చెప్పారు. ఛార్జీలు తగ్గాలంటే ఒక యాక్ ఇన్‌స్టాల్ చేసుకొని వివరాలు అప్‌డేట్ చేసుకోవాలన్నారు. వాట్సప్ నెంబర్‌కు లింక్ పంపించి ఓవెన్ చేయాలని సూచించారు. లింక్ ఓపెన్ చేయగానే ఏపీకే ఫైల్ ఇన్‌స్టాల్ అవడంతో క్షణాల్లో ఫోన్ మొత్తం హ్యాకర్ల చేతుల్లోకి వెళ్లింది. నిమిషాల వ్యవధిలో దాదాపు 4 క్రెడిట్ కార్డుల నుంచి ఆన్‌లైన్ షాపింగ్ చేస్తున్నట్లు ఓటీపీలు

రావడం, అన్ని క్రెడిట్ కార్డుల నుంచి రూ.3.50 లక్షలు కట్ కావడం జరిగిపోయాయి. మోసపోయినట్లు తెలుసుకున్న బాధితుడు.. పోలీసులను ఆశ్రయించాడు.

అణు పరీక్షలను పసిగట్టేందుకు అమెరికా కొత్త ప్రయోగం..!

నేషనల్ న్యూస్, వెలుతురు అక్టోబర్ 01:

అణు పరీక్షలను పసిగట్టే సామర్థ్యాన్ని మరింత మెరుగుపర్చుకునేందుకు అమెరికా కొత్త ప్రయోగం చేపట్టింది. నెవాడా నేషనల్ సెక్యూరిటీ సైట్‌లోని భూగర్భంలో ఈ ప్రయోగాన్ని నిర్వహించింది. అయితే ఇది అణు పరీక్ష కాదు. అణుయేతర రసాయనిక పేలుడు పదార్థాలను ఉపయోగించి ఈ ప్రయోగం చేపట్టింది. తక్కువ స్థాయి అణు విస్ఫోటనాలను గుర్తించడమే దీని ప్రధాన లక్ష్యమని అమెరికా ఇంధన శాఖ తెలిపింది. నెవాడాలోని ఏరియా 12లో ఉన్న 'పీ టన్నెల్'లో ఈ ప్రయోగం జరిగింది. ఇందులో అధిక శక్తి కలిగిన రసాయన పేలుడు పదార్థాలతో పాటు రేడియోట్రేసర్లను ఉపయోగించారు. అణు పేలుళ్లను గుర్తించే కంప్యూటర్ అల్గారిథమ్‌లను అప్‌గ్రేడ్ చేసేందుకు ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలుస్తోంది. చైనా 2020లో రహస్య అణు పరీక్ష నిర్వహించిందని అమెరికా గతంలో ఆరోపించింది. అయితే ఈ ఆరోపణలను చైనా ఖండించింది. అవి పూర్తిగా నిరాధారమని పేర్కొంది.

రక్తదానానికి ముందుకు రండి

- ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపు
- ఘనంగా జాతీయ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 01: రక్తం అందుబాటులో లేక ఏ రోగికీ చికిత్స ఆలస్యం అవకూడదని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. ఆరోగ్యవంతులు క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. జాతీయ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, సనత్‌నగర్‌లో నిర్వహించిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాతలను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రమాదాల్లో గాయపడిన వారు, ప్రసవ సమయంలో అత్యవసర పరిస్థితులు ఎదుర్కొనే తల్లులు, తలసేమియా చిన్నారులు, కేన్సర్ రోగులు, శస్త్రచికిత్స అవసరమైన వారికి రక్తం ఎంతో కీలకమని మంత్రి తెలిపారు. యువత, విద్యాసంస్థలు, పరిశ్రమలు, ఎన్జీవోలు, వివిధ సంస్థలు రెగ్యులర్‌గా బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. స్వచ్ఛంద రక్త దానానికి యువత ముందుకొస్తే, అత్యవసర సమయంలో రక్తం కోసం కుటుంబాలు ఇబ్బందులు పడే పరిస్థితి ఉండదని మంత్రి పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలను, బ్లడ్ డొనేషన్ క్యాంపులను విస్తృతంగా నిర్వహించాలని అధికారులకు మంత్రి సూచించారు. మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించిన తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, డాక్టర్ ఎంసీఆర్ టిమ్స్ బృందాన్ని మంత్రి అభినందించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం ఒక ప్రాణాన్ని కాపాడే గొప్ప మానవతా కార్యక్రమమని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు.

ఆరు వేల గజాల పార్కును కాపాడిన హైడ్రా

- 1200ల గజాల ప్రజావసరాల స్థలాలకు ఫెన్సింగ్
- మొత్తం 7200ల గజాలను కాపాడి.. ఫెన్సింగ్ వేసిన హైడ్రా

హైదరాబాద్, వెలుతురు న్యూస్ అక్టోబర్ 01: మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కీసర మండలం కుందన్‌పల్లి గ్రామ పరిధిలోని టీపీఎస్ చాముండిపట్నం కాలనీలో 7200ల గజాల భూమిని హైడ్రా మంగళవారం కాపాడింది. 1983లో వేసిన ఈ లే ఔట్‌లో పార్కు కోసం 6 వేల గజాల స్థలాన్ని, మార్కెట్ కోసం రెండు ప్రాంతాల్లో 600ల గజాల చొప్పున మొత్తం 1200ల గజాల స్థలాలను కేటాయించారు. ఇలా మొత్తం 7200ల గజాల స్థలాన్ని కబ్జా చేసేందుకు అక్కడ వ్యక్తులు ప్రయత్నించారు. ప్రీకాస్ట్ వాల్స్ నిర్మించి వారి ఆధీనంలో పెట్టుకున్నారు. ఆఖరుకు గణేష్ విగ్రహాన్ని కూడా పెట్టడానికి అనుమతించలేదు. పార్కుతో పాటు.. మార్కెట్ల కోసం కేటాయించిన స్థలాలను ప్లాట్లుగా మార్చేశారు. ఇదే విషయమై చాముండి పట్నం కాలనీ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మున్సిపల్, రెవెన్యూ అధికారులతో హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల వివరాలను తెలుసుకుంది. లే ఔట్ ప్రకారం 6000 గజాల స్థలం పార్కుకోసం కేటాయించినదిగా.., రెండు చోట్ల 600ల గజాల చొప్పున మార్కెట్ల(ప్రజావసరాలకు)కు కేటాయించి స్థలాలుగా గుర్తించింది. ఈ మేరకు మంగళవారం ఆక్రమణలను తొలగించింది. హైడ్రా పరిరక్షించిన స్థలాలుగా పేర్కొంటూ బోర్డులు పెట్టడంతో పాటు.. ఫెన్సింగ్ వేసింది. దీంతో అక్కడి స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. దశాబ్దాల పోరాటం హైడ్రాతో ఫలించిందని పేర్కొన్నారు.

సాకి చెరువు కబ్జాలకు హైడ్రా చెక్...
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని సాకి చెరువును హైడ్రా కాపాడింది. ఈ చెరువులో ఒక వైపు నుంచి కబ్జాలు జరుగుతున్నాయి. లారీలతో మట్టి పోసి ఆక్రమణలకు స్థానికులు పాల్పడుతున్నారు. 100 ఎకరాలకు పైగా ఉన్న ఈ చెరువును కాపాడేందుకు ఇరిగేషన్ అధికారులు ప్రయత్నిస్తూ వస్తున్నారు. కాని.. మట్టితో నింపే ప్రక్రియ నిరంతరంగా జరుగుతోంది. దీంతో ఇరిగేషన్ అధికారులు హైడ్రాను విజ్ఞప్తి చేశారు. ఫెన్సింగ్ వేసి చెరువును కాపాడాలని కోరారు. ఇరిగేషన్ అధికారుల విజ్ఞప్తి మేరకు హైడ్రా మంగళవారం కిలోమీటరు మేర ఫెన్సింగ్ వేసి.. చెరువులో మట్టి పోయడానికి వీలు లేకుండా చేసింది. చెరువును పరిరక్షించడంతో హైడ్రాకు కృతజ్ఞతలు తెలిపారు.

బెర్లిన్‌లో తెలంగాణ లెజిస్లేచర్ ప్రతినిధులకు ఘన స్వాగతం

బెర్లిన్, వెలుతురు అక్టోబర్ 01: కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ) ఆధ్వర్యంలో స్టడీ టూర్‌లో భాగంగా జర్మనీ రాజధాని బెర్లిన్ నగరానికి చేరుకున్న తెలంగాణ లెజిస్లేచర్ ప్రతినిధులకు బెర్లిన్ విమానాశ్రయంలో తెలంగాణ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కుమార్ కు తెలంగాణ విద్యార్థులు పుష్పగుచ్ఛాలు అందజేసి సాదరంగా ఆహ్వానించారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ) ఆధ్వర్యంలో తెలంగాణ లెజిస్లేచర్ తరఫున చేపట్టిన స్టడీ టూర్‌లో భాగంగా ప్రతినిధి బృందం నేడు బెర్లిన్ నగరానికి చేరుకుంది. ఈ పర్యటనలో భాగంగా పార్లమెంటరీ వ్యవస్థలు, శాసనసభల పనితీరు, ప్రజాస్వామ్య ప్రక్రియలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం వంటి వివిధ అంశాలపై అధ్యయనం చేయనున్నారు. అలాగే అక్కడి పార్లమెంటరీ వ్యవస్థలు, ప్రజాప్రతినిధుల విధులు, శాసన ప్రక్రియలకు సంబంధించిన అనేక అంశాలను పరిశీలించి, పరస్పర అనుభవాలను పంచుకోనున్నారు. అంతకుముందు.. బెర్లిన్ విమానాశ్రయంలో తెలంగాణకు చెందిన విద్యార్థులు, ప్రవాస తెలంగాణవాసులు ప్రతినిధి బృందానికి ఆత్మీయ స్వాగతం పలికారు.

ఆ సర్టిఫికేట్ లేకపోతే నో పెట్రోల్..

ప్రభుత్వం సంచలన నిర్ణయం!

ఢిల్లీ, వెలుతురు : దేశ రాజధాని పరిధిలో పెరిగిపోతున్న వాయుకాలుష్యాన్ని అరికట్టేందుకు ఢిల్లీ సర్కారు విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. వాహన ఉద్గారాల కట్టడియే లక్ష్యంగా చెల్లుబాటు అయ్యే కాలుష్య నియంత్రణ పత్రం లేని ఏ వాహనానికైనా ఇంధన సరఫరాను పూర్తిగా నిలిపివేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ కొత్త మార్గదర్శకాల ప్రకారం. సరైన పీయూసీ సర్టిఫికేట్ చూపించని వాహనాలకు పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్‌తో పాటు సీఎన్‌జీ, ఎల్పీజీ వంటి ఎలాంటి ఫ్యూయల్‌ను విక్రయించడానికి వీల్లేదని ప్రభుత్వం ఆదేశించింది. =ాశ్రీంశీ =ముఃు శ్రీలంక చిత్తు: స్వర్ణం కోసం సమరానికి సై.. భారత్-పాక్ ఫైనల్ ఫిక్స్! అన్ని బంకులకు కఠిన ఆదేశాలు.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు ఈ నిబంధనను క్షేత్రస్థాయిలో ఎటువంటి లోపాలు లేకుండా అత్యంత కఠినంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఢిల్లీ ప్రభుత్వం ఆదేశించింది. రాజధానిలోని ప్రతి పెట్రోల్ పంప్, గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్ యజమానులు ఈ ఉత్తర్వులను అక్షరాలా పాటించాల్సిందేనని స్పష్టం చేసింది. వాహనదారుల వద్ద పీయూసీ సర్టిఫికేట్‌ను నిశితంగా పరిశీలించిన తర్వాతే ఇంధనం పోయాలని సూచించింది. ఈ ప్రక్రియలో ఏమాత్రం అలసత్వం వహించినా లేదా నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలినా సదరు పెట్రోల్ బంకులపై తీవ్ర చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది.

కాలుష్య రహిత ఢిల్లీయే మా లక్ష్యం:
ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ఈ సందర్భంగా ఢిల్లీ సీఎం రేఖా గుప్తా మాట్లాడుతూ.. ఢిల్లీలో గాలి నాణ్యతను పెంచడం, పౌరులందరికీ ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని ప్రకటించారు. "ఢిల్లీలో రోజురోజుకూ పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని కట్టడి చేయాలంటే ఇలాంటి కఠినమైన, క్రియాశీలక నిర్ణయాలు తప్పనిసరి. వాహనాల నుంచి వెలువడే ప్రమాదకర పొగను అరికట్టేందుకు ఈ పీయూసీ నిబంధన ఓ కీలక ముందడుగుగా తోడ్పడుతుంది" అని ఢిల్లీ సీఎం రేఖా గుప్తా వెల్లడించారు. భవిష్యత్తులోనూ వాయు నాణ్యత మెరుగుదల కోసం మరిన్ని సమగ్ర చర్యలు చేపడతామని సీఎం రేఖా గుప్తా స్పష్టం చేశారు.

టీసీఎస్ మెడకు ఫామ్ 6 ఉచ్చు

ఈసీతో పాటు టార్గెట్ చేసిన రాహుల్ ..!

కేంద్ర ఎన్నికల సంఘం కొత్త ఓటర్ల నమోదు కోసం ఇచ్చే ఫామ్ 6 దరఖాస్తుల్లో గతంలో మార్పులు చేసింది. వీటి ప్రకారం తల్లితండ్రులు, వాళ్ల తల్లితండ్రుల పేర్లను కూడా అడిగింది. తద్వారా ఫామ్ 6 దరఖాస్తుల్ని తిరస్కరించడం సులువుగా మారింది. దీని వల్ల భారీ ఎత్తున యువ ఓటర్లు ఓటు హక్కు కోల్పోయారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇదే అంశంపై గతంలో ఎన్నికల సంఘంలో ఇద్దరు కమిషనర్లు సీఈసీ జ్ఞానేష్ కుమార్ కు తమ అభ్యంతరాలు తెలిపారని ఇండియన్ ఎక్స్ ప్రెస్ కథనం ఇచ్చింది. ముప్పేట దాటితో ఎన్నికల సంఘం తాజాగా ఫామ్ 6లో గతంలో చేసిన ఆ మార్పుల్ని వెనక్కి తీసుకుంది. ఈ నేపథ్యంలో అసలు ఫామ్ 6లో మార్పులకు ఆదేశాలు ఎవరి నుంచి వెళ్లాయి, ఎవరు వీటిని ఆమోదించారు, ఇందులో సాఫ్ట్ వేర్ నిర్వహిస్తున్న టీసీఎస్ పాత్ర ఎంత అన్న అంశాలు కూడా తెరపైకి వస్తున్నాయి. వీటిపై ఇవాళ విపక్ష నేత రాహుల్ గాంధీ ఈసీతో పాటు టీసీఎస్ ను కూడా ప్రశ్నిస్తూ ఓ ట్వీట్ చేశారు. ఇందులో ఫామ్ 6లో చేసిన మార్పులకు ఎవరి నుంచి ఆదేశాలు వెళ్లాయి, వాటిని ఎవరు ఆమోదించారంటూ ప్రశ్నించారు. అలాగే టీసీఎస్ లో ఈ మార్పులకు ఎవరు ఆమోదం తెలిపారని రాహుల్ గాంధీ (ఖుప్తబ్రీ +ఖుఅన్తృఱ) ప్రశ్నించారు. =వఞీఎవవఅవవ ఖీశీఙీ౯శీబ మరో షాకింగ్: ాగ×= పూర్తి కాగానే వీఆర్ఎస్ దరఖాస్తు- సీఈఓ సంచలనం..! ఆన్‌లైన్ 'ఫారం 6' చట్టవిరుద్ధంగా మార్చారని రాహుల్ గాంధీ ఆరోపించారు. దీనిని స్వయంగా ఎన్నికల సంఘంలో కమిషనర్లే అభ్యంతరంగా నమోదు చేశారని రాహుల్ గుర్తుచేశారు. ఆ మార్పులు చేయమని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (ఔజు)ను ఎన్నికల సంఘంలో ఎవరు ఆదేశించారని ఆయన ప్రశ్నించారు. టీసీఎస్ లో ఎవరు దీనికి ఆమోదం తెలిపారని కూడా అడిగారు. అలాగే, అలా చేయడానికి వారిపై ఒత్తిడి తీసుకువచ్చారా అని కూడా రాహుల్ గాంధీ వరుసగా ప్రశ్నలు సంధించారు. దీంతో టీసీఎస్ కూడా ఈ వ్యవహారంలో జవాబు చెప్పాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ముఖ్యంగా ఈసీ నుంచి తమకు వచ్చిన ఆదేశాలు, వాటి అమలుకు సంస్థలో ఎవరు ఆమోదం తెలిపారన్న అంశాల్ని ఇప్పుడు టీసీఎస్ బయటపెడుతుందా లేక ఈసీపైనే నెపం వేసి తప్పించుకుంటుందా అన్న చర్చ జరుగుతోంది.



జయహో స్మిత్ మచ్చార్!

దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌కు బయలుదేరిన ఫ్లైదుబాయ్ విమానంలో ఊహించని ప్రమాదం తప్పింది. గాల్లో ఉండగానే కో-పైలట్ కత్తితో విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలైన భారత సంతతి కెప్టెన్ స్మిత్ మచ్చార్ అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. రక్తమోడుతున్నప్పటికీ కాక్‌పిట్ తలుపు తెరిచి, పెను విమాన ప్రమాదాన్ని నివారించి 174 మందికి పైగా ప్రయాణికుల ప్రాణాలను కాపాడారు. బోయింగ్ 737 మ్యాక్స్-8 విమానం గాల్లో ఉండగా, ఒమన్ జాతీయుడిగా భావిస్తున్న కో పైలట్ అకస్మాత్తుగా కెప్టెన్ స్మిత్ మచ్చార్‌పై కత్తితో దాడి చేశాడు. విమాన నియంత్రణ వ్యవస్థలను ధ్వంసం చేసి, విమానాన్ని కూల్చేందుకు అతను తీవ్రంగా ప్రయత్నించాడు. ఆ పెనుగులాటలో విమానం కేవలం 30 సెకన్లలోనే దాదాపు 14,000 అడుగుల కిందికి దూసుకువచ్చింది. తీవ్ర గాయాలపాలై కిందపడిపోతున్న సమయంలో కూడా కెప్టెన్ స్మిత్ చాకచక్యంగా కాక్‌పిట్ డోర్‌ను అన్‌లాక్ చేసి కేకలు వేశారు. విమానం తీవ్ర కుదుపులకు లోనవడం, అరుపులు వినిపించడంతో అప్రమత్తమైన ప్రయాణికులు, సిబ్బంది వెంటనే కాక్‌పిట్‌లోకి దూసుకెళ్లారు. కాక్‌పిట్‌లోకి చొరబడిన ప్రయాణికులలో యానివ్ అనే ఇజ్రాయెల్ ప్లంబర్ ప్రధాన పాత్ర పోషించారు. టీవీలో ప్రసారమయ్యే ఎయిర్ డిజాస్టర్స్ కార్యక్రమాలు చూసి విమానాల నియంత్రణపై ప్రాథమిక అవగాహన పెంచుకున్నట్లు చెప్పిన యానివ్, ఇతర ప్రయాణికులతో కలిసి విధ్వంసానికి పాల్పడుతున్న కో-పైలట్‌ను కుర్చీ నుంచి వెనక్కి లాగి బంధించారు. అదే విమానంలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు పైలట్లు, భద్రతా సిబ్బంది వెంటనే కాక్‌పిట్ నియంత్రణను తమ చేతుల్లోకి తీసుకుని విమానాన్ని అదుపు చేశారు. అనంతరం విమానాన్ని సౌదీ అరేబియాలోని తబూక్ విమానాశ్రయానికి మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు. దాదాపు 8 గంటల నిరీక్షణ అనంతరం ప్రయాణికులను మరో ప్రత్యామ్నాయ విమానంలో టెల్ అవీవ్‌కు తరలించారు. గుజరాత్‌కు చెందిన స్మిత్ మచ్చార్ కమర్షియల్ ఏవియేషన్ రంగంలో పదేళ్లకు పైగా విశేష అనుభవం కలిగిన పైలట్. జూన్ 2011 నుండి 2022 వరకు దాదాపు 11 ఏళ్లపాటు భారత విమానయాన సంస్థ స్పైస్‌జెట్‌లో పనిచేశారు. జూన్ 2022లో డైరెక్ట్ ఎంట్రీ కెప్టెన్‌గా ఫ్లైదుబాయ్‌లో చేరారు. బోయింగ్ 737 విమానాల నిర్వహణ, భద్రతా ప్రమాణాల్లో ఆయన నిపుణుడు. వెలింగ్‌కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుంచి బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో పట్టా పొందారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కెప్టెన్ స్మిత్ ఆరోగ్యాన్ని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని, ఆయన కుటుంబానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భారత దౌత్య కార్యాలయం వెల్లడించింది. మచ్చర్‌కు కమర్షియల్ విమానయానంలో 13 ఏళ్లకు పైగా అనుభవం ఉంది. ఫ్లైదుబాయ్‌లో చేరకముందు ఆయన 11 ఏళ్లకు పైగా స్పైస్‌జెట్‌లో పనిచేశారు. జూన్ 2011 నుంచి జూన్ 2022 వరకు స్పైస్‌జెట్‌లో విధులు నిర్వహించిన ఆయన సీనియర్ కమాండర్‌గా, లైన్ ట్రైనింగ్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టారు. నవంబర్ 2020 నుంచి జూన్ 2022 వరకు లైన్ ట్రైనింగ్ కెప్టెన్‌గా ఇతర పైలట్లకు శిక్షణ, మార్గదర్శకత్వం అందించారు. బోయింగ్ 737 విమానాలను 9,500 గంటలకు పైగా నడిపిన అనుభవం మచ్చర్‌కు ఉంది. జూన్ 2022 నుంచి ఫ్లైదుబాయ్‌లో కెప్టెన్‌గా పనిచేస్తూ దుబాయ్‌లో నివసిస్తున్నారు. అక్కడ కూడా పైలట్ల శిక్షణ, విమాన కార్యకలాపాల నిర్వహణలో ఆయన కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. విమానయాన భద్రతా ప్రమాణాలు, నిబంధనల అమలు, క్లిష్ట పరిస్థితుల్లో నిర్ణయాలు తీసుకునే అనుభవం ఆయన కెరీర్‌లో భాగంగా ఉంది. ప్రస్తుతం సెప్టెంబర్ 30న జరిగిన ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. స్మిత్ మచ్చార్ ప్రదర్శించిన అద్భుత ధైర్యాన్ని ప్రపంచ నేతలు కొనియాడారు. ఓవల్ ఆఫీస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ.. "స్మిత్ చాలా తీవ్రమైన గాయాలపాలైనా సమయస్ఫూర్తితో వ్యవహరించి రియల్ హీరోగా నిలిచారు. ఇదొక అద్భుతమైన సంఘటన" అని అన్నారు. తీవ్రంగా గాయపడినా వెనకడుగు వేయకుండా ప్రయాణికులను కాపాడిన భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చార్ అసాధారణ ధైర్యానికి నా సెల్యూట్. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను అని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. స్మిత్‌ను అత్యంత నైపుణ్యం కలిగిన వీరుడిగా అభివర్ణిస్తూ, భారత్-ఇజ్రాయెల్-యూఏఈ తరపున ఆయన క్షేమం కోసం ప్రార్థిస్తున్నట్లు భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి తెలిపారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. గురువారం ఉదయం సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పంచుకున్న ప్రధాని.. కెప్టెన్ స్మిత్ మచార్‌ను హీరోగా అభివర్ణించారు. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో తీవ్రంగా గాయపడినా, ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు ఆయన చూపిన ధైర్యం, అచంచలమైన సంకల్పం ప్రశంసనీయమని పేర్కొన్నారు. కెప్టెన్ మచార్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. మరోవైపు కాక్‌పిట్‌లో గొడవ జరుగుతున్న విషయం గుర్తించిన యానివ్.. వెంటనే అక్కడికి వెళ్లేందుకు ప్రయత్నించారు. మరో ప్రయాణికుడితో కలిసి కాక్‌పిట్ తలుపు తెరిచేందుకు ప్రయత్నించారు. చివరకు లోపలికి వెళ్లి పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు సహకరించారు. ఈ ఘటనలో యానివ్ షర్టుపై రక్తపు మరకలు కనిపించాయి. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఆహారం విషయంలో మహాత్ముని ప్రయోగాలు

అక్టోబర్ 2 గాంధీ జయంతి

కొల్లాయి గట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి, అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటి, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన జాతిపిత మహాత్మా గాంధీజీ. మహాత్ముడనీ, జాతిపిత అనీ పేరెన్నిక గన్న ఆయన ఆంగ్లేయుల పాలన నుండి భారత దేశానికి స్వాతంత్ర్యము సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. 20వ శతాబ్దిలోని రాజకీయ నాయకులలో అత్యధికంగా మానవాళిని ప్రభావితము చేసిన రాజకీయ నాయకునిగా గుర్తింపు పొందారు ఆయన. జాతిపిత మహాత్మాగాంధీ శారీరకంగా దుర్బలుడు అయినా, మానసికంగా మేరు నగధీరుడు. అహింస, సహాయ నిరాకరణ ఉద్యమం లాంటి విషయాల్లో ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, మార్టిన్ లూథర్ కింగ్, నెల్సన్ మండేలా, బరాక్ ఒబామా లాంటి ఎందరో మేధావులకు ప్రేరణగా నిలిచిన గాంధీ జీవితంలో ఆరోగ్య రక్షణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు, ఆచరణ పద్ధతులు ఉండేవి. దేశ స్వాతంత్ర్య సాధన యే ఏకైక లక్ష్యంగా, సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో పయనించి, నిరంతరం అంకిత భావంతో పోరాటాలను నడిపించి, పలు మార్లు జైలు పాలైనా, ఆహారపు అలవాట్లను ఖచ్చితంగా ఆయన పాటించారు. అసలైన విలువ అనేది మన ఆరోగ్యంలోనే ఉంటుంది. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యము" అని అంటుండే వారు.. గాంధీజీ ఐదేళ్ల పాటు పండ్లు, గింజలు, నట్స్ మాత్రమే తిన్నారు. కానీ ఆరోగ్య సమస్యలు రావడంతో శాకాహారం తీసుకోవడం ప్రారంభించారు. ఆహారం విషయంలో గాంధీజీ దశాబ్దాల పాటు ప్రయోగాలు చేశారు. "ది మోరల్ బేసిస్ ఆఫ్ వెజిటేరియనిజం, గాంధీ డైట్ అండ్ డైట్ రిఫార్మ్స్, కీ టు హెల్త్ " అనే పుస్తకాలు కూడా రచించారు. సాత్వికాహారంతో మనిషి బుద్ధి వికసిస్తుందని గాంధీగారు త్రికరణ శుద్ధితో విశ్వసించే వారు. లండన్ లోనూ గాంధీ

శాకాహారి గానే ఉండేవారు. విధి లేక శాకాహారం తినడం కాదు, లండన్ లో స్వయంగా గాంధీ శాకాహారాన్ని ఎంపిక చేసుకున్నారని, తన రూమ్మేట్ సహాయంతో "లండన్ వెజిటేరియన్ సొసైటీ" ఉందనే వాస్తవం కూడా గాంధీజీ తెలుసు కున్నారని, చివరకు గాంధీ, ఆయన మిత్రుడు వారి నెం. 52, సెయింట్ స్టీఫెన్స్ గార్డన్, బేస్ వాటర్ హోమ్, లో మిత్రులకు పప్పుల చారు, అన్నం, ఎండు ద్రాక్షలతో విందు చేసేవారని "గాంధీ బిఫోర్ ఇండియా" అనే పుస్తకంలో చరిత్రకారుడు రామచంద్రగుహ వివరంగా రాశారు. ఇక గాంధీ డైట్ అండ్ డైట్ రిఫార్మ్స్, ది మోరల్ బేసిస్ ఆఫ్ వెజిటేరియనిజమ్, కీ టు హెల్త్ అనే పుస్తకాలు కూడా రచించారు. గాంధీజీ ఉద్దేశ్యంలో మంచి ఆహారపు అలవాట్లు అనేవి మంచి ఆరోగ్యానికి తప్పనిసరి. ఒక్కో వ్యక్తి శరీరం దాని తత్వాన్ని బట్టి, ఒక్కో రకమైన ఆహారానికి అలవాటు పడుతుంది. కాబట్టి, దానికి అనుగుణం గానే మనిషి ఆహారపు అలవాట్లను చేసు కోవాలి. తాను శాకా హారానికే ప్రాధాన్యం ఇస్తానని గాంధీజీ చెప్పేవారు. శాకాహారం లోకి పాలు, పాల ఉత్ప త్తులను కూడా చేర్చాలని గాంధీజీ అనేవారు. పాలు, పాల ఉత్ప త్తులను ఆరేళ్ళ పాటు సేవించక పోవడం వల్ల విరోచనాలతో బాధ పడ్డాననీ, కట్టె పోగులా తయారయ్యా ననీ, ఎంత మంది సలహా ఇచ్చినా మందులు తీసుకొన లేదని, మేక పాలను తాగడం వల్ల తాను మళ్ళీ మామూలు స్థాయికి చేరు కున్నాననీ, గాంధీజీ తన ఆత్మ కథలో వివరించారు. గాంధీ తొలుత పాల పదార్థాలకు దూరంగా ఉండేవారు. కేవలం ఒక వెజిటేరియన్‌గానే ఉండాలని కోరుకొనేవారు. అయితే సమయానుసారం తన ఆహారపు అలవాట్లలో మార్పులు సంభవించాయి. పాల ఉత్పత్తులను మానేయాలని గాంధీజీ భావించారు. కానీ ఆరోగ్యం దెబ్బ తినడంతో తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. తర్వా మేకపాలు తాగడం ప్రారంభించారు. తాజా మేక పాల కోసం కొన్ని సందర్భాల్లో ప్రయాణాల్లోనూ ఆయన వెంట మేకను తీసుకెళ్లేవారు.. వైద్యుడి సలహా మేరకు మేక పాలను తన డైట్‌లో భాగంగా చేసు కున్నారు. ఆహారం అనేది ప్రాణాన్ని నిలబెట్టేందుకే అయినప్పటికీ, మితాహారం, సాత్వికాహారం వల్ల మనిషిలో ఆలోచనా శక్తి పెరుగుతుందని గాంధీగారు విశ్వసించేవారు. పాలు సంపూర్ణ ఆహారం కావడం వల్ల దేహం ఎదుగుదలకు కావల్సిన మాంస కృతులు, విటమిన్లు లభ్యమవుతాయని, అలాగే, తృణ ధాన్యాలు, వరి, జొన్న, రాగులు వంటివి కూడా శరీరానికి బలం ఇస్తాయని గాంధీజీ విశ్వసించేవారు. ఆయన ఆహారంలో ఒక లీటరు మేక పాలు, 150 గ్రాముల చిరు ధాన్యాలు, 75 గ్రాముల ఆకుకూరలు, 125 గ్రాముల కాయగూరలు, 25 గ్రాముల సలాడ్లు, 40 గ్రాముల నెయ్యి, 40 గ్రాముల పంచదార ఉండేటట్లు చూసు కున్నారు. భుక్తా యాసం వచ్చేవరకూ ఆహారం తీసుకోవడం, అతినిద్ర, అలసత్వం మనిషికి శత్రువులని ఆయన తరచూ అనే వారు. భోజనం వేళ దాటి పోయిన తర్వాత చిరు ఆకలి అనిపిస్తే ఆయన వేరుశనగ గుళ్ళు తినేవారు. సబర్మతిలో ఆహారం అంటే ఉడికించిన వంకాయ, బీట్రూట్, మరి కొన్ని కూర గాయలు, వెన్న లేని రొట్టె.. నెయ్యి కూడా ఉండదను, దాన్ని మందులాగా కష్టపడి తినే వారన్న విషయాలు గ్రంథస్థాలు. వెల్లుల్లిని పేదవారి కస్తూరి అని పిలుస్తారని గాంధీ పొర్కొన్నారు. చివరి దశకాల్లో గాంధీ చాలా ఆహారపు అలవాట్లను విడిచిపెట్టారు. మసాలా దినుసులు మానివేశారు. ఉడికించిన కాయ గూరలు మాత్రమే తినేవారు. ఉల్లి, వెల్లుల్లి లేకపోతే గ్రామీణులు ఇంకేం తింటారని కూడా ప్రశ్నిస్తారు. తల్లితండ్రులు తమ పిల్లలకు బలవర్ధకమైన ఆహారాన్ని పెట్టాలనీ, పిల్లల చదువు విషయంలోనే కాకుండా, ఆహార, విహారాల విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలని గాంధీజీ ప్రబోధించారు. బాల్యం నుంచే వారికి మంచి అలవాట్లు అబ్బేట్టు చూడాల్సిన బాధ్యత తల్లితండ్రుల దేనని ఆయన అన్నారు. భారత స్వాతంత్ర్య సమరం సాగుతున్న సమయంలో మహాత్మ గాంధీ అనేకసార్లు నిరాహారదీక్షను పాటించారు. దాదాపు 17 సార్లు ఉపవాసాన్ని ఒక వ్రతంగా స్వీకరించారు. అత్యధికంగా 21 రోజులు కేవలం తక్కువ మోతాదులో ద్రవాలను మాత్రమే తీసుకుంటూ నిరాహారదీక్ష చేశారు. తన అహింస సిద్ధాంతాల్లో భాగంగా ఈ అంశం గురించి పేర్కొన్నారు. పలువురు ఆయుర్వేద వైద్య నిపుణుల ప్రకారం స్థూల కాయాన్ని తగ్గించుకోవడం, రక్తపోటును నియంత్రించు కోవడం, కొవ్వును తగ్గించు కోవడం లాంటివన్నీ కూడా పలు ఉపవాస నియమాల వల్ల సాధ్యమే. శారీరక శక్తి కోసం తినడం ఎంత అవసరమో, మానసిక శక్తికోసం మనసును ప్రశాంతంగా ఉంచు కోవాలనీ, గాంధీజీ నిరంతరం ధ్యానంలో నిమగ్నమయ్యేవారనీ, ఆయన మానసిక శక్తిలోని అసలు రహస్యమని పలు సందర్భాలలో గాంధీ చెప్పేవారు. మనిషి తన మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ప్రశాంతతను పెంపొందించు కోవడం కోసం ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలన్నది గాంధీ సిద్ధాంతం. ఆయన ప్రతీ రోజు ధ్యానం చేసేవారు. మరియు ఎక్కువ సేపు ప్రార్థన చేసేవారు. ఆయుర్వేదం ప్రకారం కూడా ధ్యానం చేయడం వలన మానసిక రుగ్మతలు దూరం అవుతాయని చెపుతారు. గాంధీజీ ప్రబోధించిన అనేక విషయాలను ఆరోగ్య వికాసానికి ముడి పెడితే కొన్ని మంచి విషయాలను తెలుసు కోవచ్చు. ఉదాహరణకు నిద్రలేమిని అరికట్టడం అనే విషయాన్ని గురించి తరిచి చూస్తే. గాంధీ కూడా తొలుత కేవలం నాలుగు నుండి అయిదు గంటలు మాత్రమే నిద్రకు కేటాయించేవారు. అయితే తర్వాత రాత్రిళ్లు ఎక్కువ సేపు మేల్కొని ఉండకుండా, వేగంగా నిద్రపోవడం మరియు వేగంగా నిద్రలేవడం అనే నియమానికి కట్టుబడి ఉండేవారు. సూర్యోదయానికి ముందు నిద్రలేచి ధ్యానం చేయడం వలన శరీరంలో ఒక ఉత్తేజం ప్రారంభమై, ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉండ గలుగుతామని ఈ ఉదాహరణ చెబుతోంది. అలాగే దండీ మార్చ్ చేసిన బాపూజీ జీవితం నుండి ఆ అంశాన్ని ఉదాహరణగా తీసుకుంటే, నడక వలన కలిగే ఉపయోగాలు తెలుసు కోవచ్చు. గుండె బలహీనతను తగ్గించు కోవడం, కొవ్వు కరిగించుకోవడం, పక్కటెముకలు పటిష్ట పడేలా చూసు కోవడానికి నడక ఎంతగానో ఉపయోగ పడుతుంది. కనుక ప్రతీ వ్యక్తి రోజుకు ఎంతోకొంత దూరం నడవడం తప్పని సరిగా భావించాలి. గాంధీజీ నూరు శాతం శాకాహారి. మితాహారి. మిత భాషణుడు. గాంధీజీ 46.7 కిలోల బరువు ఉండేవారు. ఎత్తు 1.64 మీటర్లు. 78వ ఏట ఆయన నాథూరామ్ గాడ్సే జరిపిన కాల్పుల్లో మరణించారు.

-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్
ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

దేవతలకు రూపాలిచ్చిన కళాతపస్వి రవి వర్మ

అక్టోబర్ 2... రాజా రవివర్మ వర్ధంతి

"రవివర్మకే అందని ఒకే ఒక అందానివో", "రవి చూడని పాడని నవ్య నాదానివో" అంటూ "రావణుడే రాముడైతే" చిత్రం (1980) కోసం, వేటూరి సుందర రామమూర్తి కలం నుండి జాలువారి, బాలు - జానకి గళాల నుండి అలవోకగా, సుమధురంగా గానం చేయబడిన పాట, సంగీత ప్రియులకు సుపరిచితమే. చిత్రకళకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెచ్చిన చిత్రకారుడు రాజా రవివర్మ (29 ఏప్రిల్ 1848 - 2 అక్టోబర్ 1906). హైందవ సంస్కృతిలో అంతర్భాగమైన రామాయణ, మహాభారత ఆది పురాణాలలో ఘట్టాలను, చిత్రాలుగా మలిచి, గుర్తింపు పొందారు రాజా రవివర్మ. భారతావని లోని కేరళలో తిరువనంత పురానికి 25 మైళ్ల దూరంలోని కిలమానూరు, రాజ ప్రాసాదంలో ఉమాంబ తాంబుతాట్టి, నీలకంఠం భట్ట దంపతులకు 1848 ఏప్రిల్ 29న రవివర్మ

జన్మించారు. చిన్నతనంలోనే ఈయన చూపిన ప్రతిభ వల్ల, ట్రావెన్కోర్ మహారాజా అయిల్యం తిరునాళ్ చేరదీసి, ప్రోత్సహించారు. అక్కడి ఆస్థాన చిత్రకారుడైన, శ్రీ రామ స్వామి నాయుడు వద్ద శిష్యరికం చేశాడు. చిత్రకళను బ్రిటిష్ దేశస్థుడైన, థియోడార్ జెన్సన్ వద్ద నేర్చుకున్నారు. పాశ్చాత్య చిత్రకళలోని శక్తి, కొట్టొచ్చినట్లున్న భావ వ్యక్తీకరణ, రవి వర్మను ఎంతగానో ప్రభావితం చేశాయి. అవి భారతీయ చిత్రకళా శైలికి ఎంతో భిన్నంగా కనిపించాయి. 1873 వియన్నా చిత్ర ప్రదర్శనలో, మొదటి బహుమతి పొందిన తర్వాత రవి వర్మ వెలుగులోకి వచ్చారు. ఆయన తన చిత్రాలను, దక్షిణభారత స్త్రీల లాగా ఊహించి, అందంగా చిత్రించే వాడు. ముఖ్యంగా మహాభారతం లోని నల దమయంతుల, శకుంతల దుష్యంతుల కథలలోని ఘట్టాలను, చిత్రాలుగా చిత్రించి ఎంతో పేరు సంపాదించారు. భారతీయుల ఊహలలో, తమ పురాణాలలో ఉన్న పాత్రలు రవివర్మ రూప కల్పన చేసిన చిత్రాల్లాగా మారి పోయాయి అంటే అతిశయోక్తి లేదు. రవివర్మ తరుచుగా తన శైలిలో ప్రదర్శ నాత్మకంగాను, చాందసంగాను ఉంటాడన్న విమర్శలను ఎదుర్కొన్నా, ఆయన పనితనం భారత దేశంలో ప్రశంసా పాత్రమై, కీర్తి గడించింది. 1894లో లితో గ్రాఫిక్ యంత్రాలు, చిత్రించడానికి అనువైన రాళ్లు, సాంకేతిక నిపుణులను, జర్మనీ నుండి ఆయన తెప్పించారు. దేశంలోనే మొదటిసారిగా అత్యాధునిక ప్రెస్ ను ముంబైలో ప్రారంభించారు. అయితే అక్కడ స్థలాభావం కారణంగా, భయంకరమైన ప్లేగు వ్యాపించడం వల్ల, కార్మికులు సరిగా లభించక పోవడం వల్ల 4 సంవత్సరాల తర్వాత, మహారాష్ట్ర లోని కొండా కోనల నడుమ ఉన్న, మలవాలి అనే గ్రామాన్ని పెంచుకున్నారు. పక్కనే తన నివాసాన్ని కూడా ఏర్పరచు కున్నారు. రవి వర్మ మరణించడానికి రెండేళ్ళ ముందు, తాను నెలకొల్పిన ప్రెస్ ను, తన స్నేహితుడైన ఒక జర్మన్ సాంకేతిక నిపుణునికి విక్రయించారు. దాంతోపాటు 100 చిత్రాలకు కాపీరైట్ కూడా ఇచ్చి వేసారు. అయితే 1972లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదం కారణంగా, ప్రెస్ కు భారీ నష్టం వాటిల్లింది. ఆ తర్వాత మిగిలిన చిత్రాలను రాళ్ళను, ప్రెస్ చుట్టూ నివసించే వారికి పంచి పెట్టారు. ఆ తర్వాత ముంబై-పూణే ప్రభుత్వాలు కొన్నిటిని మాత్రమే భద్ర పరచ గలిగాయి. శ్రీకృష్ణ రాయబారము, రావణ జటాయు వధ, ఇంద్రజిత్ విజయము, శకుంతల, సుభ ద్రార్జునులు, దమయంతికి హంస సంవాదము, శంతనుడు మత్స్యగంధి, ప్రేమలేఖ వ్రాస్తున్న శకుంతల, కణ్వుని ఆశ్రమములో రుషి కన్యగా శకుంతల, ఇంద్రజిత్ విజయము, లేడీ విత్ ఫ్రూట్స్, హార్ట్ బ్రోకెన్, పల్లెపడుచు, భిక్షకుల కుటుంబము గుడి వద్ద దానాలు స్త్రీ లాంటి అపురూప చిత్రాలు రాజా రవివర్మ కు పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెట్టాయి.

-రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ఇండి పెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్

ఉద్యమంలో ఉరుములై..
నేడు ఉపాధి కోసం పోరాటమా?

ఉద్యమ సమయంలో వేల గొంతులకు స్వరం ఇచ్చిన కళాకారుడి గొంతు... నేడు తన కుటుంబ బతుకుదెరువు కోసం సాయం కోరాల్సి వస్తే, అది ఒక్క వ్యక్తి కష్టం మాత్రమేనా? తెలంగాణ మలిదశ ఉద్యమంలో జానపద గేయాలు వినోదం కోసం పాడిన పాటలు కాదు. అవి ప్రజల్లో చైతన్యాన్ని రగిలించిన స్వరాలు. ధూమధామ్ వేదికలపై ఆటపాటలతో ఉద్యమ ఆకాంక్షలను గ్రామం గ్రామానికి తీసుకెళ్లిన కళాకారులు తమ సమయాన్ని, శ్రమను, ప్రతిభను ఉద్యమానికి అంకితం చేశారు. ఉద్యమం ఉధృతంగా సాగుతున్న రోజుల్లో వేదికపై వెలిగిన ఆ కళాకారుల జీవితాల్లో మాత్రం ఆ వెలుగు శాశ్వతంగా నిలిచిందా అనే ప్రశ్న ఇప్పుడు ముందుకు వస్తోంది. గిరిజన ప్రాబల్యం ఉన్న ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఎల్లుల సంతోష్ జీవితం ఈ పరిస్థితికి అద్దం పడుతోంది. విద్యనభ్యసిస్తూనే మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతిభ చాటి బ్లాక్ బెల్ట్ సాధించడం, యువతకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం, మరోవైపు మోటార్ మెకానిక్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకోవడం, ఉద్యమ వేదికలపై జానపద గేయాలతో ప్రజలను చైతన్యపరచడం... ఒకే జీవితంలో ఎన్నో బాధ్యతలను మోస్తున్న వ్యక్తి కథ ఇది. నాటక రంగంలోనే కాకుండా పలు లఘు చిత్రాలలో నటుడిగా తన అభినయాన్ని ప్రదర్శించగా, ఆ సినిమాలు సినిమా థియేటర్లలో కూడా ప్రదర్శితమై ప్రజాదరణ పొందాయి. ఒకప్పుడు ప్రజలను మేల్కొలిపిన కళాకారుడు... నేడు జీవనం కోసం శ్రమించాల్సి రావడం వెనుక ఉన్న సామాజిక వాస్తవాన్ని మాత్రం విస్మరించలేం.

బతుకుకు భరోసా ఏది?
కళాకారుడికి లభించే పురస్కారం అతని ప్రతిభకు సమాజం ఇచ్చే గౌరవానికి ప్రతీక. కానీ ఒక ప్రశంసా పత్రం కుటుంబానికి నెలరోజుల ఆహారాన్ని అందించదు. ఒక సన్మానం అనారోగ్య సమయంలో వైద్య ఖర్చును భరించదు. ఒక అవార్డు పిల్లల చదువుకు నిరంతర ఆర్థిక భరోసా ఇవ్వదు. అందుకే కళాకారుల సంక్షేమాన్ని కేవలం సత్కారాలతో కొలవలేం. ఆయనకు ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర, టీవీ నాటకరంగ సంస్థ ఆధ్వర్యంలో కందుకూరి విశిష్ట పురస్కారం, విశ్వజన కళామండలి ద్వారా వాల్మీకి మహర్షి పురస్కారంతోపాటు రాష్ట్ర ఆవిర్భావ పురస్కారం లభించాయి. సుప్రసిద్ధ ప్రజా ఉద్యమ నాయకుడు స్వర్గీయ గద్దర్ నాయకత్వంలో ఆయన కనబరిచిన ప్రతిభపై స్వయంగా కేసీఆర్ ప్రశంసలు చేశారు. త్యాగరాయ గానసభలో ప్రముఖుల సమక్షంలోనూ, మంత్రి జోగు రామన్న చేతుల మీదుగానూ సత్కారాలు అందుకున్నారు. 2013 జిల్లా యువజనోత్సవాల్లో న్యాయనిర్ణేతగా వ్యవహరించిన అనుభవం కూడా ఉంది. ఇంతటి గుర్తింపు ఉన్న వ్యక్తి స్థిరమైన ఆర్థిక భద్రత కోసం ఇంకా శ్రమించాల్సి రావడం... అవార్డులు, సంక్షేమం మధ్య ఉన్న అంతరాన్ని ఆలోచింపజేస్తోంది. కళాకారుడి ప్రతిభను గుర్తించడం ఎంత అవసరమో, అతని జీవన భద్రతను గుర్తించడం కూడా అంతే అవసరం.

కళాకారుడి జీవితం ఎవరి దృష్టిలో?

వేదికపై రెండు గంటలు పాట పాడిన కళాకారుడి వెనుక ఎన్నో సంవత్సరాల సాధన ఉంటుంది. ఒక నాటకంలో పాత్ర పోషించిన నటుడి వెనుక కుటుంబ బాధ్యతలు ఉంటాయి. ప్రజలను చైతన్యపరిచిన జానపద కళాకారుడి వెనుక ఆకలి, అప్పులు, అనారోగ్యం, పిల్లల భవిష్యత్తు వంటి సాధారణ జీవిత సమస్యలు ఉంటాయి. వేదికపై చప్పట్లు కొట్టే సమాజం... వేదిక దిగిన తర్వాత ఆ కళాకారుడి జీవితాన్ని ఎంతవరకు పట్టించుకుంటోంది అనేది అసలు ప్రశ్న. "ఏదో కూలీ పని చేసుకున్నా, కళ మీద ఉన్న మమకారంతో ప్రదర్శనలిస్తూనే ఉన్నాం, సర్కారు ఆదుకోవాలి" అనే ఆవేదనలో ఒక వ్యక్తి బాధ మాత్రమే కనిపించదు. కళను వదులుకోలేని మనసు, కుటుంబాన్ని వదిలిపెట్టలేని బాధ్యత మధ్య నడిచే కళాకారుడి అంతర్మథనం కనిపిస్తుంది. ఒక చేతిలో జీవనోపాధి కోసం పనిముట్టు... మరో చేతిలో కళకు సంబంధించిన వాయిద్యం ఉండే పరిస్థితి ఎంతకాలం కొనసాగాలి? ఉద్యమ సమయంలో సమాజం కోసం గొంతెత్తిన కళాకారుడు... తన జీవితం కోసం మాత్రం మౌనంగా పోరాడాల్సిన అవసరం లేకుండా చేయడమే నిజమైన సామాజిక బాధ్యత.

వారసత్వం కాపాడాలంటే...

జానపద గేయం కేవలం ఒక పాట కాదు. అది ఒక ప్రాంతపు జ్ఞాపకం. ఒక తరం అనుభవం. ఒక సమాజపు భాష, భావోద్వేగం, జీవన విధానాన్ని తర్వాతి తరాలకు తీసుకెళ్లే సాంస్కృతిక సంపద. ప్రపంచవ్యాప్తంగా అమూర్త సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. భారతదేశంలోనూ సంప్రదాయ కళలు, కళాకారుల సంక్షేమం కోసం పలు పథకాలు అమలులో ఉన్నాయి. అయినా క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి కళాకారుడికి ఆ ప్రయోజనాలు చేరుతున్నాయా అనే ప్రశ్నకు నిరంతర సమీక్ష అవసరం. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో ప్రజా చైతన్యానికి తమ కళను ఉపయోగించిన కళాకారుల వివరాలను సమగ్రంగా నమోదు చేసి, వారి ప్రస్తుత జీవన పరిస్థితులను అంచనా వేయడం అవసరం. అర్హత ఉన్నవారికి పింఛన్, గౌరవ వేతనం, ఆరోగ్య భద్రత, పిల్లల విద్యకు సాయం వంటి చర్యలను అందుబాటులోకి తీసుకురావచ్చు. యువ కళాకారులకు శిక్షణతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. నాటకాలు, జానపద కళలు, మార్షల్ ఆర్ట్స్ వంటి విభిన్న నైపుణ్యాలు ఉన్నవారిని ప్రభుత్వ సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలతో అనుసంధానిస్తే వారి ప్రతిభకు ఉపాధి రూపం కూడా లభిస్తుంది. కళను కాపాడే విధానంలో కళాకారుడి జీవిత భద్రత కూడా ఒక భాగం కావాలి.

ఉద్యమ చరిత్రకు గౌరవం?

తెలంగాణ రాష్ట్ర సాధన చరిత్రను స్మరించుకునే ప్రతి సందర్భంలో ఉద్యమ కళాకారుల పాత్రను గుర్తించడం సహజం. కానీ చరిత్రలో వారి పేర్లను స్మరించుకోవడం ఒక్కటే సరిపోదు. వారి కుటుంబాలు నేడు ఎలా జీవిస్తున్నాయో తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఒక కళాకారుడు వయసు పెరిగిన తర్వాత నిరంతరం ప్రదర్శనలు ఇవ్వలేకపోవచ్చు. ఆరోగ్యం సహకరించకపోవచ్చు. ఆదాయం తగ్గిపోవచ్చు. అప్పుడు అతని కుటుంబం ఒక్కసారిగా ఆర్థిక సంక్షోభంలోకి జారిపోకుండా ముందస్తు భద్రతా వ్యవస్థ అవసరం. ఆరోగ్య బీమా, అర్హత ఆధారంగా పింఛన్, పిల్లల విద్యకు ఆర్థిక సాయం, కళా ప్రదర్శనలకు గౌరవ పారితోషికం వంటి చర్యలు ఈ భద్రతకు తోడ్పడతాయి. అంతేకాదు, కళాకారుల నైపుణ్యాలను ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలలు, కళాశాలలు, సాంస్కృతిక వేదికలతో అనుసంధానించడం ద్వారా గౌరవప్రదమైన ఉపాధి అవకాశాలు పెంచవచ్చు. ఇది దానం కాదు. కళకు, కళాకారుడి శ్రమకు సమాజం ఇచ్చే గౌరవానికి ఒక ఆచరణాత్మక రూపం.

-ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9640466464

మనస్ఫూర్తిగా నవ్వండి..

నలుగురిని నవ్వించడండి

(02 అక్టోబర్ "ప్రపంచ చిరునవ్వుల దినోత్సవం" సందర్భంగా)

చిరునవ్వు ఓ ఉత్తమ ఉచిత ఔషధం. ప్రపంచ జీవ కోటిలో కేవలం మానవుడు మాత్రమే నవ్వగలడు. దేవుడు ప్రసాదించిన అపూర్వ వరం మన ముఖాన వెలసిన చిరునవ్వు. హృదయపూర్వకంగా నవ్వగలగడం అదృష్టం. అదుపు లేని నవ్వు మనశ్శాంతిని ప్రసాదిస్తుంది. నవ్వు నాలుగు విధాల చేటు కాదు, నవ్వు పలు రకాల ఆరోగ్య సౌభాగ్యాలను కలిగించే దివ్య ఔషధం అని గమనించాలి. ఒక క్షణం నవ్వడం వల్ల తక్షణమే అపూర్వ అనుభూతి కలుగుతుంది.

నవ్వడం వల్ల అనేక ప్రయోజనాలు:

నవ్వడం వల్ల హృదయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ముఖ కండరాలు సంకోచించబడి మెదడుకు రక్త ప్రసరణ, వ్యాధి నిరోధక వ్యవస్థ పెరుగుతాయి. తరుచుగా నవ్వడం కారణంగా మానసిక శారీరక ఒత్తిడి తగ్గుతుంది. నవ్వటంతో సామాజిక సంబంధాలు, మానసిక స్థితి, పటిష్టం అవుతాయి. నవ్వడంతో ఆయువు పెరుగుతుంది. నవ్వడంతో నొప్పులకు ఉపశమనం కలుగుతుంది. బలమైన హాస్యంతో గుండె జబ్బులు, ఇన్‌ఫెక్షన్లు, ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి. నవ్వినపుడు మనలో ఎండార్ఫిన్, కార్టిసాల్ హార్మోన్లు విడుదలై, ఆనందాన్ని కలిగించే న్యూరోట్రాన్స్‌మిటర్లు చురుకుదనాన్ని పొందుతాయి. నవ్వడం ఓ మేలు చేసే అంటువ్యాధి. నవ్వుతూ ఉండడం, మరొకరి నవ్వుకు కారణం కావడం మన జీవనశైలిలో భాగం కావాలి. మనం నవ్వినపుడు విధిగా మన చుట్టు ఉన్న వ్యక్తుల ముఖాల్లో నవ్వుల పువ్వులు వికసిస్తాయి. నవ్వడానికి దాదాపు 17 కండరాలు అవసరం అవుతాయి. నవజాత శిశువు అసంకల్పిత చర్య ద్వారా నిద్రలో కూడా నవ్వుతాడు. నవ్వడం వల్ల నిరాశ పలుచబడి, రక్తపోటు తగ్గి, మరె న్నో ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయి. ఆవేశ ఉద్రిక్తతలను తగ్గించడంతో పాటు ఆక్సిజన్ లభించి ఉచ్ఛ్వాస నిశ్వాసాలు సక్రమంగా జరుగుతాయి.

ప్రపంచ చిరునవ్వు దినోత్సవం:

1963లో హార్వే బాల్ అనబడే కళాకారుడు, డిజైనర్ తొలిసారి స్మైలీ ఫేస్ సింబల్‌ను రూపొందించాడు. ఈ చిహ్నం ప్రజాదరణ పొంది అన్ని వేదికల్లో, సామాజిక మాధ్యమాల్లో విరివిగా వినియోగించం ప్రారంభించారు. నవ్వుల ప్రయోజనాలను గమనించిన బాల్ 1999లో అక్టోబర్ తొలి శుక్రవారం రోజ అనగా 02 అక్టోబర్ 2026న "ప్రపంచ చిరునవ్వుల దినోత్సవం (వరల్డ్ స్మైల్ డే)" పాచించడం ఆనవాయితీగా మారింది. వేగవంతమైన డిజిటల్ యుగంలో మన జీవనశైలిలో నవ్వులకు ఆస్కారం లేకుండా పోతున్నది. వృత్తి సంబంధ ఒత్తిడి, కుటుంబ సంబంధ సమస్యలు, వ్యక్తిగత జీవనశైలి వల్ల మనం తరుచుగా నవ్వడం మరిచి పోతున్నాం.

నవ్వులు పలు రకాలు:

నవ్వులు పలు రకాలు. చిరునవ్వు, పకపక నవ్వు, వికటాట్టహాసం, బోసి నవ్వు, చిద్విలాసం, సుందర మందహాసం, దొంగ నవ్వు, ముసిముసా నవ్వు, వెకిలి నవ్వు, విరగబడి నవ్వు వంటి అనేక రకాల నవ్వులు ఉంటాయని మనకు తెలుసు. నవ్వు కోపానికి విరుగుడుగా పని చేస్తుంది, అనేక రోగాలను దూరం చేసే టానిక్‌గా ఉపయోగపడుతుంది. నవ్వుకు మించిన వ్యాయామం లేదని, నవ్వుల క్లబ్బులు సూచిస్తున్నాయి. ఆరోగ్యాన్నిచ్చి, ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉండేలా చేసే గొప్ప ఔషధంగా నవ్వు పని చేస్తుంది. నవ్వు పిరికితనాన్ని కూడా దూరం చేస్తుంది. వెకిలిగా నవ్వవద్దు, వెకిలి నవ్వులకు కుంగి పోవద్దు. నవ్వులు నాలుగు విధాల చేటు అని మరిచి నవ్వి పోదురు కాక నాకేటి సిగ్గు అనుకుంటూ నవ్విన నాప చేను పండినట్లు మనం కూడా ఇతరుల వెకిలి నవ్వులకు వెరవక ఆరోగ్యకర జీవనశైలితో చిరునవ్వులను ముఖాన ధరించి పలువురి చిరునవ్వులకు కారణం అవుదాం. నవ్వుతూ, నవ్విస్తూ జీవనయానం చేద్దాం. మరొకరు చిరునవ్వుకు, సంపూర్ణ ఆరోగ్యానికి మనమే కారణం అవుదాం.

- డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

రోడ్డు మరమ్మతుల పనులు చేపట్టాలి

- సిపిఎం పార్టీ మంచాల గ్రామ కార్యదర్శి దుసరి సత్తయ్యగౌడ్
- మంచాల గ్రామం నుండి జాపాల వెళ్ళే బీటీ రోడ్డును పరిశీలన
- అనంతరం సిపిఎం పార్టీ నాయకులు రాస్తారోకో

మంచాల వెలుతురు అక్టోబర్ 01: మంచాల మండలం మంచాల నుండి జాపాల గ్రామం వరకు వెళ్లే బీటీ రోడ్డు పూర్తిగా పాడై పోయి గుంతల మయంగా మారిపోయి వాహనదారులకు ప్రమాదంగా మారిన బీటీ రోడ్డును మంచాల సిపిఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో పరిశీలించి అనంతరం రాస్తారోకో నిర్వహించా రు జాపాల్ నుండి మంచాల వరకు రోడ్డు వేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో ని ర్వహించి రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు ఈసందర్భంగా సిపిఎం పార్టీ మంచాల గ్రామ కార్యద ర్శి దుసరి సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హయంలో మూడు సం వత్సరాల క్రితం ఆగపల్లి నుండి మంచాల వరకుబిటి రోడ్డు మంజూరు అయినట్టుగా మంచాల దగ్గరతేది09-09-2023న 4,30,00లక్షలు శిలాఫలకం బోర్డు ఏర్పాటు చేసి ప్రారంభించారు జా పాల నుండి మంచాల వరకు రోడ్డు ఇరువైపులా తవ్వి కంకర కూడా వేయడం జరిగిందితర్వాత రోడ్డు పనులు మరమ్మతులు చేయకుండా ఆపివేశారు గత ప్రభుత్వ నిర్లక్ష్యమా అధికారులనిర్ల క్ష్యమా తెలియదు ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రోడ్డు పనులు మర మ్మతులు చేపట్టడం లేదు అన్నారు బీటీ రోడ్డు మరమ్మతులు చేయకపోవడంవల్ల ఇప్పుడుఅం తా గుంతల మయమైనా రోడ్డు వాహనదారులకు ప్రమాదకరంగా మారింది అన్నారు ఎంతోమం ది వాహనదారులు ప్రమాదానికి గురై గాయాలపాలు అయ్యారు అనిఆవేదన వ్యక్తం చేశారు మంచాల గ్రామం నుండి జాపాలకు గ్రామానికి వెళ్లాలంటే వాహనదారులు భయాందోళనకు గుర వుతున్నారు ఎక్కడ వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురై తామో అని ఆందోళన చెందుతు న్నారు అని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మండల అధికారులు స్పందించిమంచాల నుండి జాపాల గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలని సిపిఎం పార్టీ ఆధ్వ ర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజలతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలన్నీ ముట్టడించి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్ర మంలో గ్రామశాఖ కార్యదర్శి దూసరి సత్తయ్యగౌడ్ ఏర్పుల యాదయ్య.చీర వర్కాల ప్రభాకర్ కొమురయ్య గ్యార నరసింహ గ్యార రాజు ఎర్పులబాలరాజ్ ఎర్పులకృష్ణ ఏర్పుల రమేష్ ఏర్పు ల సురేష్ జంగల జగదీష ఏర్పుల రజిని వర్కాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- ఇబ్రహీంపట్నంలో బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశం

ఇబ్రహీంపట్నం వెలుతురు అక్టోబర్ 01: ఇబ్రహీంపట్నం రానున్న మహబూబ్ నగర్ రంగారెడ్డి హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లాపార్టీ అధ్య క్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారి అధ్యక్షతన పార్టీ సమన్వయ కమిటీ సమావేశంనిర్వహించారు ఈ సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై క్షుణ్ణంగా చర్చించి.కీలక నిర్ణయాలు తీసుకున్నారు ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా శ్రేణులను సమాయ త్తం చేయడంపై దిశానిర్దేశం చేశారు ఈకార్యక్రమంలో పార్టీ మండలాల మున్సిపాలిటీల అధ్యక్షు లు ప్రధాన కార్యదర్శులు మరియు ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు

నిన్నటి తరం అందించిన విలువలే నేటి సమాజానికి బలమైన పునాది

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) అక్టోబర్ 01: ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం 132 – జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో నిర్వహించిన వయోవృద్ధుల దినోత్సవానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నిన్నటి తరం అందించిన విలువలే, నేటి సమాజానికి బలమైన పునాది అని అన్నారు.అనంతరం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వయోవృద్ధులకు బహుమతులతో పాటు భారత రాజ్యాంగం, చైతన్య భగవద్గీత పుస్తకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నర్సింహా రెడ్డి, పెద్ది మల్లేశం, గోపాల కృష్ణ ఆర్య, నరహరి, మురళీ గౌడ్, లక్ష్మణా చారి, ఎం.నాగేష్, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, సమ్మయ్య నేత, ఆటో బలరాం, కాలే గణేష్, కుంట వేణు, బాల మల్లేష్, రాజు యాదవ్, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి, ఇందిరా రెడ్డి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

కేశవ్ మెమోరియల్ స్కూల్‌లో మెగా హెల్త్ క్యాంప్..

కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దానం నగేందర్..

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01: హిమాయత్ నగర్ డివిజన్ పరిధిలోని కేశవ్ మెమోరియల్ స్కూల్‌లో శుక్రవారం రోజున నిర్వహించనున్న 'మెగా హెల్త్ క్యాంప్' కరపత్రాలను ఖైరతాబాద్ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) దానం నగేందర్ ఆవిష్కరించారు. హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందించే ఉద్దేశంతో ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రముఖులు కార్యకర్తలు పాల్గొన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు చేరువ చేసేలా ఏర్పాటు చేస్తున్న ఈ మెగా హెల్త్ క్యాంప్‌ను స్థానికులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

సిరిసిల్లలో బహిరంగ సభలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) అక్టోబర్ 01: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుమారు రూ.350 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన మౌలిక వసతుల కల్పనతోనే ప్రజల జీవన ప్రమాణాల పెంపు

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) అక్టోబర్ 01: కుత్బుల్లాపూర్ డివిజన్లో 1.16 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులను కల్పించాలనే లక్ష్యంలో భాగంగా కుత్బుల్లాపూర్ డివిజన్లోని పలు కాలనీలలో దాదాపు 1.16 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మౌలిక వసతుల అభివృద్ధి ద్వారానే ప్రజల జీవన ప్రమాణాల పెంపు, నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లోని పలు కాలనీలలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతులను కల్పించి అభివృద్ధి పరుస్తామనీ అన్నారు.

ఈ శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా ... పద్మా నగర్ ఫేజ్ 2 కాలనీ వాసులు...

పద్మా నగర్ ఫేస్ -2 కాలనీ అభివృద్ధిలో భాగంగా నూతనంగా 77.20 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటుగా కాలనీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మల్లారెడ్డి, శ్రీనివాస్ జైన్, నాగేశ్వరరావు, దుర్గారెడ్డి, కెవిఏఎన్ చారి, సంజయ్, శోభన్, గణేష్, వీరేశ్, ఆంజనేయులు, షఫీ, భాస్కర్ గౌడ్, బ్రహ్మం, రాజన్న, కుమార్, రాంబాబు, మురళి, విశ్వనాథ్, పాపయ్య, పిలాయి రమేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పద్మా నగర్ ఫేస్ -1 కాలనీ వాసులు...

పద్మా నగర్ ఫేస్ -1 కాలనీ అభివృద్ధిలో భాగంగా నూతనంగా 28.00 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటుగా కాలనీ అధ్యక్షులు సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దయాకర్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీలు రమణారెడ్డి, నరసింహారెడ్డి, బాంబే శీను, ముత్యాలు, నాగిరెడ్డి, కాసింపీరా, వేణు, సురేందర్ రెడ్డి, సంగమేశ్వర రావు, రంగా సుబ్బయ్య, వినోద్ కుమార్, రాములు నాయక్, విజయ్ సారథి తదితరులు పాల్గొన్నారు

ఎన్టీఆర్ నగర్....

ఎన్టీఆర్ నగర్ అభివృద్ధిలో భాగంగా నూతనంగా 11.00 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటుగా ఎన్టీఆర్ నగర్ అధ్యక్షులు భాస్కర్, ప్రధాన కార్యదర్శి వెంకట్ రావు, కోశాధికారి వీరేశం, కాలనీవాసులు నరసింహారెడ్డి, చంద్రముని తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సీనియర్ నాయకులు కిషోర్ చారి, నార్లకంటి బాలయ్య, యాదగిరి బాపు, వనం శ్రీను, ఎండి.నసీరుద్దీన్, ఆంజనేయులు, వెంకటేష్, అజయ్, నాగేష్ , యాదగిరి, డీజే రమేష్, జయం చారి, శౌరి రాజ్, శివ్ రాజ్, సతీష్, కేదార్నాథ్, వైద్యనాథ్, స్థానిక కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్వోసీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కుత్బుల్లాపూర్ వెలుతురు ప్రతినిధి అక్టోబర్ 01: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ గురుమూర్తి నగర్ కు చెందిన బి.అనంత లక్ష్మీ భర్త బి.ఆంజనేయులు మరియు బి.ఆంజనేయులు తండ్రి బాల కిష్టయ్య ఆరోగ్య పరిస్థితి బాగోలేదని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బి.అనంత లక్ష్మీ కి (2,50,000/-) మరియు బి.ఆంజనేయులు (2,50,000/-) విలువ గల ఎల్వోసీ చెక్కులను మంజూరు చేయించగా ఈరోజు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక నేతలు లబ్ధిదారులకు ఎల్ఓసి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిజన్ సీనియర్ నాయకులు సుధాకర్, జల్దా లక్ష్మీనాథ్, ఎర్వ సాయికిరణ్ (బంటి), తారక రాణ పాల్గొన్నారు.

ప్రగతి నగర్‌లో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) అక్టోబర్ 01: 276వ ప్రగతి నగర్ డివిజన్‌లోని జయ ఆర్కేడ్ నుంచి వింధ్య ఫ్రైడ్ వరకు సీఎంసీ నిధులు రూ.12 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ శంకుస్థాపన కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

కుంట్లూరులో ఇస్తారిబాయి కుంటకు హైడ్రా రక్షణ

కొండాపూర్‌లో కుడికుంట మిగులు భూమిని కాపాడిన హైడ్రా

హైదరాబాద్, వెలుతురుఅక్టోబర్ 01: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుంట్లూరు గ్రామంలోని ఇస్తారిబాయి కుంటను హైడ్రా కాపాడింది. సర్వే నంబరు 248 లో 2.5 ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా.. ఇదే పరిధిలో ఇస్తారిబాయి కుంట విస్తరించింది. దీనిని ఇరిగేషన్‌తో పాటు.. హెచ్ ఎం డీఏ కూడా గుర్తించింది. ఈ సర్వే నంబరుకు ఆనుకుని ప్రైవేటు భూములుండగా.. అక్కడ రియల్ ఎస్టేట్ వెంచర్లు వేశారు. ఈ క్రమంలో చెరువులోకి జరిగి కొంత ఆక్రమించి నిర్మించిన ప్రహరీని హైడ్రా గురువారం తొలగించింది. అలాగే చెరువులోకి జరిగి లే ఔట్ వేసి ప్లాట్లుగా విక్రయించేందుకు చేసే ప్రయత్నాలకు కూడా హైడ్రా చెక్ పెట్టింది. చెరువు కట్ట కింద ఆర్ ఎం సీ ప్లాంట్ నిర్వాహకులు కార్మికులకోసం చెరువు కట్టకు ఆనుకుని నిర్మించిన షెడ్డులు కూడా బఫర్ జోన్‌లో ఉన్నందున వాటిని హైడ్రా తొలగించింది. భవిష్యత్తులో ఆక్రమణలకు గురికాకుండా చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేసింది. 2.5 ఎకరాల చెరువును పూడ్చేసి మాయ చేయాలనుకునే వారి ప్రయత్నాలకు హైడ్రా చెక్ పెట్టడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కొన్నాళ్లుంటే చెరువు మాయమయ్యేదని..ఫిర్యాదు చేసిన వెంటనే హైడ్రా అధికారులు క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి.. వెనువెంటనే చర్యలు తీసుకోవడం అభినందించదగ్గ విషయమని స్థానికులు తెలిపారు.

కుడికుంటను కూడా కాపాడిన హైడ్రా..

రంగారెడ్డిజిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని కుడికుంటను కూడా హైడ్రా కాపాడింది. మొత్తం చెరువు 8 ఎకరాలు కాగా.. ఇప్పటికే ఈ చెరువును సొసైటీ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ హ్యూమన్ ఎండీవర్ సంస్థ అభివృద్ధి చేసింది. ఈ చెరువుకు ఆనుకుని 300ల గజాల స్థలం ఉంది. ఇది చెరువు పరిధిలోనిదే కాని ఇందులో నీరు లేకపోవడంతో దీనిని ఆక్రమించేందుకు అక్కడి స్థానికులు కొంతమంది ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు. చెరువు కింది భాగంలో ఉన్న ఈ 300ల గజాల ఖాళీ స్థలంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని.. ఈ భూమిలోకి ఎవరూ వెళ్లకుండా ఫెన్సింగ్ వేయాలని అక్కడి స్థానికులు హైడ్రాకు వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి కుడికుంటకు చెందిన భూమిగా నిర్ధారించుకున్నాక హైడ్రా 300ల గజాలను కాపాడుతూ ఫెన్సింగ్ వేసింది.

దోమ తహసీల్దార్ కార్యాలయంలో ఉద్రిక్తత

దోమ : వికారాబాద్ జిల్లా దోమ మండలంలో భూ వివాదం తారస్థాయికి చేరింది. కుటుంబ భాగస్వామ్య పంపకాలు పూర్తి కాకముందే, తమ దాయాదులు భూములను రియల్టర్లకు అమ్ముతున్నారంటూ మోత్కూర్ గ్రామ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ రైతులు దోమ తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. అధికారులు స్పందించకపోవడంతో విసుగుచెందిన కొందరు రైతులు ఒంటి పై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడటంతో తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అకస్మాత్తుగా జరిగిన ఈ పరిణామంతో అప్రమత్తమైన పోలీసులు, రెవెన్యూ అధికారులు వెంటనే రంగంలోకి దిగి ఆందోళనకారులను అడ్డుకున్నారు. ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని వారిని సముదాయించి, ఆత్మహత్యా యత్నాన్ని భగ్నం చేశారు. బాధిత రైతుల సమస్యను సానుకూలంగా పరిశీలిస్తామని, హామీ ఇచ్చారు.

ఒకవైపు కుటుంబానికి తీరని విషాదం.. మరోవైపు మరికొందరి జీవితాల్లో వెలుగు

కేశంపేట : ఒకవైపు కుటుంబానికి తీరని విషాదం.. మరోవైపు మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపే నిర్ణయం. కేశంపేట మండల పరిధిలోని సుందరాపురం గ్రామానికి చెందిన గట్ల వెంకటేశ్వర్‌రెడ్డి (45) మంగళవారం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ బుధవారం బ్రెయిన్‌డెడ్‌గా మారారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన అవయవాలను దానం చేసేందుకు ముందుకు రావడంతో నలుగురికి కొత్త జీవితం అందించే అవకాశం ఏర్పడింది. వెంకటేశ్వర్‌రెడ్డి కుటుంబంతో కలిసి హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. సెప్టెంబర్ 29న మంగళవారం మధ్యాహ్నం పని నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయమైంది. కుటుంబ సభ్యులు, స్నేహితులు వెంటనే హైదరాబాద్ మలక్‌పేటలోని యశోద ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

వైద్యులు ఎంతగానో ప్రయత్నించినప్పటికీ పరిస్థితి విషమించడంతో ఆయనను బ్రెయిన్‌డెడ్‌గా ధ్రువీకరించారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు విషాదాన్ని దిగమింగుకుని అవయవదానానికి అంగీకరించారు. యశోద ఆసుపత్రి వైద్య బృందం కుటుంబ సభ్యుల అనుమతితో అవయవాలను సేకరించారు. దీంతో వెంకటేశ్వర్‌రెడ్డి తాను మృతి చెందినా.. తన అవయవాలతో నలుగురికి జీవనదానం చేసిన ప్రాణదాతగా నిలిచారు. వెంకటేశ్వర్‌రెడ్డికి భార్య, ఇద్దరు 4 సంవత్సరాల వయస్సు గల కవల అమ్మాయిలు ఉన్నారు. ఆయన మృతితో సుందరాపురం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. అయితే కుటుంబ సభ్యులు తీసుకున్న అవయవదాన నిర్ణయం పలువురి ప్రశంసలు అందుకుంటోంది. తమ ఆప్తుడిని కోల్పోయిన బాధలోనూ మరికొందరికి ప్రాణం పోసేలా అవయవదానం చేయడం మానవత్వానికి గొప్ప ఉదాహరణగా నిలిచిందని పలువురు ప్రశంసిస్తున్నారు.

రంగ స్వామి చిత్రపటానికి నివాళు లర్పించిన సుదగాని హరిశంకర్ గౌడ్

రాజాపేట అక్టోబర్ 01 (వెలుతురు న్యూస్):
రాజపేట మండలం,పాము కుంట గ్రామంలో ఆత్మీయులు , వార్డ్ సభ్యులు శ్రీ రంగ నరేష్ గౌడ్ జర్నలిస్టు, సోదరి శ్రీమతి రంగ కవిత గార్ల తండ్రి శ్రీ రంగ స్వామి ఇటీవల పరమదించడం జరిగింది . ఆయన మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన సుదగాని ఫౌండేషన్ చైర్మన్ శ్రీ సుదగాని హరిశంకర్ గౌడ్

గ్రామ ఆడబిడ్డకు అండగా ఆరెగూడెం గ్రామస్తులు

మోత్కూర్, అక్టోబర్ 01,వెలుతురు న్యూస్ :
నిరుపేద కుటుంబానికి చెందిన ఎడ్ల నవ్య భర్త ఎడ్ల శేఖర్ ఇటీవల కాలంలో అకాల మరణం చెందడం జరిగింది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో, ఆరెగూడెం గ్రామానికి చెందిన గ్రామస్తులందరూ స్పందించి వారి కుటుంబానికి భరోసాగా నిలిచారు. గ్రామ ఆడబిడ్డ అయిన నవ్య కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసానిస్తూ గురువారం నాడు గ్రామస్తుల సహకారంతో మొత్తం రూ. 55,600/- ఆర్థిక సాయాన్ని అందజేశారు . కష్టకాలంలో మానవతా దృక్పథంతో ఆదుకున్న గ్రామ ప్రజలందరికీ నవ్య ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ టౌన్ అధ్యక్షులు బద్దం నాగార్జున రెడ్డి , గజ్జి మల్లేష్. నాగుల నరేష్ మహిళా సంఘం సభ్యులు కన్నబోయిన కోమలత, బద్దం సంధ్యారాణి, చేకూరి రాజేశ్వరి, హనుమకొండ హేమలత, ఆన్నెపు మమత తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులు

నూతనకల్ అక్టోబర్ 1(వెలుతురు)

నూతనకల్ మండలంలో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవం, సెప్టెంబర్ 5 ను పురస్కరించుకొని ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు ప్రకటించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగంపల్లి,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పంతులు యోగానంద్ కు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల కేటగిరిలో ఉత్తమ అవార్డు అందుకున్నారు మరియు అలావత్ రమేష్ బయో సైన్స్ ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు తీసుకున్నారు.గత 5 సంవత్సరములుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగంపల్లిలో ఎస్ఎస్సి లో 100% ఉత్తీర్ణత సాధించి, పాఠశాల అభివృద్ధికి పిల్లల సంఖ్య పెంపుకు ఆటో సౌకర్యం కల్పించడం, ఎన్.ఎం.ఎం.ఎస్ ఇన్స్పైర్ లో పాఠశాల పిల్లల ఎంపిక, వెనకబడిన పిల్లలకు లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం అమలు,పాఠశాల ఆహ్లాదకరమైన వాతావరణం, అత్యాధునిక లేబరేటరీ సౌకర్యంతో పిల్లలకు డిజిటల్ క్లాసులు అందిస్తూ పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందిస్తూ పాఠశాలకు ఇంతటి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు పంతులు యోగానంద్, అలావత్ రమేష్ లకు ఉత్తమ అవార్డులు రావడం లింగంపల్లి గ్రామానికి ఎంతో గర్వకారణం అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రానున్న కాలంలో పాఠశాల అభివృద్ధికి ఇంకా మెరుగ్గా పిల్లలకు విద్యను అందిస్తామని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పదవీ విరమణ పొందిన టీజీఎస్పీఎఫ్ డీఐజీని కలిసిన నాయకులు

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:

యస్ అన్వర్ భాషా డీఐజీ, టీజీఎస్పీఎఫ్, తేదీ 30-09-2026 న, పదవీ విరమణ పొందినందున, శ్రీమతి స్వాతి అక్క, ఐపీఎస్, డీఐజీ, టీజీఎస్పీఎఫ్ వారు, సీ జంగయ్య కమాండెంట్ గారిని హైకోర్టు కమాండెంట్ బాధ్యతలు పర్యవేక్షించమని ఆదేశించినందున, తేదీ 01-10-2026 ఆరున హైకోర్టు హానబుల్ చీఫ్ జస్టిస్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

అక్టోబర్ 2న దేశవ్యాప్త ఆందోళనను విజయవంతం చేద్దాం

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:

హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్ద అక్టోబర్ 2న ఐజేయూ జాతీయ కమిటీ, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించనున్న దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమానికి జర్నలిస్టులు భారీగా తరలిరావాలని తెలంగాణ స్మాల్ అండ్ మీడియం న్యూస్‌పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ బాబు ప్రధాన కార్యదర్శి అశోక్ పిలుపునిచ్చారు.చిన్న, మధ్యతరహా దినపత్రికలు, పక్షపత్రికలు, మాసపత్రికల సంపాదకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో గన్‌పార్క్‌కు చేరుకుని ఆందోళనను విజయవంతం చేయాలని కోరారు. జిల్లాల్లోని జర్నలిస్టులు సైతం టీయూడబ్ల్యూజే--ఐజేయూతో కలిసి ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా గళమెత్తాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రతి జర్నలిస్టు ఈ ఆందోళనలో భాగస్వామి కావాలని యూసుఫ్ బాబు, అశోక్,అజామ్ ఖాన్, రాష్ట్ర నాయకత్వం కోరారు.

ఖైరతాబాద్ ఉప ఎన్నికకు తాత్కాలిక బ్రేక్

- **నోటిఫికేషన్ జారీ చేయబోమని ఈసీఐ స్పష్టం**
- **ఖైరతాబాద్ ఉపఎన్నిక విజయారెడ్డి పిటిషన్**
- **నోటిఫికేషన్ ఇవ్వకుండా ఆదేశించాలని వినతి**

హైదారాబాద్, వెలుతురు అక్టోబర్ 01
హైకోర్టులో పిటిషన్ పై తుది పరిష్కారం వచ్చేంత వరకూ ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి బై పోల్ నోటిఫికేషన్ జారీ చేయబోమని ఈసీఐ స్పష్టం చేసింది. దీంతో ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నిక నిర్వహణ ప్రక్రియపై విచారణ తేలేంత వరకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లు అయింది. ఇక 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో దానం నాగేందర్ ఎన్నికల కమిషన్? కు సమర్పించిన అఫిడవిట్లో తప్పుడు సమాచారం ఇచ్చారని.. ఈ మేరకు ఆయన్ను అనర్హుడిగా ప్రకటించాలంటూ 2024 జనవరిలోనే విజయారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్ సింగిల్ బెంచ్? జడ్జి వద్ద పెండింగ్? లో ఉందని విజయారెడ్డి తరపు న్యాయవాది సీజే ధర్మాసనం దృష్టికి తాజాగా తీసుకెళ్లారు. ఈ క్రమంలో దానిపై తుది తీర్పు వచ్చేదాకా ఖైరతాబాద్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకూడదని ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టుని కోరారు. ఈలోపు ఎన్నికల సంఘమే స్పందిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ పిటిషన్ పై తుది తీర్పు వచ్చేదాకా ఖైరతాబాద్ ఉప ఎన్నిక నోటిపికేషన్ జారీ చేయమని హైకోర్టుకు ఈసీ తెలిపింది.
కాగా.. ప్రస్తుతం తెలంగాణలో ఖైరతాబాద్ ఉప ఎన్నిక హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. పార్టీ ఫిరాయింపుల నేపథ్యంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ అనర్హతకు గురైన నేపథ్యంలో ఆ అసెంబ్లీ నియోజకవర్గం ఖాళీ అయింది. ఈ క్రమంలో ఖైరతాబాద్ ఎలక్షన్ షెడ్యూల్ ను భారత ఎన్నికల కమిషన్ ప్రకటించాల్సి ఉంది. అయితే ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయకుండా ఎన్నికల కమిషన్? కు ఆదేశాలు జారీ చేయాలంటూ దివంగత నేత పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై ఇంకా హైకోర్టు తుది తీర్పు వెల్లడించకముందే భారత ఎన్నికల సంఘం తెలంగాణ హైకోర్టుకు కీలక విషయాన్ని తెలిపింది. విజయారెడ్డి దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్ పై తుది పరిష్కారం వచ్చేంత వరకూ ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి బై పోల్ నోటిఫికేషన్ జారీ చేయబోమని ఈసీఐ స్పష్టం చేసింది. దీంతో ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నిక నిర్వహణ ప్రక్రియపై విచారణ తేలేంత వరకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లు అయింది. ఇక 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో దానం నాగేందర్ ఎన్నికల కమిషన్? కు సమర్పించిన అఫిడవిట్? లో తప్పుడు సమాచారం ఇచ్చారని.. ఈ మేరకు ఆయన్ను అనర్హుడిగా ప్రకటించాలంటూ 2024 జనవరిలోనే విజయారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్ సింగిల్ బెంచ్ జడ్జి వద్ద పెండింగ్? లో ఉందని విజయారెడ్డి తరపు న్యాయవాది సీజే ధర్మాసనం దృష్టికి తాజాగా తీసుకెళ్లారు. ఈ క్రమంలో దానిపై తుది తీర్పు వచ్చేదాకా ఖైరతాబాద్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకూడదని ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టుని కోరారు. ఈలోపు ఎన్నికల సంఘమే స్పందిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ పిటిషన్ పై తుది తీర్పు వచ్చేదాకా ఖైరతాబాద్ ఉప ఎన్నిక నోటిపికేషన్ జారీ చేయమని హైకోర్టుకు ఈసీ తెలిపింది. ఇక దానం నాగేందర్ అనర్హతకు గురికావడంతో ప్రస్తుతం ఖైరతాబాద్ స్థానం ఖాళీగానే ఉంది. ఇదిలాఉంటే దిల్లీలోని తెలంగాణ భవన్ ఎదుట దానం నాగేందర్ కు వ్యతిరేకంగా ఫ్లెక్సీలు ఏర్పాటయ్యాయి. బీఆరఎస్ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడిందని ఆయన ఖైరతాబాద్ నుంచి పోటీ చేస్తే మరోసారి ఓడిపోవడం తథ్యమంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఖైరతాబాద్ టికెట్ సీఏ వేణుగోపాల్ స్వామికి ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థి దశలో తీసుకునే నిర్ణయాలే భవిష్యత్తుకు బాటలు

తలకొండపల్లి : మండల కేంద్రంలోని దేవకి ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చరణ్‌చారి ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి మొదటగా ఎమ్మెల్యే సరస్వతీ దేవి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి, మరికొంతమంది ప్రముఖులు మాట్లాడుతూ ప్రపంచం ఎంతో పెద్దదని, విద్యార్థులకు భవిష్యత్తులో అనేక అవకాశాలు ఉన్నాయని అన్నారు. విద్యార్థులు తాము ఎంచుకున్న కోర్సును ఇష్టపడి, ఏకాగ్రతతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించి విజయం సాధించవచ్చని సూచించారు. కేవలం అధిక మార్కులు సాధించడం మాత్రమే కాకుండా చదువుతో పాటు క్రమశిక్షణ, సంస్కారం అలవర్చుకోవాలని అన్నారు. ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం సాధించాలంటే ఓర్పు, పట్టుదల ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
కళాశాల విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ఈ దశలో తీసుకునే

నిర్ణయాలు జీవితంపై ప్రభావం చూపుతాయని తెలిపారు. సరైన మార్గాన్ని ఎంచుకుంటే తల్లిదండ్రులకు, సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదిగి పేరు ప్రఖ్యాతలు సంపాదించవచ్చని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యే విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే పునాది బలంగా ఏర్పరుచుకోవాలని సూచించారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివిన సబ్జెక్టుల్లోని ప్రాథమిక అంశాలపై మంచి అవగాహన ఉంటే పోటీ పరీక్షల ప్రిపరేషన్‌లో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కష్టపడి చదవడం కంటే ఇష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సులభంగా చేరుకోగలరని విద్యార్థులకు సూచించారు. ఎన్నో సంవత్సరాల పోరాటం అనంతరం తలకొండపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటైందని, ఇక్కడ చదువుకునే ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.
కళాశాల అభ్యున్నతికి యూఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, వారి సహకారాన్ని గుర్తించి విద్యార్థులు కష్టపడి చదివి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చరణ్‌చారి, ఆమనగల్ ప్రిన్సిపల్ మాధవరావు, కళాశాల స్పెషల్ డ్రైవ్ షణ్ముఖరెడ్డి, యూఎస్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్‌రెడ్డి, సెక్రటరీ రఘుపతి, స్థానిక సర్పంచ్ శేఖర్ యాదవ్, ఆమనగల్ మున్సిపల్ కౌన్సిలర్ పాపిశెట్టి రాము, ఏఎంసీ చైర్మన్ యాట గీతా నరసింహ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, డీసీసీ మోహన్‌రెడ్డి, అంజయ్యగుప్తా, చుక్కాపూర్ హెచ్‌ఎం శ్రీనివాస్, కళాశాల చైర్మన్ సరిత, వార్డు సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుగొమ్ము అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం : దేవరకొండ ఎమ్మెల్యే

నేరేడుగొమ్ము : నేరేడుగొమ్ము మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం నేరేడుగొమ్ము మండల కేంద్రంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. రూ.20 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సమావేశంలో నూతన గ్రామ శాఖ అధ్యక్షులను సన్మానించి, బీఆర్ఎస్ నేతలను పార్టీలోకి ఆహ్వానించారు.
మండల కేంద్రంలో వీబీజీఆర్‌ఏఎంజీ నిధులు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.10 లక్షలతో అండర్‌డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో గొర్ల ధనలక్ష్మి--ఆంజనేయులు, చిల్లా అనూష--ఆంజనేయులు, వరికుప్పల వెంకటమ్మ--కాశయ్య, వరికుప్పల మహేశ్వరి--వెంకన్న, హనుమంతు ఈదమ్మ--ఈదయ్య, నాగటి శారద--కృష్ణయ్య కుటుంబాలు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2026--27 బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ.5,500 కోట్లు కేటాయించిందని వివరించారు.

కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నేతలు..
మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో నేరేడుగొమ్ము, పందిరిగుండుతండా, జోడుబావి తండా, చర్లతండా గ్రామాలకు నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యవర్గ

సభ్యులను ఎమ్మెల్యే బాలు నాయక్ అభినందించి సన్మానించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, ప్రతి గ్రామంలో పార్టీని పటిష్టం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నేరేడుగొమ్ము మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మాజీ వార్డు సభ్యుడు బొమ్మనోని లింగయ్య, సీనియర్ నాయకుడు బైకని సాలయ్య బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బాలు నాయక్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్లుగా బీఆర్ఎస్‌లో కొనసాగినప్పటికీ తమ ప్రాంతానికి ఆశించిన స్థాయిలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందలేదని, పార్టీలో తగిన ప్రాధాన్యత కూడా లభించలేదని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వెల్లడించారు.
నేరేడుగొమ్ము చిన్న మండలమైనప్పటికీ కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ అందించిన మండలాల్లో ఒకటిగా నిలిచిందని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ప్రజలు తనపై, కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. రోడ్లు, డ్రైనేజీలు, ఇళ్లు, విద్యుత్‌తో పాటు ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.
నేరేడుగొమ్ము గ్రామ పరిధిలోని 630 సర్వే నంబర్‌లో భూములు కలిగిన రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే ప్రస్తావించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన నిజమైన రైతులకు పట్టాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెల్లిపాకుల రిజర్వాయర్ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.అనంతరం నేరేడుగొమ్ము మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఎమ్మెల్యే బాలు నాయక్ మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభంగా, పారదర్శకంగా అందేలా బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు వాంకునావత్ బిక్కు నాయక్, జిల్లా కార్యదర్శి లోకసాని కృష్ణయ్య, గ్రామ సర్పంచ్ పులికంటి సుధాకర్, కోతి యుగంధర్ రెడ్డి, వాంకునావత్ పాపా నాయక్, గిరి యాదయ్య గౌడ్, గడ్డం వెంకటయ్య, కొప్పుల సురేందర్ రెడ్డి, ఎలిజర్ల శ్రీను, నీలం ఆంజనేయులు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

చిన్నారుల సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

- మోదీ ప్రభుత్వ పాలనలో అంగన్వాడీలు పటిష్టంగా మారాయి..
- బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం..

కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 01:
చిన్నారుల సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మోదీ ప్రభుత్వ పాలనలో అంగన్వాడీలు పటిష్టంగా మారాయనీ బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం అన్నారు.దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా గురువారం బిజెపి వెస్ట్ జోన్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని స్థానిక అంగన్వాడి కేంద్రాన్ని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడి కేంద్రంలో అందుతున్న సేవల తీరును పరిశీలించి, చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పండ్లను పంపిణీ చేసి, అంగన్వాడీ టీచర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅంగన్వాడి సిబ్బంది పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణ సేవలను ఆయన అభినందించారు. సమాజంలో బలహీన వర్గాలు, చిన్నారుల సంక్షేమం కోసం అంగన్వాడి కేంద్రాలు వేదికగా మారుతున్న తీరు అభినందనీయమన్నారు దేశ ప్రధాని నరేంద్ర మోదీ అప్రతిహతమైన 25 ఏళ్ల రాజకీయ, పాలనాపరమైన ప్రస్థానం గురించిన విశేషాలను ప్రజలకు గంగాడి కృష్ణారెడ్డి వివరించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా సుపరిపాలన అందించి, ఆ తర్వాత దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు మోదీ చేపట్టిన సంస్కరణలు దేశ రూపురేఖలను మార్చేశాయని కొనియాడారు. ప్రజాసేవనే పరమావధిగా భావించి, నిరంతరం దేశం కోసం శ్రమిస్తున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోదీ అని కొనియాడారు. అంగన్వాడీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.మహిళా శిశు సంక్షేమం, అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి కోసం మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రతి ఒక్కరూ గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా చిన్నారుల్లో పౌష్టికాహార లోపాన్ని పూర్తిగా నివారించడానికి మరియు గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాన్ని కాపాడడానికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. దేశవ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలను డిజిటల్ టెక్నాలజీతో అనుసంధానించడం, మెరుగైన భవనాలు, తాగునీరు మరియు ఆటవస్తువులను సమకూర్చడం జరుగుతోందన్నారు.అంగన్వాడి టీచర్లు, ఆయాలు అందించే సేవలను గౌరవిస్తూ వారి గౌరవ వేతనాలను పెంచడంతో పాటు, వారికి కేంద్ర ప్రభుత్వం తరఫున వివిధ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్నట్లు చెప్పారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన తోగర్భిణీ స్త్రీలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ సురక్షిత ప్రసవాలకు బాటలు వేస్తుందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి వెస్ట్ జోన్ అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి, స్థానిక బీజేపీ నాయకుల వేణు , కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో పార్టీలోకి చేరికలు..
కరీంనగర్ పట్టణం 13వ డివిజన్ కు చెందిన గంగిపల్లి అంజలి , ఉస్మాన్ పురకు చెందిన డాక్టర్ లతా విశ్వజన్ గురువారం రోజున బిజెపి లో చేరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో ఆ ఇరువురు మహిళలను బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం సాదరంగా ఆహ్వానించి , పార్టీ కండువా వేశారు.

ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాతలకు ఘన సన్మానం..

అవార్డులను ప్రధానం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్.

కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 01:
జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన 30 మంది రక్తదాతలను ఘనంగా సన్మానించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అత్యవసర పరిస్థితులలో నిస్వార్థంగా ఎక్కువసార్లు రక్తదానం చేసిన దాతలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా 'ఆసరా ప్రాణదాత - 2026' జిల్లాస్థాయి అవార్డులను ప్రధానం చేసి సత్కరించారు.రక్తదాతలను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించడంతో పాటు, సమాజంలో ఆసరా ఫౌండేషన్ అందిస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి గొల్లె తిరుపతి, సభ్యులు ఎం. రవిచందర్, ఎస్. నిఖిల్, పి. సంతోష్, ఎస్. అద్వైత్ తదితరులు పాల్గొన్నారు.

'మిషన్ ఇంద్రధనుష్' చిన్నారుల పాలిట సంజీవని

- రాగంపేట అంగన్వాడీ మిలన్లో సింగిరెడ్డి కృష్ణారెడ్డి
- మోదీ పాలనలో తల్లీబిడ్డల ఆరోగ్యానికి కొండంత రక్షణ కవచం
- 'సాక్షం'తో అంగన్వాడీల రూపురేఖలు మార్చిన ఘనత కేంద్రానిదే
- 'పోషణ్ అభియాన్', 'పీఎం మాతృవందన'లతో పేద గర్భిణులకు అడుగడుగునా అండ
- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 01:
చిన్నారులను ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా కాపాడేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మిషన్ ఇంద్రధనుష్' భావితరాల పాలిట సంజీవని అని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి కొనియాడారు. రాగంపేట అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించిన 'అంగన్వాడీ మిలన్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. "తల్లీబిడ్డ బాగుంటేనే.. భారతదేశం బాగుంటుంది!" అనే దృఢ సంకల్పంతో పనిచేస్తున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోదీ అని, అందుకే గత దశాబ్ద కాలంగా మాతా-శిశు సంక్షేమానికి బడ్జెట్లో రికార్డు స్థాయి నిధులు కేటాయిస్తూ అండగా నిలిచారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మోదీ ప్రభుత్వ పథకాలను ప్రస్తావిస్తూ 'మిషన్ ఇంద్రధనుష్' తో మారుమూల పల్లెలు, గిరిజన తండాల్లోనూ డిఫ్తీరియా, పోలియో, ధనుర్వాతం, తట్టు సహా 12 ప్రాణాంతక వ్యాధులకు ఉచితంగా వ్యాక్సిన్లు వేస్తున్నారని తెలిపారు. ప్రతి చిన్నారికి, గర్భిణీకి సంపూర్ణ వ్యాక్సినేషన్ అందిస్తూ దేశంలో శిశు మరణాల రేటును (ఐఎంఆర్) అపూర్వంగా తగ్గించిన ఘనత మోదీ సర్కార్దేనన్నారు. 'సాక్షం అంగన్వాడీ' తో అంగన్వాడీలను సమగ్ర వికాస వేదికలుగా తీర్చిదిద్ది తాగునీరు, విద్యుత్, ఆధునిక ప్రీ-స్కూల్ సామగ్రి అందించారని. స్మార్ట్ఫోన్ లో డేటా రోజు తీసుకుంటూ 'పోషణ్ ట్రాకర్' ద్వారా పిల్లల ఎదుగుదలను డిజిటల్గా పర్యవేక్షిస్తూ పారదర్శక పాలనకు తెరలేపారని కొనియాడారు. చిన్నారుల్లో రక్తహీనత, ఎదుగుదల లోపాలను తరిమికొట్టేందుకు గుడ్లు, పాలు క్రమం తప్పకుండా 'పోషణ్ అభియాన్' నిర్వహిస్తూ ఏటా 'పోషణ్ మాసం' ద్వారా ప్రజల్లో విశేష చైతన్యం తెస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్ల సేవలు అభినందనీయమన్నారు. పీఎం మాతృవందన ఉ సుమన్ స్కీములతో పేద గర్భిణులకు ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు నేరుగా బ్యాంకు ఖాతాల్లోకే నగదు జమ (ఐడీ) చేస్తున్నరని , 'సుమన్' పథకంతో పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో 100% ఉచిత, సురక్షిత ప్రసవాలు జరుగుతున్నాయని వివరించారు."గతంలో పథకాలు కాగితాలకే పరిమితం.. మోదీ పాలనలో నేరుగా ప్రజల ముంగిటికి తెచ్చిన ఘనత మోదీ సర్కార్ దని ఆయన పేర్కొన్నారు, అంగన్వాడీలకు వెన్నుదన్నుగా నిలిచిన మోదీ నాయకత్వాన్ని ప్రతి ఒక్కరూ బలపరచాలని కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మొగిలి మహేష్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల సురేష్, నాయకులు రాపెల్లి శ్రీనివాస్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు (వార్డ్ సభ్యుడు) రాజు, సోషల్ మీడియా కన్వీనర్ గుండె వెంకటేష్, సింగసాని నరేష్, దామెర మధుసూదన్ రెడ్డిలతో పాటు అంగన్వాడీ కార్యకర్తలు నజీమ, సరోజన, ఎల్లమ్మ, కళావతి, ఆశా కార్యకర్తలు లలిత, శారద మరియు పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

నేతన్నల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే కారణం

జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:
తెలంగాణ భవన్లో ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్రావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కె. కిషోర్ గౌడ్, బీఆర్ఎస్ నేతలు గౌతం ప్రసాద్, శ్రీధర్ తదితరులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. సిరిసిల్లలో సీఎం రేవంత్రెడ్డి నిర్వహించిన సభపై ఎమ్మెల్సీ ఎల్. రమణ స్పందిస్తూ.. సభకు ముందు పది రోజులుగా ఏదో కీలక ప్రకటన చేయబోతున్నట్లు కాంగ్రెస్ నేతలు ప్రచారం చేశారని, అయితే సీఎం తన పాత పద్ధతిలోనే మాట్లాడారని విమర్శించారు. ప్రజలకు కొత్తగా ఎలాంటి స్పష్టమైన ప్రకటన చేయలేదని అన్నారు.

సిరిసిల్లలో బీసీ వర్గాలకు, ముఖ్యంగా నేత కుటుంబాలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో ఉన్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల తయారీ, పంపిణీ బాధ్యతలను సిరిసిల్ల నేతన్నలకు అప్పగించామని తెలిపారు. నేతన్నల సంక్షేమం కోసం పలు చర్యలు చేపట్టామని, నేతన్న బీమా కూడా బీఆర్ఎస్ హయాంలోనే అమలులోకి వచ్చిందని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జనవరి 20, 2024 నుంచి ఇప్పటివరకు 54 మంది నేతన్నలు ఆత్మహత్య చేసుకున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ ఆత్మహత్యలను ప్రభుత్వ వైఫల్యాలుగా అభివర్ణించారు. నేతన్నలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.1,753 కోట్ల నిధులతో ఎవరెవరికి లబ్ధి చేకూరిందో ప్రభుత్వం ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.చేనేత కార్మికుల ఆత్మహత్యల నివారణకు కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో అనేక చర్యలు తీసుకున్నారని వారు పేర్కొన్నారు. కేసీఆర్ ఉద్యమ కాలంలోనే నేత కార్మికులను ఆదుకునేందుకు రూ.50 లక్షలు అందజేశారని తెలిపారు.నేతన్నలకు పని కల్పిస్తే వారు పని చేయడం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలపై కూడా బీఆర్ఎస్ నేతలు స్పందించారు. పని కల్పిస్తే నేతన్నలతో పని చేయించే బాధ్యత తాము తీసుకుంటామని సవాల్ చేశారు. ప్రభుత్వం తప్పుడు లెక్కలతో నేతన్నలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ప్రభుత్వ విధానాలు, ప్రజా సమస్యలపై మాట్లాడాల్సింది పోయి బహిరంగ సభల్లో వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. సిరిసిల్లలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సభలా సాగిందని ఆరోపించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన ప్రతినిధులను సీఎం చదవలేదని అన్నారు.కేటీఆర్ను బలహీనపరిచేందుకు సభలు, ప్రచారాలు చేసినా ఫలితం ఉండదని, సీఎం సభ నిర్వహించినంత మాత్రాన ఆయన రాజకీయంగా బలహీనపడరని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. ప్రభుత్వానికి చెప్పుకోవడానికి అంశాలు లేకే సీఎం రేవంత్రెడ్డి అనవసర విషయాలను ప్రస్తావిస్తున్నారని విమర్శించారు. సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్లో ఎక్కడ సభ నిర్వహించినా కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలు అడియాసలవుతాయని బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యానించారు.

కోహీర్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు ఎక్కడ?

- పాలకవర్గం ఏర్పడి 8 నెలలు...
- రోడ్లు, డ్రైనేజీ పనులకు నోచుకోని వార్డులు జేసీబీలు, వీధి దీపాలకే పరిమితమైన అభివృద్ధి..
- కుక్కల సమస్యపై చర్యలు కరువు...

జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:
మున్సిపాలిటీగా ఏర్పడిన కోహీర్లో అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పడి సుమారు ఎనిమిది నెలలు గడుస్తున్నప్పటికీ తమ వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల పనులకు ఇప్పటివరకు శ్రీకారం చుట్టలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.జహీరాబాద్ మున్సిపాలిటీలో కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరుగుతుండగా.. కోహీర్ మున్సిపాలిటీలో మాత్రం ఒక్క రూపాయి విలువైన రోడ్డు పనికి కూడా శంకుస్థాపన జరగలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కొన్ని వార్డుల్లో జేసీబీలతో పనులు చేపట్టడం, వీధి దీపాలు ఏర్పాటు చేయడం మినహా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు కనిపించడం లేదని చెబుతున్నారు.మరోవైపు కోహీర్ మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సుమారు ఐదు నెలలుగా ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. దీంతో చిన్నారులు, వృద్ధులు రోడ్లపైకి రావాలంటే భయపడుతున్న పరిస్థితి ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత ప్రజలు మెరుగైన మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశించారు. అయితే పనులు ముందుకు సాగకపోవడంతో పాలకవర్గం, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వార్డుల వారీగా అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఎల్లూరి శ్రీనివాస్ సేవలు ఎనలేనివి

టి.ఎన్.జి.ఓస్ యూనియన్ కేంద్ర ప్రధాన కార్యదర్శి

డా. ఎస్.ఎం. హుస్సేని ముజీబ్

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 01 :
హైదరాబాద్ గృహకల్పలోని గెజిటెడ్ యూనియన్ భవన్‌లో టి.ఎన్.జి.ఓస్ యూనియన్ హైదరాబాద్ అధ్యక్షులు ఎల్లూరి శ్రీనివాస్ జన్మదిన వేడుకలను యూనియన్ నాయకులు, ఉద్యోగులు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టి.ఎన్.జి.ఓస్ యూనియన్ కేంద్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం. హుస్సేని ముజీబ్, ఎల్లూరి శ్రీనివాస్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ పూలదండ, పుష్పగుచ్ఛంతో సత్కరించి స్వీట్లు తిని పించారు. డా. ఎస్.ఎం. హుస్సేని ముజీబ్ మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమం, టి.ఎన్.జి.ఓస్ యూనియన్ బలోపేతం కోసం ఎల్లూరి శ్రీనివాస్ చేస్తున్న సేవలను అభినందించారు. ఉద్యోగుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో, హక్కుల పరిరక్షణలో ఆయన ముందుంటారని తెలిపారు. సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించి, ఉద్యోగులకు రావాల్సిన కరువు భత్యం, వేతన సవరణ అంశాల్లో కీలకంగా కృషి చేశారని కొనియాడారు. భవిష్యత్తులోనూ ఉద్యోగుల సంక్షేమం కోసం మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ, ఎల్లూరి శ్రీనివాస్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, నిండు నూరేళ్ల ఆయుష్షు కలగాలని డా. ఎస్.ఎం. హుస్సేని ముజీబ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓస్ యూనియన్ సహాధ్యక్షులు సత్యనారాయణగౌడ్, వెంకటేష్, హైదరాబాద్ నగర అధ్యక్షులు శ్రీకాంత్, నగర కార్యదర్శి కురాడి శ్రీనివాస్, సహాధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, ప్రచార కార్యదర్శి వైదిక్ శాస్త్ర, కార్యవర్గ సభ్యులు ముకీద్ ఖురేషి, సహాయ ప్రచార కార్యదర్శి వహీద్, విజయ్, రోహిత్, కృష్ణ, పరమేష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు, ఉద్యోగులతో కలిసి ఎల్లూరి శ్రీనివాస్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులుగా బీసీలకు అవకాశం కల్పించాలి

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి లేఖ రాసిన

బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:

త్వరలో జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ఇద్దరినీ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించి బీసీలను మోసం చేసిందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులను పునః పరిశీలించి బీసీలకు అవకాశం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ గారికి లేఖ రాసినట్లు లింగం గౌడ్ తెలిపారు. 60 శాతం పైగా పట్టబద్రులు బీసీలకు చెందిన వారేనని నాలుగు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి రెండు టికెట్లు ఎలా కేటాయిస్తారని కాంగ్రెస్ పార్టీ పున: పరిశీలన చేసి ప్రకటించిన అభ్యర్థులను మార్చి కాంగ్రెస్ పార్టీలో ఎప్పటి నుంచో పనిచేస్తున్నటువంటి బీసీలకు అవకాశం కల్పించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని తెలియజేస్తున్నాం.

సామాజిక సమతుల్యానికి కాంగ్రెస్ ప్రాధాన్యం

- **రేవంత్ సీఎం అయ్యాక అన్ని వర్గాలకూ న్యాయం**
- **రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు కష్టపడి గెలవాలి**
- **కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటి చైర్మన్, ఎంపీ మల్లు రవి**

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 1
కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాలకు సముచిత ప్రాధాన్యత ఇస్తూ సామాజిక సమతుల్యతను పాటిస్తోందని ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎమ్మెల్సీ, రాజ్యసభ పదవుల్లో వివిధ వర్గాలకు అవకాశాలు కల్పించారని తెలిపారు. ఎమ్మెల్యే కోటాలో తొలిసారి రెండు ఎమ్మెల్సీ స్థానాలను మహేష్‌కుమార్ గౌడ్, బాల్మూర్ వెంకట్‌కు కేటాయించారని చెప్పారు. రెండోసారి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల్లో ఎస్సీ సామాజికవర్గానికి చెందిన అద్దంకి దయాకర్, ఎస్టీ వర్గానికి చెందిన శంకర్‌నాయక్, బీసీ వర్గానికి చెందిన విజయశాంతికి అవకాశం కల్పించారని పేర్కొన్నారు. రెండు విడతల్లోనూ రెడ్డి సామాజికవర్గానికి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వలేదని తెలిపారు.
గవర్నర్ కోటాలో ఖాళీ అయిన రెండు స్థానాల్లో ఒకదాన్ని మైనారిటీ నేత అజారుద్దీన్‌కు, మరొకదాన్ని తెలంగాణ ఉద్యమ నేత కోదండరాంకు ఇచ్చారని మల్లు రవి తెలిపారు. అనిల్‌కుమార్ యాదవ్‌కు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించారని చెప్పారు. యువతకు అవకాశాలు కల్పించడంలో భాగంగానే బాల్మూర్ వెంకట్, అనిల్‌కుమార్ యాదవ్‌లకు పదవులు ఇచ్చారని పేర్కొన్నారు.
ప్రస్తుతం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జెన్-జీకి చెందిన సామ రామ్మోహన్‌రెడ్డి, సర్వోత్తమ్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిందన్నారు. ఈ ఇద్దరు అభ్యర్థులు కష్టపడి విజయం సాధించాల్సి ఉందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయాన్ని ప్రధాన భూమికగా తీసుకుని అన్ని వర్గాలకు అవకాశాలు కల్పిస్తోందన్నారు. బీసీలకు ఎలాంటి పోటీ లేకుండా ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మల్లు రవి అన్నారు. బీసీలు, వెలమలు, మైనారిటీలు, మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికే అవకాశాలు కల్పించామని, ప్రస్తుతం రెడ్డి సామాజికవర్గానికి కూడా అవకాశం ఇచ్చామని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు, గ్రాడ్యుయేట్లు పార్టీ అభ్యర్థులను పెద్దఎత్తున గెలిపించాలని ఆయన కోరారు.

వృద్ధుల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కిరణ్మయి

రంగారెడ్డి జిల్లా వెలుతురు అక్టోబర్ 01:
అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కిరణ్మయి ముఖ్య అతిథిగా హాజరై వృద్ధుల సంక్షేమం, హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. జిల్లాలోని 21 గ్రామీణ మండలాల నుంచి సుమారు 250 మంది వృద్ధ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి వృద్ధ మహిళలకు వైద్య పరీక్షలు చేపట్టారు. బీపీ, షుగర్, థైరాయిడ్, లివర్, కిడ్నీ తదితర ఆరోగ్య అంశాలకు సంబంధించి వివిధ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ, వృద్ధుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు తల్లిదండ్రులు మరియు వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం ఎంతో ప్రాధాన్యత కలిగిందని తెలిపారు. తల్లిదండ్రులు, వృద్ధులను సంరక్షించడం పిల్లల ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. వృద్ధులు నిర్లక్ష్యం, వేధింపులకు గురైన సందర్భంలో చట్టపరమైన పరిష్కారాలను పొందవచ్చని తెలిపారు. వృద్ధులు తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్యాలయం, మండల అభివృద్ధి అధికారి కార్యాలయం, మండల రెవెన్యూ అధికారి కార్యాలయం, మండల మహిళా సమాఖ్య లేదా జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చని అదనపు కలెక్టర్ సూచించారు. అలాగే, తమ పేరుపై ఉన్న ఆస్తులను తొందరపడి ఇతరుల పేర్లపై బదలాయించవద్దని, ఆస్తుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పిడి డీఆర్‌డీఏ శ్రీమతి శ్రీలత మాట్లాడుతూ, అర్హులైన వృద్ధులకు ప్రభుత్వం ద్వారా ప్రతి నెలా సామాజిక భద్రతా పింఛన్లు అందుతున్నాయని తెలిపారు. నూతన పింఛన్ల కోసం అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించామని, నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారికి పింఛన్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. కార్యక్రమంలో రాజుఞా నుంచి పద్మ, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు శ్రీమతి అశ్విని, సునీత, ప్రేమలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో అదనపు డీఆర్‌డీఓ శ్రీ జోజప్ప హాజరైన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్ఐఆర్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

- **ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలి**
- **రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 01:
ఎస్ఐఆర్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం ఎస్ఐఆర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈఓ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను నోటీసులు స్వీకరించేందుకు లేదా అవసరమైన పత్రాలు సమర్పించేందుకు కార్యాలయాలకు పిలవరాదని స్పష్టం చేశారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు. సాధారణంగా ఓటర్లను విచారణ కోసం కార్యాలయాలకు పిలవకుండా చర్యలు తీసుకోవాలని, తప్పనిసరి పరిస్థితుల్లో విచారణ నిర్వహించాల్సి వస్తే ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని ఆదేశించారు. కొత్త ఓటరు నమోదుకు ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని సీఈఓ సూచించారు. ఈఆర్ఓ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఫారం-6, ఫారం-7కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ప్రదర్శించాలని తెలిపారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ఫారం-6, పెండింగ్ నోటీసులు, ఫారం-7, ఫారం-8కు సంబంధించిన వివరాలను అన్ని స్థాయిల్లోని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును కూడా భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని సీఈఓ తెలిపారు. 31-10-2023 నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, సంబంధిత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి చెందిన అర్హులైన వ్యక్తులు రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరుగా నమోదు చేసుకోవచ్చని వివరించారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన వారు కూడా ప్రస్తుత నమోదు ప్రక్రియలో మరోసారి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదుకు సమర్పించే మార్కుల మెమో జిరాక్స్ ప్రతిని గెజిటెడ్ అధికారి ద్వారా ధృవీకరించి సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నోటీసుల జారీ, విచారణ, దరఖాస్తుల పరిష్కారం తదితర ప్రతి దశను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. బీఎల్ఓలు ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం కీలకం

కందుకూరు మండలం వెలుతురు అక్టోబర్ 01:
స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా "ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్" కార్యక్రమాన్ని గురువారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం గుమ్మనవెల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కే.కిరణ్మయి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, కృష్ణారెడ్డితో పాటు జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది, గ్రామస్థులతో కలిసి శ్రమదానం నిర్వహించి గ్రామంలోని పరిసరాలను శుభ్రపరిచారు. పరిశుభ్రత పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు. ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించేందుకు సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయడంతో పాటు సిగ్నేచర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనే సందేశాన్ని ప్రజలకు అందించారు. "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత కల్పించారు. మొక్కల సంరక్షణ బాధ్యతను ప్రజలు తీసుకోవాలని అధికారులు సూచించారు. అలాగే నాలుగు రకాల వ్యర్థాల వేర్పాటుపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. వ్యర్థాలను మూలంలోనే వేరు చేసి, సరైన విధంగా నిర్వహించడం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు చురుకుగా పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాలకు తమ సహకారాన్ని అందించారు. పరిశుభ్రమైన, పచ్చదనం నిండిన, ఆరోగ్యకరమైన గ్రామాల నిర్మాణానికి ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలని అధికారులు పిలుపునిచ్చారు.

నేడు మాంసం, గోమాంసం విక్రయశాలలు మూసివేత

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 01
మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసీ) పరిధిలోని గొర్రెలు, మేకలు, పశువు ల వధశాలలతో పాటు మాంసం, గోమాంసం విక్ర యశాలలను మూసివేయాలని జిహెచ్ఎంసీ ఆదే శాలు జారీ చేసింది. మహాత్మా గాంధీ జయంతి ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని స్టాండింగ్ కమిటీ తీర్మానం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు నోటీసులో పేర్కొన్నారు. మూసివేత ఆదేశాల అమ లులో మున్సిపల్ అధికారులకు సహకరించాలని జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ హైదరాబాద్ పోలీస్ కమిషనర్లను కోరారు.

విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్

హైదరాబాద్ - విజయవాడ హైవే పై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో సొంతూళ్లకు క్యూ కట్టారు. దీనికి తోడు రోడ్డు పనులు జరుగుతుండటంతో రద్దీ పెరిగింది. విజయవాడ వైపు.. చౌటుప్పల్ నుంచి ఎల్లంబావి వరకు 5 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

అక్టోబర్ 3న రీచ్ 2026 సదస్సు

- **ఉన్నత విద్య, పరిశోధన, ఆవిష్కరణ రంగాల్లో తెలంగాణను మరింత బలోపేతం చేయడమే లక్ష్యం**
- **తెలంగాణ ఉన్నత విద్యామండలి**

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:
తెలంగాణ ఉన్నత విద్యామండలి రీసెర్చ్, ఎడ్యుకేషన్ అండ్ అడ్వాన్స్‌మెంట్ కాన్‌క్లేవ్ (రీచ్) 2026 సదస్సు అక్టోబర్ 3, 2026న హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ లో నిర్వహించనున్నారు. తెలంగాణలోని ఉన్నత విద్య, పరిశోధన, ఆవిష్కరణ రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ శాఖలు, ఇతర కీలక సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారు. దక్కన్ ప్రాంతపు గొప్ప చారిత్రక, సాంస్కృతిక వారసత్వంతో పాటు హైదరాబాద్ నేడు సాంకేతికత, లైఫ్ సైన్సెస్, ఫార్మాస్యూటికల్స్, ఏరోస్పేస్, రక్షణ, విద్య, ఆవిష్కరణ రంగాల్లో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కేంద్రంగా అభివృద్ధి చెందింది. ఈ అనుసంధాన స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్లేలా రీచ్ 2026ను ఒక నిరంతర వేదికగా రూపొందిస్తున్నారు. తెలంగాణలోని ఉన్నత విద్య, పరిశోధనా సంస్థల సామర్థ్యాలను పరిశ్రమ, పరిశోధన, ప్రభుత్వ అవసరాలతో అనుసంధానం చేయడం ద్వారా కొత్త భాగస్వామ్యాలకు మార్గం సుగమం చేయడం రీచ్ ప్రధాన ఉద్దేశం.
రీచ్ 2026 ద్వారా పాల్గొనే సంస్థలకు తమ విద్యా, పరిశోధన, ఆవిష్కరణ, సామర్థ్య నిర్మాణ బలాలను ప్రదర్శించడంతో పాటు, భాగస్వామ్య అవకాశాలను గుర్తించడం, నైపుణ్యం మరియు వనరులను పరస్పరం పంచుకోవడం, ఉమ్మడి కార్యక్రమాలను రూపొందించడం వంటి అవకాశాలు లభిస్తాయి. ముఖ్యంగా విద్యాసంస్థలు--పరిశ్రమల మధ్య అనుసంధానం, సంయుక్త పరిశోధన, ప్రతిభాభివృద్ధి, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, పారిశ్రామికవేత్తల అభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.
రీచ్ 2026లో మూడు ప్రధాన అంశాలపై చర్చలు జరగనున్నాయి. మొదటి అంశం **Transforming Higher Education for Global Competitiveness and Telangana Rising** 047". ఇందులో విశ్వవిద్యాలయాలు పాల్గొని విద్యా ప్రమాణాల మెరుగుదల, అంతర్జాతీయ ప్రమాణాలతో అనుసంధానం, సౌకర్యవంతమైన మరియు పరిశోధన ఆధారిత పాఠ్యప్రణాళికలు, తెలంగాణ అభివృద్ధిలో ఉన్నత విద్య పాత్ర వంటి అంశాలపై చర్చించనున్నారు.
రెండవ అంశం **Advancing Research Excellence, Collaboration and Innovation for Viksit Bharat**μμ. ఇందులో జాతీయ పరిశోధనా ప్రయోగశాలలు, పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాల మధ్య మరింత సమన్వయం ద్వారా పరిశోధనా నాణ్యత, సహకార పరిశోధన, ఆవిష్కరణలను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశాలపై చర్చ జరుగుతుంది.
మూడవ అంశం **From Research to Enterprise: Building an Innovation and Entrepreneurship Ecosystem**μμ. ఇందులో పరిశ్రమలు, వ్యాపార సంస్థలు మరియు ఇతర సంబంధిత వర్గాలు పాల్గొని పరిశోధన ఫలితాలను పరిశ్రమలు, స్టార్టప్‌లు, ఇంక్యుబేషన్, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, పారిశ్రామికవేత్తల అభివృద్ధి ద్వారా ఆర్థిక విలువగా మార్చే మార్గాలపై చర్చించనున్నారు.
=జూాజఎ 2026ను ఒకసారి నిర్వహించే కార్యక్రమంగా కాకుండా, నిరంతర భాగస్వామ్యాలు, సంస్థల మధ్య నెట్‌వర్కింగ్ మరియు ఉమ్మడి కార్యక్రమాలకు వేదికగా కొనసాగే విధంగా రూపొందిస్తున్నారు. సదస్సు నుంచి వెలువడే ఫలితాలు లి"జశీఅంశీశ్రీఱస్త్రవస =జూాజఎ హాతీశ్వస్త్రఱఎ =వజూశీతీ"లిలో పొందుపరచబడతాయి. ఈ నివేదికను విధాన రూపకల్పన, సంస్థల మధ్య అనుసంధానం, ఉమ్మడి ప్రాజెక్టుల అభివృద్ధి, పరిశోధన--ఆవిష్కరణ భాగస్వామ్యాల సమీక్షకు ౧+జఎజు వినియోగించనుంది.

అక్రమ భవనాలకు ఆల్విన్ కాలనీ 'అండ'!

- టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసన్నల్లోనే అక్రమ భవనాల జాతర
- హైదర్‌నగర్, రామ్‌నరేష్ నగర్‌లలో యథేచ్ఛగా నిర్మాణాలు
- సెట్‌బ్యాక్స్ లేకుండానే అంతస్తులపై అంతస్తులు
- కళ్లెదుటే అక్రమాలు.. పట్టించుకోని టౌన్‌ప్లానింగ్ సిబ్బంది
- అధికారుల అండపై స్థానికుల ఆరోపణలు..
- ఉన్నతాధికారుల చర్యలకు డిమాండ్

నిబంధనలకు పాతాళం.. అక్రమాలకు ఆకాశమే హద్దు!



కూకట్ పల్లి, అక్టోబర్ 01 వెలుతురు : ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టింది. అధికారుల అవినీతి దాహానికి చట్టాలు, నిబంధనలు బలైపోతున్నాయి. అక్రమ భవన నిర్మాణదారులతో కుమ్మక్కై, రూల్స్‌ను గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా నిర్మాణాలకు క్లియరెన్స్ ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారు. ముఖ్యంగా హైదర్ నగర్, రామ్ నరేష్ నగర్ ప్రాంతాల్లో నిబంధనలను తుంగలో తొక్కి నిర్మిస్తున్న అక్రమ భవనాలకు కొదవే లేకుండా పోయింది. హైదర్ నగర్, రామ్ నరేష్ నగర్ పరిసర ప్రాంతాల్లో ఎటు చూసినా నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తులే దర్శనమిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ రూల్స్ ప్రకారం వదలాల్సిన కనీస స్థలం (సెట్ బ్యాక్స్) ఏమాత్రం వదలకుండా, అంగుళం జాగ కూడా విడిచిపెట్టకుండా రోడ్లను ఆక్రమించి మరీ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతి నిల్.. దర్జాగా నాలుగు, ఐదు అంతస్తులు నిర్మిస్తున్నారు. ఇంత బాహాటంగా అదనపు అంతస్తులతో అక్రమాలు జరుగుతున్నా, ఆల్విన్ కాలనీ టౌన్ ప్లానింగ్ అధికారులకు కనీసం చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం విస్మయం కలిగిస్తోంది.

అధికారుల సహకారం లేకుండానే సాధ్యమా?

ఈ ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఈ అక్రమ భవనాల వెనుక ఆల్విన్ కాలనీ టౌన్ ప్లానింగ్ అధికారుల హస్తం స్పష్టంగా కనిపిస్తోంది. భవన నిర్మాణదారులు ఇచ్చే భారీ 'నజరానాల' (ముడుపుల) మత్తులో అధికారులు జోగుతున్నారని, అందుకే అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ కళ్లు మూసుకుంటున్నారని బహిరంగంగానే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల తెరవెనుక సహకారం, అండదండలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇన్ని భారీ నిర్మాణాలు ఎలా వెలుస్తాయని స్థానిక ప్రజలు అధికారులను నిలదీస్తున్నారు.

సస్పెన్షన్ వేటు పడాల్సిందే!

ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని హైదర్ నగర్, రామ్ నరేష్ నగర్‌లలో ఇష్టారాజ్యంగా సాగుతున్న ఈ అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు తక్షణమే కొరడా ఝుళిపించాలి. ఎటువంటి సెట్ బ్యాక్స్ లేకుండా, అదనపు అంతస్తులతో నిర్మిస్తున్న అక్రమ భవనాల పనులను వెంటనే నిలిపివేసి, సీజ్ చేయాలి. కాసులకు కక్కుర్తి పడి అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్న ఆల్విన్ కాలనీ టౌన్ ప్లానింగ్ అధికారులపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే సస్పెండ్ చేయాలి. ఒకవేళ పైస్థాయి అధికారులు కూడా ఇలాగే చోద్యం చూస్తూ కూర్చుంటే.. అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారుల బాగోతాన్ని ఏసీబీ దృష్టికి, అలాగే ఉన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్తామని స్థానికులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.

ఏలూరి శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01: అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, సెక్రటరీ జనరల్ అంకితభావం కలిగిన నాయకుడు ఏలూరి శ్రీనివాస రావుకి జన్మదినోత్సవ శుభాకాం క్షలు నిరంతరం ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా శ్రమిస్తూ, ప్రతి ఒక్కరికీ అండగా నిలిచే మీ నాయకత్వంలో నడవటం మాకెంతో గర్వకారణం. మీ ఆశయాలు, కృషి సమాజానికి మరియు ఉద్యోగ వర్గానికి ఎంతో మేలు చేకూరుస్తున్నాయి. మీరు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, నవ్వుతూ ఉంటూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తు న్నాను! ఏలూరు శ్రీనివాస్ అన్న గారి పుట్టినరోజు ని ఘనంగా నిర్వహించుకున్న టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎంబి . కృష్ణ యాదవ్. కార్యదర్శి ఎంఐ ఖాదర్. మాజీ జనరల్ సెక్రెటరీ ఏ సత్యనారాయణ పటేల్. కేంద్ర సంఘ నాయకులు సహదేవ్. డాక్టర్ వెంకటేశ్వర్లు. డాక్టర్ రామారావు. వినోద్ కుమార్. వెంకటయ్య శ్రీరామ్. శ్రీని లక్ష్మణ్ గౌడ్. విజయ్. వెంకటరమణ. శౌకత్ హుస్సేన్ జిల్లా రెడ్డి. శిరీష రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

'సముద్రం చూస్తే సీఎం.. మళ్లీ చూస్తే ప్రధాని?'

చెన్నై, అక్టోబర్ 01 వెలుతురు : తమిళనాడు సర్కారు రూ. 1,200 కోట్ల భారీ వ్యయంతో చెన్నైలో నిర్మించ తలపెట్టిన నూతన సచివాలయ ప్రతిపాదనపై డీఎంకే ఎంపీ కనిమొళి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం విజయ్ కలల ప్రాజెక్టుగా భావిస్తున్న ఈ కొత్త అసంబ్లీ, సచి వాలయ భవన నిర్మాణంపై ఆమె వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన ఆస్థాన జ్యోతిష్యుడు రికీ రాధన్ పండిట్ వెట్రివేల్ ఇచ్చిన విచిత్రమైన సలహాల మేరకే సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారని.. సముద్రా నికి ఎదురుగా ఉండే ఆఫీసులో కూర్చుని ఆయన దేశానికి ప్రధాని కావాలని ఆశపడుతున్నారని ఎద్దేవా చేశారు. చెన్నైలో జరిగిన ఓ పార్టీ కార్యక్రమంలో ఎంపీ కనిమొళి మాట్లాడుతూ.. సీఎం విజయ్‌పై విమర్శల వర్షం కురిపించారు. "ఆ జ్యోతిష్యుడు ఆయనకు ఏమని నూరిపోశాడో నాకు తెలియదు కానీ సముద్రం కనిపించేలా కొత్త సచివాలయం కడితే ప్రధాని అయిపోవచ్చని చెప్పినట్లున్నారు. సముద్రం వైపు చూస్తు కూర్చోవడం వల్ల ముందే ముఖ్యమంత్రి అయ్యారని, ఇప్పుడు మళ్లీ సముద్రం వైపు చూస్తే ప్రధాని కావచ్చని భావిస్తున్నారు. ఈ లెక్కన ఆ జ్యోతిష్యుడు రేపు హిమాలయాలను చూపిస్తే.. మన సీఎం గారు ఏకంగా అమెరికా అధ్యక్షుడు కావాలని ఆశపడినా ఆశ్చర్యం లేదు" అని నవ్వుతూ సెటైర్లు వేశారు.

అంగన్ వాడీలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నాం

- పోషణతోపాటు ఆరోగ్యం, ప్రీస్కూల్, డిజిటల్ విద్యను అందిస్తున్నాం
- 9 కోట్ల మంది పిల్లలకు అందిస్తున్న సేవలను డిజిటల్ ట్రాక్ చేస్తున్నాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి
- మోదీ 25 ఏళ్ల ప్రజా పాలన నేపథ్యంలో అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి
- తీగలగుట్టపల్లిలో రూ.65.30 లక్షలతో సీసీ రోడ్, డ్రెయిన్ పైప్ లైన్ పనులకు బండి శంకుస్థాపన

కరీంనగర్, వెలుతురు అక్టోబర్ 01: అంగన్‌వాడీ కేవలం పిల్లలకు భోజనం పెట్టే కేంద్రాలకే పరిమితం చేయకుండా పోషణతో పాటు ఆరోగ్యం, ప్రీ-స్కూల్ విద్య, డిజిటల్ మానిటరింగ్ అద్భుత సౌకర్యాలను కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అందిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా 2 లక్షల అంగన్‌వాడీలను 'సాక్షమ్ అంగన్‌వాడీ'లుగా ఆధునికీకరించే కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. మోదీ 12 ఏళ్లలో అంగన్‌వాడీలు, చిన్నారుల పోషణ, గర్భిణీలు--బాలింతల పోషకాహారం కోసం ఏకంగా 1 లక్షా 77 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులను ఖర్చు చేసినట్లు వివరించారు. .గుజరాత్ సీఎంగా మొదలు ప్రధాని వరకు నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా పాలనా సుధీర్ఘ ప్రయాణాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో "సేవా సంకల్ప్ అభియాన్ -- జన్ సేవా హీ ప్రభు సేవా" పేరిట దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా గురువారం రోజున కరీంనగర్ లోని తీగలగుట్టపల్లిలో బీజేపీ జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో "అంగన్ మిలన్ సేవా" పేరుతో కార్యక్రమం నిర్వహించింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు నిర్మలారెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంగన్ వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం పదార్థాలను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్ ను సందర్శించారు. అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు, కార్యకర్తలు పిల్లలకు అందిస్తున్న సేవలను కొనియాడుతూ వారిని ఘనంగా సన్మానించారు. స్థానిక పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన మధ్యాహ్న భోజన షెడ్డును పరిశీలించారు. ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. అంగన్‌వాడీ వ్యవస్థను కేవలం "పిల్లలకు ఆహారం ఇచ్చే కేంద్రం"గానే కాకుండా పోషణ ం ఆరోగ్యం ం ప్రీ-స్కూల్ విద్య ం డిజిటల్ మానిటరింగ్ కలిసిన అద్భుత వ్యవస్థగా మార్చే దిశగా ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. అందులో భాగంగా గత 12 ఏళ్లలో అంగన్‌వాడీలు, చిన్నారుల పోషణ, గర్భిణీలు--బాలింతల పోషకాహారం కోసం దాదాపు 1 లక్షా 77 వేల కోట్లకు పైగా నిధులను ఖర్చు చేసింది. ఇంకా ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ప్రస్తుతం 2 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలను దశలవారీగా సాక్ష్యం అంగన్ వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేసి వైఫై, ఎల్‌ఈడీ స్క్రీన్లు, ఆర్వో ప్లాంట్లు, స్మార్ట్ లెర్నింగ్ వంటి సదుపాయాలను కల్పించే ప్రక్రియ కొనసాగుతోంది. 2021లో ప్రారంభమైన పోషణ్ ట్రాకర్ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలు, కార్యకర్తలు, పిల్లల ఎదుగుదల, హాట్ కుక్డ్ మీల్స్ వంటి సేవలను డిజిటల్‌గా ట్రాక్ చేస్తున్నారు. 2025 నాటికి 14 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలు, 9 కోట్లకు పైగా లబ్ధిదారులు పోషణ్ ట్రాకర్ లో నమోదయ్యారు. సుమారు 8 కోట్ల మంది పిల్లల ఎదుగుదలను నెలవారీగా పోషణ్ ట్రాకర్ ద్వారా పర్యవేక్షిస్తున్నాం. గత ఐదేళ్లలో (2021--26) ఉపాధి హామీ పథకం(జీ రామ్ జీ) ద్వారా 50 వేల అంగన్‌వాడీ భవనాల నిర్మాణం కొనసాగుతోంది. ఒక్కో కేంద్రానికి వీ+బీ=జు+గా నుంచి 8 లక్షలు, 15వ ఆర్థిక సంఘం/ఇతర నిధుల నుంచి 2 లక్షలు, మహిళా--శిశు అభివృద్ధి శాఖ నుంచి 2 లక్షలు కలిపి మొత్తం 12 లక్షల రూపాయల వరకు ఈ అంగన్ వాడీ భవనాల నిర్మాణం కోసం కేంద్రం ఖర్చు చేస్తోంది. 2 లక్షల అంగన్‌వాడీలను 'సాక్షమ్ అంగన్‌వాడీ'లుగా ఆధునికీకరించే కార్యక్రమం చేపట్టింది. గతేడాది(2025-26)లోనే సాక్ష్యం అంగన్ వాడీ, పోషణ్ 2.0 అమలు కోసం రూ. 21 వేల 960 కోట్ల బడ్జెట్ ను కేటాయించింది. ఇంకా చెప్పాలంటే.... "మోదీ ప్రభుత్వం అంగన్‌వాడీని కేవలం పిల్లలకు భోజనం పెట్టే కేంద్రంగా చూడటంలేదు. పోషణతో పాటు ఆరోగ్యం, ప్రీ-స్కూల్ విద్య, డిజిటల్ మానిటరింగ్ సౌకర్యాలను అందిస్తోంది. ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలను అమలు చేస్తున్న నరేంద్రమోదీ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉంటూ ప్రజా సేవలో కొనసాగేలా ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరుతున్నా.

అభివృద్ధి పనులకు శ్రీకారం...

అంతకుముందు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావుతో కలిసి తీగలగుట్టపల్లి 2వ డివిజన్ లోని చంద్రపురి కాలనీ ప్రాంతంలో రూ. 65.30 లక్షల యూఐడీఎఫ్ నిధుల అంచనా వ్యయంతో చేపట్టనున్న డ్రైన్ పైప్ లైన్ ఉ సి.సి. రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ఎంపీపీఎస్, జిల్లా పరిషత్ పాఠశాలలో రూ. 1.05 కోట్ల నిధుల అంచనా వ్యయంతో చేపట్టిన మౌలిక వసతుల కల్పన నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

మైనర్లను ఆన్లైన్ దోపిడీ నుంచి

రక్షించేందుకు మరింత బాధ్యత అవసరం

-స్కోప్ అధ్యక్షులు డా. బండి సాయన్న

హైదరాబాద్, తెలంగాణ 01 అక్టోబర్ 2026: స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్), పిల్లల రక్షణకు సంబంధించి సుప్రీంకోర్టు తీసుకున్న తాజా చర్యను స్వాగతించింది. సామాజిక మాధ్యమ వేదికలు, ఇతర డిజిటల్ మధ్యవర్తులు మైనర్లకు సంబంధించిన భారతీయ చట్టాలను తప్పనిసరిగా పాటించేలా చట్టబద్ధమైన రక్షణ చర్యలను ప్రవేశపెట్టే అవకాశాన్ని పరిశీలించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ముఖ్యంగా, 18 సంవత్సరాల చట్టబద్ధ వయస్సు కంటే తక్కువ ఉన్న మైనర్లు ఇటువంటి డిజిటల్ వేదికలతో స్వతంత్రంగా ఒప్పందాలు చేసుకునే అంశాన్ని కూడా పరిశీలించాలని కోర్టు సూచించింది. తెలంగాణలోని జనగామ, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో బాలల రక్షణ కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న స్కోప్ సంస్థ, ఈ పరిణామం డిజిటల్ ప్రపంచంలో పిల్లల భద్రతను మరింత బలోపేతం చేయాల్సిన అత్యవసర అవసరాన్ని స్పష్టంగా తెలియజేస్తోందని పేర్కొంది. పిల్లలు సామాజిక మాధ్యమాలు, ఇతర డిజిటల్ వేదికలను ఎక్కువగా వినియోగిస్తున్న నేపథ్యంలో, ఆన్లైన్ లైంగిక దోపిడీ, గ్రూమింగ్, సైబర్ వేధింపులు, సెక్స్టార్షన్, బాలల అక్రమ రవాణా వంటి ప్రమాదాలపై ఆందోళనలు పెరుగుతున్నాయని స్కోప్ సంస్థ తెలిపింది. ఆన్లైన్లో ప్రారంభమయ్యే ప్రమాదాలు కేవలం డిజిటల్ ప్రపంచానికే పరిమితం కాకుండా, వాస్తవ జీవితంలో పిల్లలను మోసం, మానిప్యులేషన్, లైంగిక వేధింపులు, దోపిడీ వంటి పరిస్థితులకు గురిచేసే అవకాశం ఉందని స్కోప్ స్పష్టం చేసింది. స్కోప్ సంస్థ అధ్యక్షులు డా. బండి సాయన్న మాట్లాడుతూ: "నేటి పిల్లలు తమ జీవితంలో గణనీయమైన సమయాన్ని ఆన్లైన్లో గడుపుతున్నారు. అయితే, ఆన్లైన్ ప్రపంచంలో దాగి ఉన్న ప్రమాదాలను పూర్తిగా అర్థం చేసుకునే వయస్సు, అవగాహన వారికి ఎల్లప్పుడూ ఉండకపోవచ్చు. సామాజిక మాధ్యమాలను అధికంగా మరియు తగిన పర్యవేక్షణ లేకుండా వినియోగించడం వల్ల పిల్లలు గ్రూమింగ్, లైంగిక వేధింపులు, ఇతర రకాల దోపిడీలకు గురయ్యే ప్రమాదం ఉంది. ఈ ప్రమాదాలు కేవలం తెరపైనే ఆగిపోవు. పిల్లలను లక్ష్యంగా చేసుకుని మోసం చేయడం, ప్రభావితం చేయడం, చివరకు లైంగిక దోపిడీ మరియు అక్రమ రవాణాకు సంబంధించిన పరిస్థితుల్లోకి నెట్టే అవకాశం ఉంది. ప్రతి బాలుడు సురక్షితంగా, రక్షితంగా ఉండేలా డిజిటల్ వేదికలపై మరింత పటిష్టమైన రక్షణ చర్యలు, జవాబుదారీతనం అత్యవ సరం."మైనర్లు డిజిటల్ వేది కలపై స్వతంత్రంగా ఖాతాలను సృష్టించి నిర్వహించడంపై, ముఖ్యంగా ఒప్పందాలు చేసుకునే చట్టబద్ధ సామర్థ్యానికి సంబంధించిన వయోపరి మితుల నేపథ్యంలో ఆందోళనలను వ్యక్తం చేస్తూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ (జె ఆర్ సి అలయన్స్) దాఖలు చేసిన పిటిషన్ను సుప్రీంకోర్టు పరిశీలించింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం కూడా పరిశీలన చేపడతామని కోర్టుకు తెలియజేసింది. ప్రతిపాదిత చట్టబద్ధమైన వ్యవస్థ అమల్లోకి వస్తే, డిజిటల్ వేదికల జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడంతో పాటు, భారతీయ చట్టాల ప్రకారం పిల్లల హక్కులు, భద్రతకు తగిన రక్షణ కల్పించేందుకు ఇది ఒక ముఖ్యమైన అవకాశంగా మారవచ్చని స్కోప్ సంస్థ పేర్కొంది. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి) దేశవ్యాప్తంగా బాలల రక్షణ కోసం పనిచేస్తున్న సంస్థల విస్తృత నెట్వర్క్. ఇది 782 జిల్లాల్లో సమాజాలు, ప్రభుత్వ శాఖలు, చట్ట అమలు సంస్థల సహకారంతో పనిచేస్తోంది. బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, లైంగిక దోపిడీతో పాటు వేగంగా మారుతున్న డిజిటల్ వాతావరణం నుంచి ఉత్పన్నమవుతున్న కొత్త రకాల ప్రమాదాల నుంచి పిల్లలను రక్షించేందుకు జె ఆర్ సి, దాని భాగస్వామ్య సంస్థలు కృషి చేస్తున్నాయి. పిల్లలలో డిజిటల్ అవగాహన పెంపొందించడం, ఆన్లైన్ దోపిడీని నివారించడం, ప్రతి బాలుడికి సురక్షితమైన వాతావరణాన్ని నిర్మించడం కోసం ప్రభుత్వ అధికారులు, బాలల రక్షణ సంస్థలు, పౌర సమాజ సంస్థలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు స్థానిక సమాజాలతో కలిసి పనిచేయడానికి స్కోప్ తన నిబద్ధతను పునరుద్ఘాటించింది.

నిషేధిత జాబితాలో 2.010 ఎకరాల భూమి

- అల్లాడుతున్న పేద కుటుంబం అన్యాయంగా నిషేధిత జాబితాలో పెట్టిన స్థానిక అధికారులు
- ఏళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన ప్రయోజనం శూన్యం
- ప్రజా ప్రభుత్వంలో కూడా పేదలకు అన్యాయం

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 01: తెలంగాణ ప్రభుత్వం ఎన్ని కీలక నిర్ణయాలు తీసుకున్న సామాన్యుడికి లాభం చేకూరడం లేదు. 22ఏ నిషేధిత జాబితాల భూములను క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకంగా అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అంతేకాదు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా నిషేధిత జాబితాలో ఉన్న ప్రజల సొంత ఆస్తులను ప్రజా ప్రభుత్వం కాపాడుతుందని చెప్పారు. ఇందులో రకరకాల భూములు ఉన్నాయి. గత రెండు మూడు నెలలుగా బీ ఆర్ ఎస్, బీజేపీ పార్టీలు ఈ అంశంపై గగ్గోలు పెడుతున్న సామాన్య కుటుంబాలకు మాత్రం న్యాయం జరగడం లేదు. 22 ఏ కింద నిషేధిత జాబితాలో పడ్డ, గత ప్రభుత్వ హయాంలో వక్ఫ్, దేవాదాయ, భూదాన్ భూముల కింద వేల ఎకరాల సొంత భూములు కూడా నిషేధిత జాబితాలో పడ్డాయి. ఈ సొంత భూములను ఈ ప్రభుత్వమో, ఆనాటి గత ప్రభుత్వమో లేక అధికారులో నిషేధిత జాబితాలో చేర్చారు. ఇప్పుడు ఒకవైపు ప్రధాన రాజకీయ పార్టీలతో పాటు ప్రజలు మా భూములను మాకు అప్పగించాలని వేడుకుంటున్నప్పటికీ అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం మాత్రం రైతులకు, ప్రజలకు శాపంగా మారింది. ఇలా రకరకాల నిషేధిత జాబితాలో పడ్డ భూములతో చాలామంది రైతులు ప్రజలు తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.అలాంటి మానవీయ ఘటనలలో ఒకటి ఇప్పుడు తెరపైకి వచ్చింది. మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన ఓ వృద్ధ దంపతులకు ఉన్న 2.010 ఎకరాల భూమి కూడా ఎప్పుడో ఈ నిషేధిత జాబితాలో పడింది. సర్వే నంబర్ 520/1/1 లో ఉన్న ఈ 2 ఎకరాల భూమిని 2018లో కొందరు స్థానిక అధికారులు తప్పుగా వక్ఫ్ భూమిగా రికార్డ్ లోకి ఎక్కించారు అని బుచ్చమ్మ విలపిస్తున్నారు. ఆనాటి నుంచి అనేకసార్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా, విజ్ఞప్తులు అధికారులకు ఇచ్చిన ఆ సమస్య పరిష్కారం కావడం లేదు అని ఆ భూ యజమాని తమ్మాలి బుచ్చమ్మ ఆవేదన వెలిబుచ్చుతోంది. ఏళ్లు గడుస్తున్న తమ సమస్య పరిష్కారం కాకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి చివరకు మీడియాను ఆశ్రయించారు బుచ్చమ్మ. తన వయసు మీద పడిపోతుందని, తమ రెక్కల కష్టాన్ని కొంతమంది అధికారులు చేసిన తప్పిదం వల్ల వక్ఫ్ బోర్డు నిషేధిత జాబితాలో పడిందని కన్నీరు మున్నీరవుతున్నారు. ఇప్పటివరకు తాసిల్దార్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం, వక్ఫ్ బోర్డు, సచివాలయంలో రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీకి, ప్రజా వాణిలో ఫిర్యాదు చేసినా కానీ, అధికారుల చుట్టూ తిరిగి ప్రదక్షిణలు చేసిన ప్రయోజనం మాత్రం శూన్యమని ఆ కుటుంబం ఆవేదన వెలిబుచ్చుతోంది. ప్రభుత్వాలు, అధికారుల నిర్లక్ష్యం వల్ల తాము అనుభవించాల్సిన ఆస్తిని కోల్పోవాల్సి వస్తుందని అంటున్నారు. ఒకవైపు ప్రభుత్వ పెద్దలు మాత్రం అన్యాయంగా ఎలాంటి నిషేధిత జాబితాలో ఉన్నా, వారి విజ్ఞప్తులను కచ్చితంగా పరిగణించి వాటిని పరిష్కరిస్తామని చెబుతున్నారు. కానీ బుచ్చమ్మ లాంటి చాలామంది భూముల విషయంలో దేవుడు వరమిచ్చినా... పూజారి కనికరించడు అన్న చందంగా తమ్మాలి బుచ్చమ్మ లాంటి వారు సొంత భూములను అన్యాయంగా కోల్పోయి ఇబ్బంది పడాల్సి వస్తోంది అనే వాదన వినవస్తోంది. ఇకనైనా ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు, వక్ఫ్ బోర్డు, జిల్లా కలెక్టర్, చేగుంట మండల అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని బుచ్చమ్మ కోరుతున్నారు. లేకుంటే మాకు చావే శరణ్యమని ఆవేదన చెందుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరి.

జపాన్‌లో ఆసియా క్రీడలను వీక్షించిన తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి బృందం

-మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో జపాన్‌లో పర్యటిస్తున్న ప్రభుత్వ ప్రతినిధి బృందం

హైదరాబాద్ / జపాన్: వెలుతురు న్యూస్, అక్టోబర్ 01: జపాన్‌లోని ఐచి--నాగోయా వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడలను తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి బృందం వీక్షించింది. రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో జపాన్‌కు వెళ్లిన ఈ బృందంలో ప్రభుత్వ ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ శివసేన రెడ్డి, వీసీ అండ్ ఎండీ సోనీ బాలాదేవి ఉన్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రతినిధి బృందం ఆసియా క్రీడలను వీక్షించి, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను పరిశీలించింది. ప్రపంచ స్థాయి క్రీడా వసతులు, పోటీల నిర్వహణ విధానాలు, క్రీడాకారులకు కల్పిస్తున్న సౌకర్యాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఈ పర్యటన ద్వారా లభించింది. తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి, క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు అవసరమైన అంశాలను అధ్యయనం చేయడంలో ఈ పర్యటన దోహదపడనుంది.

కత్తిపోట్లకు లొంగని ధైర్యం!

భారత్ పైలట్ సాహసానికి నెతన్యాహు సెల్యూట్

ఆకాశంలో గాల్లో ప్రయాణిస్తున్న విమానంలో ఒక్కసారిగా పెను ప్రమాదం ముంచుకొచ్చింది. ఫ్లైదుబాయ్ విమానం ఎఫ్‌జెడ్ 1073 కాక్‌పిట్‌లోకి ప్రవేశించిన కో-పైలట్ సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. విమానం గాల్లో ఉండగానే సహ పైలట్ అకస్మాత్తుగా కెప్టెన్‌పై కత్తితో విచక్షణా రహితంగా దాడి చేశాడు. ఈ హఠాత్పరిణామంతో విమానంలో ఒక్కసారిగా భయాందోళనలు చెలరేగాయి. తీవ్ర గాయాలపాలైనప్పటికీ, ఆ భారతీయ పైలట్ చూపిన తెగువ వల్లే పెను ప్రమాదం తప్పింది. కో-పైలట్ దాడి అనంతరం విమానం ఒక్కసారిగా అదుపుతప్పింది. విమాన కంట్రోల్ రూమ్‌ను తన చేతుల్లోకి తీసుకోవడానికి ప్రయత్నించిన నిందితుడు సిస్టమ్స్‌ను ధ్వంసం చేసేందుకు యత్నించాడు. దీంతో విమానం ఒక్కసారిగా కిందకు కూలడం ప్రారంభమైంది. ఫ్లైట్ ట్రాకింగ్ డేటా ప్రకారం కేవలం 30 సెకన్ల వ్యవధిలోనే ఆ విమానం సుమారు 14,000 అడుగుల మేరకు కిందకు జారిపోయింది. కాక్‌పిట్‌లో జరిగిన ఈ మృత్యు పోరాటంతో ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడిపారు. చావును ఎదురించి తలుపు తీసిన భారతీయ పైలట్ ఈ ప్రమాదకర పరిస్థితిలోనూ భారతీయ సంతతికి చెందిన కెప్టెన్ స్మిత్ మచ్ఛర్ అసాధారణ ధైర్యం ప్రదర్శించారు. తీవ్ర రక్తస్రావమవుతున్నా వెనక్కి తగ్గకుండా పోరాడి కాక్‌పిట్ తలుపును ఎలాగోలా తెరిచారు. అప్పటికే కేకలు విని పరుగులు తీసిన ప్రయాణికులు, సిబ్బంది ఆ తలుపు తెరుచుకోవడంతో వెంటనే లోపలకి చొరబడి దుండగుడిని అడ్డుకున్నారు. విమానాన్ని కూల్చివేయాలని చూసిన నిందితుడిని ప్రయాణికులు సకాలంలో సాహసించి కట్టడి చేయడంతో పెను విపత్తు తప్పుకుంది.

నెతన్యాహు ప్రత్యేక అభినందనలు

ఈ సాహసోపేత ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్రంగా స్పందించారు. భారతీయ పైలట్ స్మిత్ మచ్ఛర్ నిజమైన హీరో అని కొనియడమే కాక, సోషల్ మీడియా వేదికగా ఆయనకు సెల్యూట్ చేశారు. విమానంలో ప్రయాణిస్తున్న ఇజ్రాయెల్ పౌరులతో పాటు మొత్తం 174 మంది ప్రాణాలను ఆయన కాపాడారని ప్రశంసించారు. తీవ్రంగా గాయపడిన కెప్టెన్ మచ్ఛర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రయాణికులు, సిబ్బంది సమయ స్ఫూర్తితోనే వందలాది ప్రాణాలు దక్కాయని ఆయన గుర్తుచేశారు. ఫ్యూయెల్ కట్ బటన్ ఎందుకు నొక్కావ్?- గట్టిగా అరిచిన పైలెట్ సౌదీ అరేబియాలో సురక్షిత ల్యాండింగ్.. అనంతరం విమానంలో ఉన్న మరో సహాయక పైలట్ల బృందం కంట్రోల్స్ చేతిలోకి తీసుకుని విమానాన్ని అదుపులోకి తెచ్చింది. వెంటనే స్పందించి విమానాన్ని తబుక్ విమానాశ్రయానికి మళ్లించి ల్యాండ్ చేశారు.

స్వచ్ఛ భారత్' ప్రజల భాగస్వామ్యంతో సాగుతున్న ఉద్యమం

- పరిశుభ్రత నిరంతర బాధ్యత: పీఐబీ హైదరాబాద్ ఏడీజీ శ్రుతి పాటిల్
- కవాడిగూడలోని సీజీఓ టవర్స్‌లో 'ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్' శ్రమదానంలో పాల్గొన్న పీఐబీ, సీబీసీ అధికారులు

హైదరాబాద్ 01, వెలుతురు అక్టోబర్ 2026: హైదరాబాద్‌లోని కవాడిగూడ సీజీఓ టవర్స్ ప్రాంగణం గురువారం స్వచ్ఛతా కార్యక్రమానికి వేదికగా మారింది. "స్వచ్ఛతా మే సహభాగ్-స్వచ్ఛ భారత్, వికసిత్ భారత్" ఇతివృత్తంతో చేపట్టిన "స్వచ్ఛతా హీ సేవా--2026"లో భాగంగా దేశవ్యాప్తంగా చేపట్టిన "ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్" శ్రమదానంలో హైదరాబాద్‌లోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) , సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీజీఓ టవర్స్ పరిసరాల్లో శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శ్రుతి పాటిల్ ఐఐఎస్ మాట్లాడుతూ... స్వచ్ఛ భారత్ మిషన్ ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్న ఉద్యమంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అభివర్ణించిన విషయాన్ని గుర్తుచేశారు. పరిశుభ్రత అనేది ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతిరోజూ కొనసాగించాల్సిన బాధ్యత అని ఆమె అన్నారు. పరిశుభ్రతను తమ రోజువారీ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని అధికారులు, సిబ్బందికి పిలుపునిచ్చారు. సీజీఓ టవర్స్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడంలో కీలకంగా వ్యవహరిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను శ్రీమతి శ్రుతి పాటిల్ అభినందించారు. వారి అంకితభావంతో కూడిన సేవలకు గుర్తింపుగా గ్లౌవ్స్, శానిటేషన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించిన 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా సీజీఓ టవర్స్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శ్రుతి పాటిల్ ఐఐఎస్‌తో పాటు పీఐబీ, సీబీసీ హైదరాబాద్ అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనాన్ని పెంచే లక్ష్యంతో వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

"నన్ను చంపేయండి.."

- భారతీయ పైలట్ పై దాడి తర్వాత కో పైలట్ అరుపులు..!

దుబాయ్ నుంచి ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్ కు వెళ్తున్న ఫ్లై దుబాయ్ విమానం నడుపుతున్న ఒమన్ కు చెందిన మతోన్మాద కో పైలట్ .. పైలట్ పై దాడి చేసి ఫ్లైట్ ను కూల్చేందుకు ప్రయత్నించాడు. ఈ ప్రయత్నంలో భారతీయ పైలట్ స్మిత్ మచ్ఛర్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ భయానక దాడి తర్వాత సౌదీ అరేబియాకు విమానాన్ని తీసుకెళ్లి ల్యాండ్ చేశారు. అనంతరం కో పైలట్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో చోటు చేసుకున్న ఘటనల్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వెల్లడించారు.

నెతన్యాహుకు ఐరాసలో షాక్..!

హేళనలు, బాయ్ కాట్..! ఫ్లై దుబాయ్ విమానంలో భారతీయ పైలట్‌పై దాడి ఘటనకు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ఇవాళ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒమన్‌కు చెందిన కో-పైలట్‌ను అదుపులోకి తీసుకున్న అనంతరం అతడు "నన్ను చంపండి.. నన్ను చంపండి" అంటూ అరిచినట్లు నెతన్యాహు వెల్లడించారు. ఈ విమానంలో భారతీయ పైలట్‌పై కో-పైలట్ దాడి చేసినట్లు ఆరోపణలు రావడంతో ప్రయాణికులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కో-పైలట్ చేసిన వ్యాఖ్యలను నెతన్యాహు బయటపెట్టారు. =వషిీఎవవఅనవమ ఖీశీతీ శీబ కొట్టుకున్న పైలట్లు ? 17,400 అడుగులు జారిన విమానం-హైజాక్ అలర్ట్స్..! కో-పైలట్ ఇస్లామిస్ట్ తీవ్రవాదీకరణకు గురయ్యాడని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను దర్యాప్తు అధికారులు ఇంకా స్వతంత్రంగా నిర్ధారించాల్సి ఉంది. ఘటన వెనుక ఉద్దేశం, ఇతరుల ప్రమేయం వంటి అంశాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఘటనపై మరిన్ని వివరాలు దర్యాప్తు తర్వాతే వెల్లడయ్యే అవకాశం ఉంది. మరోవైపు ఫ్లై దుబాయ్ విమాన ఘటన ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపుతోంది. ముఖ్యంగా 179 మంది ప్రయాణికుల్ని తీసుకెళ్తున్న ఈ విమానంలో పైలట్ పై కో పైలట్ దారుణంగా దాడి చేసిన తర్వాత గాల్లో చోటు చేసుకున్న ఘటనలు చర్చనీయాంశంగా మారాయి. ఇందులో ముఖ్యంగా 2 నిమిషాల వ్యవధిలో విమానం ఏకంగా 16 వేల నుంచి 17 వేల అడుగులు కిందకు జారిపోయిన ఘటన వింటుంటేనే ఒళ్లు గగుర్పొడిచేలా ఉంది. ప్రయాణికుల పరిస్థితి ఆ సమయంలో ఎంత దారుణంగా ఉందో చర్చ జరుగుతోంది.

'గ్రీన్ కార్డు' కల ఇక మరింత భారం.. భారీగా పెరిగిన ఫీజులు

అమెరికాలో శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకోవాలనుకునే విదేశీయులకు, ముఖ్యంగా భారతీయ కుటుంబాలకు షాకింగ్ న్యూస్. అమెరికా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే ఈబీ-5 (జుదీ-5) ఇన్వెస్టర్ వీసా ప్రోగ్రామ్‌కు సంబంధించి ఫీజులను భారీగా పెంచేసింది. ఇప్పటివరకు ఉన్న ఫీజులను ఏకంగా రెట్టింపు కంటే ఎక్కువగా సవరించడంతో.. అమెరికాలో అడుగు పెట్టాలనే కలలు కనేవారికి ఇకపై భారీగా ఖర్చు చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. నవంబర్ 30 నుంచి అమల్లోకి.. యూఎస్ సిటిజెన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ ఈ కొత్త ఫీజుల పెంపునకు సంబంధించిన తుది మార్గదర్శకాలను అధికారికంగా ఖరారు చేసింది. ఈ కొత్త రేట్లు రాబోయే నవంబర్ 30 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. పన్నుల ద్వారా కాకుండా, పూర్తిగా దరఖాస్తుదారులు చెల్లించే ఫీజుల ద్వారానే ఇమ్మిగ్రేషన్ శాఖ నడుస్తుందని.. బ్యాక్‌గ్రౌండ్ చెక్‌లు, మోసాలను అరికట్టడం, సిబ్బంది నిర్వహణ ఖర్చుల నిమిత్తమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూఎస్‌సీఐఎస్ స్పష్టం చేసింది. ఏ ఫీజు ఎంతంటే? ఈబీ-5 వీసా దరఖాస్తుల ఫీజులను పరిశీలిస్తే సామాన్యులకు చుక్కలు కనిపించడం ఖాయం. నేరుగా పెట్టుబడులు పెట్టే దరఖాస్తుదారులు ఉపయోగించే 'ఫారం ×-526' ధర ప్రస్తుతం ఉన్న 3,675 డాలర్ల నుంచి ఏకంగా 7,615 డాలర్లకు పెరిగింది. అలాగే, రీజినల్ సెంటర్లుగా దరఖాస్తు చేసుకునేవారి 'ఫారం ×-526జు' ధర కూడా 3,675 డాలర్ల నుంచి 7,850 డాలర్లకు ఎగబాకింది. వీటితో పాటు అదనంగా టెక్నాలజీ ఫీజులు, ఇంటిగ్రిటీ ఫీజులను కూడా భరించాల్సి ఉంటుంది.

లబోదిబోమంటున్న ఐటీ దిగ్గజాలు!

లక్ష డాలర్ల వీసా ఫీజు రెన్యూ.. రీజినల్ సెంటర్లపై పిడుగు పాటు కేవలం వ్యక్తిగత దరఖాస్తుదారులే కాకుండా, రీజినల్ సెంటర్ల నిర్వహణ, అనుమతుల కోసం వసూలు చేసే ఛార్జీలను కూడా అమెరికా సర్కార్ విపరీతంగా పెంచింది. రీజినల్ సెంటర్ హోదా కోసం దరఖాస్తు చేసే 'ఫారం ×-956' ఫీజు 17,795 డాలర్ల నుంచి ఏకంగా 44, 115 డాలర్లకు పెంచారు. అలాగే కమర్షియల్ ఎంటర్‌ప్రైజ్ పెట్టుబడుల ఆమో దం కోసం వాడే 'ఫారం ×-956ఖీ' ధర కూడా 17,795 డాలర్ల నుంచి 42, 675 డాలర్లకు భారీగా పెరిగింది. డిపెండెంట్ వీసాలు బంద్.. ఆస్ట్రేలియా వెళ్లే విద్యార్థులకు బిగ్ షాక్ భారతీయులపై తీవ్ర ప్రభావం.. అమెరికాలో వ్యాపారాలు ప్రారంభించి, పది మంది స్థానికులకు ఉపాధి కల్పించడం ద్వారా గ్రీన్ కార్డు పొందవచ్చనే ఉద్దేశంతో గత దశాబ్ద కాలంగా భారత్ నుంచి ఈబీ-5 ప్రోగ్రామ్‌కు డిమాండ్ విపరీతంగా పెరిగింది. అయితే, ఇప్పటికే విపరీతమైన వెయిటింగ్‌లిస్ట్, దరఖాస్తుల బ్యాక్‌లాగ్ సమస్యలతో సతమతమవుతున్న భారతీయ కుటుంబాలకు ఇప్పుడు ఈ ఫీజుల పెంపు మరింత ఆర్థిక భారంగా మారనుంది. అర్హత సాధించాలంటే కనీసం 8 లక్షల నుంచి 1.05 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాల్సి ఉండగా, ఇప్పుడు ఈ అదనపు ఫీజుల బాదుడు ఇన్వెస్టర్లకు పెద్ద తలనొప్పిగా మారింది.

సీఈసీ రాజీనామా చేయాల్సిందే

- లేదంటే జంతర్ మంతర్ వద్ద మళ్లీ నిరసనలు
- సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే హెచ్చరిక
- నేడు ముంబైలో కాక్రోచ్ పార్టీ నిరసనకు పిలుపు
- శివాజీ పార్క్ వద్ద జైల్ భరో పేరుతో భారీ ర్యాలీ
- సిఈసి జ్ఞానేష్ కుమార్ తప్పుకోవాలని డిమాండ్

న్యూఢిల్లీ, వెలుతురు, అక్టోబర్ 01 : ఎన్నికల నిర్వహణ, ఎసఐఆర్ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడటం ద్వారా అధికార బీజేపీకి ప్రయోజనం చేకూరుస్తున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తప్పుకోవాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ లు ముంబైలో నిరసనకు సిద్ధమయ్యారు. రేనేడు సాయంత్రం 4 గంటలకు శివాజీ పార్క్ వద్ద జైల్ భరో పేరుతో భారీ కార్యక్రమం చేపట్టబోతున్నారు. సీఈసీని వెంటనే తప్పించి, అరెస్టు చేయాలని కాక్రోచ్ లు డిమాండ్ చేస్తున్నారు. దీంతో మహా సర్కార్ ఈ నిరసనను అడ్డుకునేందుకు సిద్ధమవుతోంది. మన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి, 3 డిమాండ్లను ముందుకు తెస్తున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ కన్వీనర్ అభిజీత్ దిప్కే వెల్లడించారు. ఇందులో మొదటిది జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి, క్రిమినల్ విచారణను ఎదుర్కోవాలి, ఆదేశాలు ఎవరు ఇచ్చారో వెల్లడించాలి. అలాగే రెండవది ఎసఐఆర్ ను నిలిపివేయాలి, జనవరి 2025 ఓటర్ల జాబితాను పునరుద్ధరించాలి, స్వతంత్ర విచారణకు ఆదేశించాలి. మూడో డిమాండ్ 2023 ఎన్నికల కమిషనర్ల నియామకాల చట్టాన్ని రద్దు చేసి, పౌర సమాజ భాగస్వామ్యంతో పారదర్శక చట్టాన్ని తీసుకురావాలి. వారు తమకు నచ్చిన వారిని కేవలం నిర్ణయించి ఎన్నికల కమిషనర్‌గా నియమించలేరని కేంద్రాన్ని ఉద్దేశించి అభిజీత్ దిప్కే పేర్కొన్నారు. ఈ పదవిలో ఎవరు ఉంటారనే దానిపై 150 కోట్ల మంది జీవితాలు ప్రత్యక్షంగా ప్రభావితమవుతాయన్నారు. ఎన్నికల కమిషనర్ల ఎంపిక స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా మరియు పారదర్శకంగా ఉండాలని దిప్కే కోరారు. ఎసఐఆర్ కు ముందే, ఓటర్ల జాబితాను 2025 ఓటర్ల జాబితాతో నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఎసఐఆర్ జాబితా ప్రకారం ఎన్నికలు జరిగితే, ప్రధాని మోదీ అమెరికాలో కూడా గెలవగలరని దిప్కే ఎద్దేవా చేశారు. మరోవైపు శివాజీ పార్క్ వద్ద రేపటి కాక్రోచ్ ల ఆందోళనలకు మహారాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. స్థానికుల ఆందోళనలను ఇందుకు సాకుగా చూపింది. దీనిపై స్పందించిన దిప్కే.. తాము ఎట్టి పరిస్థితుల్లో జైల్ భరోకు దిగుతామని, చేతనైతే అడ్డుకోవాలని సవాల్ విసిరారు.

ఫారం- 6లో మార్పులకు ఎవరు ఆదేశించారు?

- సర్ ప్రక్రియతో ప్రజాస్వామ్యం పూర్తిగా ధ్వంసం
- సీఈసీ రాజీనామా చేసి అప్రూవర్‌గా మారాలి
- మోదీ, షా, జ్ఞానేశ్ కుమార్ పై విచారణ జరపాలి
- కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ ఈసీపై మరోసారి రాహుల్ గాంధీ ప్రశ్నల వర్షం
- నేటినుండి సర్‌పై ఇండియా కూటమి ఆందోళనలు

న్యూఢిల్లీ, వెలుతురు అక్టోబర్ 01

అసలు ఫామ్ 6లో మార్పులకు ఆదేశాలు ఎవరి నుంచి వెళ్లాయి, ఎవరు వీటిని ఆమోదించారు, ఇందులో సాఫ్ట్ వేర్ నిర్వహిస్తున్న టీసీఎస్ పాత్ర ఎంత అన్న అంశాలు కూడా తెరపైకి వస్తున్నాయి. వీటిపై ఇవాళ విపక్ష నేత రాహుల్ గాంధీ ఈసీతో పాటు టీసీఎస్ ను కూడా ప్రశ్నిస్తూ ఓ ట్వీట్ చేశారు. ఇందులో ఫామ్ 6లో చేసిన మార్పులకు ఎవరి నుంచి ఆదేశాలు వెళ్లాయి, వాటిని ఎవరు ఆమోదించారంటూ ప్రశ్నించారు. అలాగే టీసీఎస్ లో ఈ మార్పులకు ఎవరు ఆమోదం తెలిపారని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఆన్‌లైన్ 'ఫారం 6' చట్టవిరుద్ధంగా మార్చారని రాహుల్ గాంధీ ఆరోపించారు. దీనిని స్వయంగా ఎన్నికల సంఘంలో కమిషనర్లే అభ్యంతరంగా నమోదు చేశారని రాహుల్ గుర్తుచేశారు. ఆ మార్పులు చేయమని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ను ఎన్నికల సంఘంలో ఎవరు ఆదేశించారని ఆయన ప్రశ్నించారు. టీసీఎస్ లో ఎవరు దీనికి ఆమోదం తెలిపారని కూడా అడిగారు. అలాగే, అలా చేయడానికి వారిపై ఒత్తిడి తీసుకువచ్చారా అని కూడా రాహుల్ గాంధీ వరుసగా ప్రశ్నలు సంధించారు. దీంతో టీసీఎస్ కూడా ఈ వ్యవహారంలో జవాబు చెప్పాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ముఖ్యంగా ఈసీ నుంచి తమకు వచ్చిన ఆదేశాలు, వాటి అమలుకు సంస్థలో ఎవరు ఆమోదం తెలిపారన్న అంశాల్ని ఇప్పుడు టీసీఎస్ బయటపెడుతుందా లేక ఈసీపైనే నెపం వేసి తప్పించుకుంటుందా అన్న చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ఈ సర్ ప్రక్రియను ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ముగ్గురూ కలిసి సర్ ప్రక్రియ ద్వారా ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారని, ఇది దేశద్రోహం కిందికే వస్తుందని ఆరోపించారు. ఇదే సమయంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసి అప్రూవర్‌గా మారాలని, మోదీ- షా ద్వయంపై దర్యాప్తు జరగాలని కూడా ఈ సందర్భంగా రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. కర్ణాటక బెళగావిలో ఓటర్ల పేర్ల తొలగింపు కుట్రకు సంబంధించి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో రాహుల్ గాంధీ ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సెప్టెంబర్ 22, 23, 24 తేదీల్లో కేవలం 3 రోజుల్లోనే బెళగావిలో సుమారు 15 వేల మంది ఓటర్ల పేర్లను తొలగించడానికి ప్రయత్నం జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దీనికి సంబంధించి వేలాది ఫారం- 7 దరఖాస్తులు వెల్లువెత్తాయని, ఎక్కువగా బీజేపీని వ్యతిరేకించే ముస్లింలు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన ఓటర్లను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. సర్ ప్రక్రియలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారని గతంలో చేసిన ఆరోపణల్ని రాహుల్ మరోసారి ప్రస్తావించారు. కర్ణాటక కాంగ్రెస్ నేతలు ఈ అంశంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతున్నారని, అయినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని రాహుల్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా సర్ ప్రక్రియపై బుధవారం రోజు ప్రతిపక్ష ఇండియా కూటమికి చెందిన 19 రాజకీయ పార్టీల నేతలు సుదీర్ఘంగా సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అక్టోబర్ 2-8 మధ్య జిల్లాల స్థాయిలో సేవ్ డెమోక్రసీ మార్చ్‌లు నిర్వహించాలని నిర్ణయించింది. అక్టోబర్ 6న ప్రతిపక్ష ఎంపీలంతా కలిసి కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయానికి నిరసన ర్యాలీ నిర్వహించనున్నారు. ఓటర్ల జాబితా సవరణపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసి తమ అభ్యంతరాలను తెలియజేయాలని కూటమి నిర్ణయించింది. రాబోయే ఎన్నికలన్నింటినీ ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్ ద్వారానే నిర్వహించాలనే డిమాండ్‌ను మరోసారి తెరపైకి తీసుకొచ్చింది. సర్ ప్రక్రియకు సంబంధించి సుప్రీం కోర్టులో ఉన్న కేసుల్ని వేగవంతం చేయాలని కూడా ఈ సందర్భంగా కోరుతోంది.

వాహనదారులకు బిగ్ షాక్..

రాష్ట్రంలో ట్రాఫిక్ రూల్స్ ఛేంజ్

భారత్ లోని మెట్రో నగరాలైన ఢిల్లీ, హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై, కోల్ కతా లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉన్న సంగతి తెలిసిందే. ట్రాఫిక్ పోలీసులు ఎన్ని కఠిన నిబంధనలు తీసుకొచ్చినా వాహనదారులు మాత్రం అలాగే రూల్స్ ను బ్రేక్ చేస్తూనే ఉంటారు. ఈ క్రమంలోనే త్వరగా గమ్య స్థానానికి చేరుకోవాలని అడ్డదారిలో ప్రయాణం, రోడ్లన్నీ ఖాళీగానే ఉన్నాయని మితిమీరిన వేగంతో బండి నడపడం కారణంగా వందలాది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ట్రాఫిక్ రూల్స్ ను ఛేంజ్ చేసింది. ఈ మేరకు కొత్త రూల్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇదే విషయాలను కర్ణాటక ట్రాన్స్ పోర్ట్ మినిస్టర్ బీ సురేశ్ మీడియాతో వెల్లడించారు. ఎవరైనా హాఫ్ హెల్మెట్ ను వినియోగించినా.. విక్రయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ రూల్ ను తక్షణమే అమల్లోకి తెచ్చేందుకు న్యాయ పరమైన అంశాలను వెంటనే విశ్లేషించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. "ఇటీవలికాలంలో హాఫ్ హెల్మెట్ ధరించేవారి సంఖ్య పెరుగుతోంది. హాఫ్ హెల్మెట్ కు చోటు లేదు. ఈ మేరకు వాటిని తయారు చేసే.. వినియోగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చాం" అని మంత్రి బీ సురేశ్ వెల్లడించారు. అలాగే పాదచారులు నడిచే ఫుట్ పాత్ లపై బండిని నడిపితే రూ. 5 వేలు జరిమానా విధించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఇదే అంశంపై ఆలోచన చేస్తోంది. ఇంతకుముందు ఈ జరిమానా రూ. 500 గా ఉంది. ఇప్పుడు దాన్ని పదింతలు పెంచేందుకు ప్రభుత్వం సమాలోచన చేస్తోంది. ఈ మేరకు ఫస్ట్ టైమ్ దొరికిన వారికి రూ. 5 వేలు జరిమానా ఉంటుంది. రెండోసారి కూడా ఇలాగే చేస్తే రూ. 10,000 వేలు చెల్లించాల్సిందేనని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ మార్పుపై ఇప్పటికే ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్, హోమ్ డిపార్ట్ మెంట్ లు ప్రొపోజల్స్ ను సబ్మిట్ చేశాయని ఇక లా డిపార్ట్ మెంట్ చివరి నిర్ణయం తీసుకున్నాక రూల్స్ అమల్లోకి వస్తాయన్నారు.

బీఎస్ఎన్ఎల్ రీఛార్జ్ తో రూ.1 లక్ష ప్రమాద బీమా

రూ.10 వేల అదనపు బెనిఫిట్! బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు బంపర్ ఆఫర్ ఇచ్చింది బీఎస్ఎన్ఎల్. ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ తన ప్రీపెయిడ్ వినియోగదారులకు ఊహించని ఆర్థిక భద్రత ఇస్తోంది. ఎంపిక చేసిన కొన్ని రీఛార్జ్ ప్లాన్లపై ఉచితంగా రూ.1 లక్ష ప్రమాద బీమా, రూ.10 వేల సైబర్ ఫ్రాడ్ కవరేజ్ ఇస్తోంది. దీని కోసం ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ఆఫర్ ూ౨ఎ 202 మరియు ూ౨ఎ 2449 ప్లాన్లకు వర్తిస్తుంది. అక్టోబర్ 1 నుంచి ఈ సేవ అందుబాటులోకి వచ్చింది. రీఛార్జ్ చేసిన వెంటనే బీమా పాలసీ అమలులోకి వస్తుంది. ప్లాన్ చెల్లుబాటు అయ్యేంత వరకు ఈ కవరేజ్ ఉంటుంది. ఇక ఈ ప్లాన్ కు సంబంధించిన వివరాలలోకి వెళితే ూ౨ఎ 202 ప్లాన్ లో 300 నిమిషాల వాయిస్ కాల్స్ తో పాటు, 5 జీబీ డేటా, 100 ఎస్ఎంఎస్‌లు, 30 రోజుల వ్యాలిడిటీతో అందిస్తోంది. దీనిపై ఉచిత ప్రమాద బీమాతో పాటు సైబర్ కవరేజ్ కూడా అందిస్తోంది. ూ౨ఎ 2449 ప్లాన్ లో బీఎస్ఎన్ఎల్ 365 రోజుల వ్యాలిడిటీ. అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 2 జీబీ డేటా, 100 ఎస్ఎంఎస్‌లు. దీనిపై కూడా ఉచిత రూ.1 లక్ష ప్రమాద బీమా, రూ.10 వేల సైబర్ కవరేజ్ అందిస్తోంది. ప్రమాదవశాత్తు మరణం జరిగితే రూ.1 లక్ష వరకు బీమా లభిస్తుంది.

జిల్లాల్లో దశలవారీగా వృద్ధాశ్రమాలు

- 30 డే కేర్ కేంద్రాల్లో ఉచిత సేవలు
- వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- చేయూత పింఛన్ ద్వారా 15.60 లక్షల మందికి లబ్ధి
- ప్రతి జిల్లాలో వృద్ధుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారి
- వృద్ధాప్యంలో ఆర్థిక భారం పడకుండా నగదు రహిత వైద్యం
- ట్రిబ్యునళ్లలో కేసుల దాఖలు ప్రక్రియ సులభతరం
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వెల్లడి

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 01

వృద్ధుల గౌరవం, భద్రత, ఆరోగ్యం, ఆర్థిక భరోసాకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. వృద్ధులు తమ సమస్యలను సులభంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా ప్రతి జిల్లాలో ప్రత్యేక అధికారిని నియమించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాల అమలు, వారి హక్కుల పరిరక్షణ, ఫిర్యాదుల పరిష్కారాన్ని జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ముఖ్య అతిథిగా అలాగే సహచర బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ...ఐక్యరాజ్యసమితి 1990 డిసెంబర్ 14న తీర్మానం 45/106 ద్వారా అక్టోబర్ 1ను అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. వృద్ధుల సేవలను గుర్తించడం, వారి జీవనాన్ని ప్రభావితం చేస్తున్న సమస్యలపై సమాజంలో అవగాహన కల్పించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశమన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 3.53 కోట్ల జనాభాలో 32.69 లక్షల మంది వృద్ధులు ఉన్నారని, వృద్ధుల సంక్షేమంపై అవగాహన పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు వారోత్సవాలు నిర్వహించారని, ఇందులో భాగంగా జిల్లాల వారీగా వివిధ అవగాహన, వైద్య, సామాజిక కార్యక్రమాలు చేపట్టారని మంత్రి తెలిపారు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయకుండా పిల్లల్లో బాధ్యత పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. తల్లిదండ్రుల పోషణ, సంరక్షణకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలను సమర్థంగా అమలు చేస్తూ వృద్ధులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 30 డే కేర్ కేంద్రాల్లో ఉచిత సేవలు వృద్ధుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 30 డే కేర్ కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు.ఆయా కేంద్రాల్లో పౌష్టికాహారం, వైద్య సేవలు, ఆటలు, వినోద కార్యక్రమాలను ఉచితంగా అందిస్తున్నారనీ వివరించారు. వృద్ధుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు నిర్వహణ ట్రిబ్యునళ్లలో కేసుల దాఖలు ప్రక్రియను సులభతరం చేశారు. గత ఏడాది నిర్వహణ ట్రిబ్యునళ్లలో 2,505 భరణం కేసులు దాఖలు కాగా 1,346 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో దాఖలైన 409 అప్పీళ్లలో 234 పరిష్కరించారనీ తెలిపారు. తల్లిదండ్రులను నిరాదరించిన పిల్లల నుంచి ఆస్తిని తిరిగి తల్లిదండ్రుల పేరున బదలాయించేందుకు కలెక్టర్ల ఆధ్వర్యంలోని అథారిటీల వద్ద 209 కేసులు నమోదుకాగా 135 పరిష్కరించారనీ అప్పిలేట్ అథారిటీ వద్ద నమోదైన 18 అప్పీళ్లలో 15 పరిష్కరించడం జరిగిందని వివరించారు. వృద్ధులకు అత్యవసర సమయంలో సహాయం అందించేందుకు 14567 టోల్‌ఫ్రీ ఎల్డర్ లైన్ అందుబాటులో ఉందనీ మంత్రి తెలిపారు.వేధింపులు, నిరాదరణ, ఒంటరితనం, ఆశ్రయం వంటి సమస్యలపై వృద్ధులు ఈ సేవలను వినియోగించుకోవచ్చన్నారు. అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయిలో సహాయక బృందాలు స్పందించి వారికి అండగా నిలుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో సామాజిక భద్రతకు చేయూత పింఛన్లు కీలకంగా నిలుస్తున్నాయనీ అర్హులైన 15.60 లక్షల మంది వృద్ధులకు నెలకు రూ.2,016 చొప్పున పింఛన్ అందిస్తూ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. వృద్ధాప్యంలో ఎదురయ్యే తీవ్రమైన అనారోగ్య సమస్యలతో కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నిరాదరణకు గురైన, నిరాశ్రయులైన వృద్ధులకు సురక్షితమైన ఆశ్రయం, దుస్తులు, పౌష్టికాహారం, ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు 33 జిల్లాల్లో దశలవారీగా వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేస్తున్నమన్నారు. ప్రస్తుతం 10 వృద్ధాశ్రమాలు నిర్వహణలో ఉన్నాయన్నారు. వృద్ధుల సంరక్షణలో నైపుణ్యం కలిగిన సిబ్బందిని తీర్చిదిద్దేందుకు 1,700 మందికి జెరియాట్రిక్ కేర్‌గివింగ్‌లో శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వృద్ధులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు.వృద్ధుల కోసం ప్రత్యేక సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ప్రత్యేక గుర్తింపు కార్డులు, మెరుగైన వైద్య సదుపాయాలు, ఆర్థిక భద్రత వంటి అంశాలపై ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశారు. వృద్ధులు తమ జీవితానుభవాన్ని, జ్ఞానాన్ని సమాజానికి అందించిన మార్గదర్శకులని, వారిని గౌరవించడం ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడి బాధ్యత అని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వృద్ధుల సంక్షేమం, సేవా కార్యక్రమాలకు విశేషంగా కృషి చేసిన పలువురు ప్రముఖులను మంత్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీమతి విజేంద్ర బోయి, దివ్యాంగుల సంక్షేమ శాఖ సంచాలకులు సర్వేశ్వర్‌రెడ్డి, పలువురు అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వృద్ధులు పాల్గొన్నారు.

మద్దతు ధర ప్రకటించిన పంటలన్నింటినీ
కేంద్రం కొనుగోలు చేయాలి

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 01

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రాంతాలను గుర్తించి, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని మండలం యూనిట్‌గా కరువు మండలాల ప్రతిపాదనలకు డిపార్ట్‌మెంట్ సేకరించిన సమాచారాన్ని వారికి అందచేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. కేంద్ర వ్యవసాయ శాఖ రూపొందించిన కరువు నిర్వహణ మార్గదర్శకాల ప్రకారం కేవలం వర్షపాతం లోటును మాత్రమే పరిగణనలోకి తీసుకోకుండా, వర్షపాతం వ్యత్యాసం, SPI, పొడి కాలం, విత్తిన విస్తీర్ణం, నేల తేమ, రిజర్వాయర్ నిల్వలు, భూగర్భజల పరిస్థితులు, ప్రవాహ జలాలు, పశుగ్రాసం, తాగునీరు, ఉపాధి, వలసలు తదితర అంశాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, దీనికి గాను వ్యవసాయశాఖ ద్వారా అందించాల్సిన నివేదికలను వారికి ఇవ్వాల్సిందిగా మంత్రి ఆదేశించారు. కరువు తీవ్రతను బహుళ సూచికల ఆధారంగా అంచనా వేసి, అవసరమైన చోట క్షేత్రస్థాయి పరిశీలనతో పంట నష్టాన్ని నిర్ధారించాలని పేర్కొన్నారు. సాధారణ వర్షపాతంతో పోలిస్తే 20 నుంచి 59 శాతం లోటు ఉంటే లోటు వర్షపాతంగా, 60 నుంచి 99 శాతం లోటు ఉంటే భారీ లోటుగా, వర్షం పూర్తిగా లేకపోతే అత్యంత తీవ్రమైన పరిస్థితిగా పరిగణించాలని కరువు నిర్వహణ మార్గదర్శకాలు పేర్కొంటున్నాయి. అదే విధంగా, సాగు విస్తీర్ణం సాధారణంతో పోలిస్తే 85 శాతం కంటే తక్కువగా ఉండటం కరువు పరిస్థితికి, 75 శాతం లేదా అంతకంటే తక్కువగా ఉండటం తీవ్రమైన కరువు పరిస్థితికి సూచికగా పరిగణించాలని పేర్కొన్నట్లు మంత్రి తెలిపారు. మద్ధతు ధర ప్రకటించడంతో కేంద్రం బాధ్యత అయిపోదని, ఆ మద్ధతు ధర ప్రతి రైతుకు అందేలా చూడటం కూడా కేంద్ర ప్రభుత్వం యొక్క బాధ్యతే అని మంత్రి తుమ్మల అన్నారు. నిన్న కేంద్ర కేబినెట్ రబీ మార్కెటింగ్ సీజన్ 2027 28కు సంబంధించి కనీస మద్దతు ధరలను పెంచింది. ఇందులో కుసుమ పంటకు క్వింటాల్‌కు రూ.675, రేప్‌సీడ్‌ఆవాలకు రూ.413, మసూర్‌కు రూ.390, బార్లీకి రూ.136, శనగకు రూ.83, గోధుమకు రూ.25 చొప్పున పెంపు ప్రకటించింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పిఎస్ఎస్ లో ఆయా రాష్ట్రాలలో సాగవుతున్న పప్పుధాన్యాలు, నూనెగింజల మొత్తం ఉత్పత్తిలో నాఫెడ్ ద్వారా కేవలం 25 శాతం మాత్రమే సేకరిస్తుందని, అలా కాకుండా ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, వాతావరణ మార్పుల నేపథ్యంలో మద్దతు ధర ప్రకటించిన పంటలన్నింటినీ మద్దతు ధరకు కేంద్ర ప్రభుత్వం 100 శాతం కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల సూచించారు.

చెక్కుల చెల్లింపులకు తొలగిన చిక్కులు

- సర్పంచ్, ఉప సర్పంచ్‌ల మధ్య పంచాయితీకి చెక్
- గ్రామ పంచాయతీల్లో అడ్డంకులు లేకుండా ప్రభుత్వం కీలక ఆదేశాలు
- మంత్రి సీతక్క ఆదేశాలతో జిల్లా కలెక్టర్లకు పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు
- చెక్కులపై సంతకాలు లేదా డిజిటల్ సంతకాల్లో కారణం లేకుండా జాప్యం చేస్తే చర్యలు
- 7 పని దినాల్లో సంతకం చేయకపోతే కలెక్టర్ విచారణ
- జాప్యం ఉద్దేశపూర్వకమని తేలితే చట్ట ప్రకారం చర్యలు
- మరో చట్టబద్ధ అధికారికి చెక్ డ్రాయింగ్ పవర్

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 1

గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా వంటి అత్యవసర సేవలకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు నిలిచిపోకుండా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. చెక్కులపై సంతకాలు చేయడం లేదా వ్యయాన్ని డిజిటల్ సిగ్నేచర్ కీ ద్వారా ఆమోదించడంలో ఉప సర్పంచ్‌లు అనవసరంగా జాప్యం చేస్తే చర్యలు తీసుకునేలా పంచాయతీరాజ్ శాఖ జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ గురువారం నాడు మెమో జారీ చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీల్లో కొంతమంది ఉప సర్పంచ్‌లు ఎలాంటి సరైన కారణం లేకుండా చెక్కులపై సంతకాలు చేయకపోవడం, వ్యయాన్ని డిజిటల్ సిగ్నేచర్ ద్వారా ఆమోదించకపోవడం వల్ల చెల్లింపులు ఆలస్యం అవుతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, గ్రామాల్లో అభివృద్ధి పనుల అమలు వంటి అత్యవసర సేవలపై ప్రభావం పడకుండా ఈ నిర్ణయం తీసుకుంది.

7 పని దినాల్లో సంతకం చేయకపోతే కలెక్టర్ విచారణ

చెక్కులపై సంతకం చేయాలని లేదా డిజిటల్ సిగ్నేచర్ కీ ద్వారా వ్యయాన్ని ఆమోదించాలని ఉప సర్పంచ్‌కు సమర్పించిన తేదీ నుంచి ఏడు పని దినాల్లోపు ఎలాంటి సరైన కారణం లేకుండా సంతకం చేయకపోతే.. దీనిపై జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. సంతకం చేయకపోవడానికి లేదా వ్యయాన్ని ఆమోదించకపోవడానికి నిజమైన కారణం ఉందా లేదా అనే అంశాన్ని విచారణలో పరిశీలించనున్నారు. విచారణలో ఉప సర్పంచ్ ఎలాంటి సరైన కారణం లేకుండా ఉద్దేశపూర్వకంగా చెక్కులపై సంతకం చేయకుండా లేదా డిజిటల్ సిగ్నేచర్ ద్వారా వ్యయాన్ని ఆమోదించకుండా జాప్యం చేసినట్లు తేలితే తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018 ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. పంచాయతీరాజ్ చట్టంలోని సంబంధిత నిబంధనల ప్రకారం ఉప సర్పంచ్‌కు అప్పగించిన అధికారాలను దుర్వినియోగం చేసినట్లయితే చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

అవసరమైతే మరో చట్టబద్ధ అధికారికి చెక్ డ్రాయింగ్ పవర్

ఉప సర్పంచ్ కారణం లేకుండా చెక్కులపై సంతకం చేయడం లేదా వ్యయాన్ని డిజిటల్ సిగ్నేచర్ ద్వారా ఆమోదించడంలో జాప్యం చేసినట్లు విచారణలో తేలితే, చెక్కులను డ్రా చేసే అధికారాన్ని మరో చట్టబద్ధమైన అధికారికి అప్పగించేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ అధికారాన్ని పంచాయతీ కార్యదర్శి, ఎంపీఓ, ఎంపీడీవో తదితర చట్టబద్ధ అధికారుల్లో తగిన వారికి అప్పగించే అవకాశం కల్పించారు. దీంతో ఒక వ్యక్తి కారణంగా గ్రామ పంచాయతీకి సంబంధించిన ప్రజా సేవలు, అభివృద్ధి పనులు, అత్యవసర నిర్వహణ పనులకు సంబంధించిన చెల్లింపులు నిలిచిపోకుండా నిరంతర ప్రక్రియ కొనసాగనుంది. గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, అభివృద్ధి పనులు వంటి కార్యక్రమాలకు సంబంధించిన చెల్లింపులు ఆలస్యం కావడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి రాకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. చట్టబద్ధమైన అభ్యంతరాలు ఉంటే వాటిని పరిశీలించేందుకు అవకాశం ఉంటుంది.. కానీ సరైన కారణం లేకుండా చెల్లింపులను నిలిపివేయడం మాత్రం అనుమతించబోమని తాజా ఆదేశాలు స్పష్టం చేస్తున్నాయి. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులు ఈ ఆదేశాల మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ సూచించింది.

ఏడు రోజుల గడువు విధిస్తూ..

కొన్ని గ్రామాల్లో సర్పంచులు ఉప సర్పంచ్ల మధ్య ఆధిపత్య రాజకీయ ఇతర కారణాల వల్ల బిల్లా చెల్లింపు ఆలస్యం అవుతుంది. సర్పంచ్ చెక్ పై సంతకాలు చేసినా, ఉప సర్పంచ్లు సంతకాలు చేయడం లేదని చాలామంది సర్పంచులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. మరి ముఖ్యంగా సర్పంచ్ సంఘాలు మంత్రి సీతక్కను పలుసార్లు కలిసి, ఉప సర్పంచ్ల దీనివల్ల గ్రామ అభివృద్ధి కుంటుపడుతోందని, జాయింట్ చెక్ పవర్ ను రద్దుచేయాలని విజ్ఞప్తి చేశారు. అయితే ప్రభుత్వం ఉపసర్పంచులు సంతకం చేసేందుకు ఏడు రోజుల గడువు విధిస్తూ మెమో జారీ చేసింది.

ఈనెల 4న మధ్యాహ్నం కరీంనగర్‌కు అమిత్ షా రాక

- బండి సంజయ్ తో కలిసి ప్రతిమ మెడికల్ కాలేజీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు హాజరుకానున్న అమిత్ షా
- ప్రతిమ డీమ్డ్ యూనివర్శిటీ బిల్డింగ్ పనులకు శంకుస్థాపన చేయనున్న అమిత్ షా
- అమిత్ షా పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన బండి సంజయ్
- నగర పోలీస్ కమిషనర్, ప్రతిమ యాజమాన్యంతో భేటీ

కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 01:

కరీంనగర్ ప్రతిమ మెడికల్ కళాశాలను ప్రారంభించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈనెల 4న నిర్వహించే సిల్వర్ జూబ్లీ వేడుకలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ప్రతిమ డీమ్డ్ యూనివర్శిటీ భవన నిర్మాణ పనులకు అమిత్ షా చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో అమిత్ షా పర్యటన, కళాశాలలో ఏర్పాట్లను పరిశీలించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు మధ్యాహ్నం కరీంనగర్ ప్రతిమ మెడికల్ కళాశాలకు వచ్చారు. నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, ప్రతిమ కళాశాల యాజమాన్యం బోయినిపల్లి శ్రీనివాసరావు, చెన్నమనేని వికాస్ రావు, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావులతో కలిసి హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. ప్రతిమ కళాశాల అంతా కలియ దిరిగారు. పైలాన్ ఆవిష్కరణ, డీమ్డ్ వర్శిటీ పైలాన్ స్టోన్, ఫోటో ఎగ్జిబిషన్ పరిసరాలతోపాటు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించేందుకు ఏర్పాటు చేసిన సభా స్థలాన్ని కూడా బండి సంజయ్ పరిశీలించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ ప్రతిమ మెడికల్ కాలేజీ ప్రారంభ సమయంలో నాటి కేంద్ర హోంమంత్రి ఎల్ కే అద్వానీ, నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నాటి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సీహెచ్.విద్యాసాగర్ రావు చేతుల మీదుగా కాలేజీ భవనాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఈనెల 4న జరగబోయే ప్రతిమ మెడికల్ కాలేజీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు కేంద్ర హోంశాఖ మంత్రి హాజరు కాబోతుండటం సంతోషంగా ఉందన్నారు. ''అమిత్ షా పర్యటనలో భాగంగా ప్రతిమ వర్శిటీ సిల్వర్ జూబ్లీ వేడుకల నేపథ్యంలో పైలాన్ ఆవిష్కరిస్తారు. అట్లాగే డీమ్డ్ యూని వర్శిటీ బిల్డింగ్ పనులకు శంకుస్థాపన చేస్తారు. ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభిస్తారు. అనంతరం విద్యార్థులతో కలిసి నిర్వహించే సభలో పాల్గొని ప్రసంగిస్తారు''అని తెలిపారు.

అమిత్ షా పర్యటన షెడ్యూల్ వివరాలు...

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అమిత్ షా ఈనెల 3న రాత్రి 9 గంటలకు హైదరాబాద్ లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుండి నేరుగా బేగంపేటలోని గ్రాండ్ కాకతీయ హోటల్ లో బస చేస్తారు. మరుసటి రోజు ఉదయం 11 గంటలకు బేగంపేట నుండి హెలికాప్టర్ లో మెదక్ జిల్లా తూప్రాన్ చేరుకుంటారు. అక్కడ సబర్ డెయిరీ ప్రొడక్ట్స్ మిల్క్ ప్లాంట్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. స్థానిక ఊర్జా ఇండస్ట్రియల్ పార్క్ లో లంచ్ చేస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు తూప్రాన్ నుండి హెలికాప్టర్ లో బయలుదేరి కరీంనగర్ లోని ప్రతిమ మెడికల్ కళాశాల వద్దకు చేరుకుంటారు. మెడికల్ కాలేజీ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొంటారు. సాయంత్రం 4.30 గంటలకు తిరిగి హెలికాప్టర్ లో హైదరాబాద్ బయలుదేరి వెళతారు.

రక్తదానానికి ముందుకు రండి

- ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపు
- ఘనంగా జాతీయ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 01:

రక్తం అందుబాటులో లేక ఏ రోగికీ చికిత్స ఆలస్యం అవకూడదని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. ఆరోగ్యవంతులు క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.
జాతీయ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, సనత్‌నగర్‌లో నిర్వహించిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాతలను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రమాదాల్లో గాయపడిన వారు, ప్రసవ సమయంలో అత్యవసర పరిస్థితులు ఎదుర్కొనే తల్లులు, తలసేమియా చిన్నారులు, కేన్సర్ రోగులు, శస్త్రచికిత్స అవసరమైన వారికి రక్తం ఎంతో కీలకమని మంత్రి తెలిపారు.
యువత, విద్యాసంస్థలు, పరిశ్రమలు, ఎన్జీవోలు, వివిధ సంస్థలు రెగ్యులర్‌గా బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించాలని కోరారు.

స్వచ్ఛంద రక్త దానానికి యువత ముందుకొస్తే,

అత్యవసర సమయంలో రక్తం కోసం కుటుంబాలు ఇబ్బందులు పడే పరిస్థితి ఉండదని మంత్రి పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలను, బ్లడ్ డొనేషన్ క్యాంపులను విస్తృతంగా నిర్వహించాలని అధికారులకు మంత్రి సూచించారు.

9/11 తరహా మారణహోమాన్ని భారతీయుడు నివారించాడు: మోదీ

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 1

ప్రాణాలకు తెగించి 174 మందిని కాపాడిన ఫ్లైదుబాయ్ పైలట్, భారతీయుడు స్మిత్ మచ్చర్‌పై అంతర్జాతీయంగా ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రధాని మోదీ (PM Modi) మరోసారి ఆయన్ను కొనియాడారు. 9/11 తరహా మారణహోమాన్ని భారతీయుడు నివారించారని అభినందించారు. యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దిల్లీలో జరిగిన కార్యక్రమంలో మోదీ మాట్లాడారు.
''నిన్న జరిగిన ఘటనలో కెప్టెన్ స్మిత్ మచ్చర్ అసాధారణ సహనం, సమయస్ఫూర్తి, ధైర్యంతో స్పందించారు. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్టుగా.. ఒక భారతీయుడు 9/11 తరహా మారణహోమాన్ని నివారించారు. ఆయన

కెప్టెన్.. మీరు మా అందరికీ హీరో: స్పైస్‌జెట్

ఫ్లైదుబాయ్ విమానయాన సంస్థలో చేరక ముందు.. మచ్చర్ స్పైస్‌జెట్‌లో విధులు నిర్వర్తించిన సంగతి తెలిసిందే. తాజా ఘటన నేపథ్యంలో స్పైస్‌జెట్ స్పందించింది. ''ఫ్లైదుబాయ్ విమానంలో కెప్టెన్ స్మిత్ మచ్చర్ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ఎన్నో ప్రాణాలను కాపాడాయి. ఆయన స్పైస్‌జెట్‌లో 10 ఏళ్ల పాటు పనిచేశారు. ఆయన ధైర్యం, నిస్వార్థ సేవ.. స్పైస్‌జెట్‌లో మేము అమూల్యంగా భావించే విలువలకు నిజమైన ప్రతిరూపం. ఆయన త్వరగా కోలుకోవాలని మేం కోరుకుంటున్నాం. కెప్టెన్.. మీరు మా అందరికీ హీరో'' అని ఎయిర్‌లైన్ కొనియాడింది.మన దేశ గౌరవాన్ని పెంచారు'' అని ప్రధాని పేర్కొన్నారు.

పాత బస్తీలో చారిత్రక బావికి ప్రాణం పోస్తున్న హైడ్రా

- **నిజాంలు నీళ్లు తాగిన బావి పునరుద్ధరణకు శ్రీకారం**
- **బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు చెంత ఊట బావి పునరుద్ధరణ**

హైదరాబాద్, వెలుతురు అక్టోబరు 01:

చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన హైదరాబాద్‌లో ఏ ప్రాంతానికి వెళ్లినా చారిత్రక నేపథ్యం ఉంటుంది. ఇక పాత బస్తీ గురించి ప్రత్యేకంగా చెప్పాలా.. అడుగడుగునా చారిత్రక సాక్ష్యాలు ఎన్నో.. అదే కోవకు వస్తుంది శివరాంపల్లిలోని బుమ్‌రుక్న్‌ఉద్‌దౌలా చెరువు. ఈ చెరువుకు 356 ఏళ్ల చరిత్ర ఉంటే.. ఆ చెరువు కింది భాగంలో 1.50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఊట బావికి కూడా అంతే ప్రత్యేకమైన చారిత్రక నేపథ్యం ఉంది. ఇప్పటికే చెరువును పునరుద్ధరించి పాతబస్తీకి మణిహారంగా అందించిన హైడ్రా ఇప్పుడు ఆ చెరువు కింద ఉన్న ఊట బావికి కూడా జీవం పోయాలని నిర్ణయించింది. 1.50 ఎకరాల విస్తీర్ణంలోని ఈ చారిత్రక బౌలి పునరుద్ధరణను వారసత్వ పరిరక్షణ, పర్యావరణ అభివృద్ధి, ప్రజా ప్రయోజనం అనే మూడు అంశాలను సమన్వయం చేసే కార్యక్రమంగా హైడ్రా భావించింది. నిర్లక్ష్యానికి గురైన చారిత్రక ఆస్తిని తిరిగి ప్రజలకు అందివ్వడం.. పర్యావరణానికి ఉపయోగపడేలా చూడడమే ఈ బావి పునరుద్ధరణ ముఖ్య ఉద్దేశం. నగర చారిత్రక జల నిర్వహణ పద్ధతులను పౌరులు, విద్యార్థులు, భవిష్యత్ తరాలు తెలుసుకుని, అర్థం చేసుకునే అవకాశాన్ని హైడ్రా కల్పిస్తోంది. ఇటీవలే పనులు మొదలయ్యాయి. రెండు మూడు నెలల్లో ఈ పనులు పూర్తయి.. ఊటబావిలోకి పుష్కలంగా నీరు రానుంది.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశేాల మేరకు..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుమ్‌రుక్న్‌ఉద్‌దౌలా చెరువును మార్చి నెల 8వ తేదీన ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. అప్పుడే ఈ చెరువుకు ఆనుకుని ఉన్న చారిత్రక బావి విషయాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెనువెంటనే అభివృద్ధికి అడుగులు పడ్డాయి. చెరువు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన విమోస్ టెక్నోక్రాట్స్ సంస్థనే ఇప్పుడు చెరువు కింద ఉన్న చారిత్రక బావి పునర్నిర్మాణాన్ని కూడా చేపట్టింది. నిజాంల కాలంలో పాలకులకు ఔషధ గుణాలున్న తాగునీరందించిన చెరువుతో పాటు కిందన ఉన్న ఊట బావి కాలగర్భంలో కలిసిపోతున్న తరుణంలో హైడ్రా చరిత్రను తవ్వితీసిన విషయం అందరికీ విధితమే. 100 ఎకరాల మేర విస్తరించి ఉన్న ఈ చెరువు కబ్జాలకు గురైంది. చివరకు 4 ఎకరాలకు పరిమితమైంది. హెచ్ ఎం డీ ఏ లెక్కల ప్రకారం 17 ఎకరాలు కగా ఆ మేరకు ఆక్రమణలను తొలగించి చెరువుకు హైడ్రా జీవం పోసింది. మట్టితో నింపేసి లే ఔట్‌గా మార్చిన తరుణంలో.. కబ్జాలను తొలగించి చెరువును తవ్వి తీసింది. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దింది. ఇప్పుడు ఊట బావిని కూడా పునరుద్ధరిస్తోంది. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త, మట్టి, ఒండ్రుమట్టి (స్లష్), దట్టమైన పిచ్చి మొక్కలతో నీటిని నిల్వ చేసే సామర్థ్యం కోల్పోయిన ఊట బావిని తవ్వి చరిత్రకు జీవం పోస్తోంది హైడ్రా.

చరిత్రం ఎంతో ఘనం..

హైడ్రాతో భావి తరాలకది సజీవం

చారిత్రక నగరంలో ఎన్నో పురాతన బావిలున్నాయి. ఒక్కో బావిది ఒక్కో చరిత్ర అయితే బుమ్‌రుక్న్‌ఉద్‌దౌలా చెరువు కింద ఉన్న బావికి కూడా చాలా పేరుంది. ఈ ఊట బావిలో నీరు ఔషధ గుణాలుండేవని.. నిజాం పాలకులు ఆ నీటినే తాగేవారని చెబుతుంటారు. బుమ్ రుక్న్‌ఉద్‌దౌలా సరస్సు కేవలం ఒక జలవనరు మాత్రమే కాదు.. నగర ప్రజల వారసత్వ సంపద. మూడవ నిజాం సికందర్ జా పాలనా కాలంలో.. సుమారు 1770 ప్రాంతంలో ఈ సరస్సును నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. ఆ కాలంలో ప్రధానమంత్రిగా ఉన్న నవాబ్ రుక్న్ ఉద్‌దౌలా పేరుమీదుగా ఈ సరస్సుకు పేరు వచ్చినట్లు చారిత్రక సమాచారం. దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ సరస్సు కట్ట, పరిసరాల్లోని ఔషధ మొక్కల ద్వారా నీరు సహజంగా వడపోతకు గురై బౌలిలోకి చేరేదని, అక్కడి నీరు స్వచ్ఛతతో పాటు ఔషధ గుణాలకు కూడా విలువైనదిగా భావించేవారని చెబుతారు. ఔషధ గుణాలున్న ఈ నీటిని ఎడ్ల బండ్ల ద్వారా సుదూర ప్రాంతాలకు తరలించేవారని, చివరకు లండన్ వరకు కూడా ఈ నీటికి సంబంధించిన ప్రయాణం జరిగినట్లు కథనాలు ఉన్నాయి. చెరువులో ఔషధ గుణాలున్న చెట్ల కొమ్మలు, బెరడలు, పూలు వేసి.. ఉంచడం. చెరువు కింద ఉన్న ఊట బావిలోకి వచ్చిన ఆ నీటిలో ఔషధ గుణాలుండేవని చరిత్ర చెబుతోంది. బుమ్ రుక్న్ ఉద్‌దౌలా చెరువు, ఔషధ మొక్కలు, పురాతన బౌలి.. ఇవన్నీ కలిసి హైదరాబాద్‌లో నీటి సంరక్షణ, సహజ వడపోత, ప్రకృతి ఆధారిత వైద్య విధానాలపై ఉన్న సంప్రదాయ జ్ఞానానికి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తాయి. బుమ్ రుక్న్‌ఉద్‌దౌలా వారసత్వాన్ని పరిరక్షించడం అంటే కేవలం ఒక సరస్సును కాపాడటమే కాదు.. నీరు, ప్రకృతి, వైద్యం, నిజాం రాజవంశ చరిత్రతో ముడిపడిన శతాబ్దాల నాటి వారసత్వాన్ని పరిరక్షించడంగా హైడ్రా బావిస్తోంది.

మహిళలకు మళ్లీ చదువుకునే అవకాశం

- **ఆగిపోయిన చదువును కొనసాగించండి**
- **ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయండి : మంత్రి సీతక్క**

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 01

మహిళలు ఏ కారణంతోనైనా తమ చదువును మధ్యలో ఆపేసి ఉంటే, మళ్లీ చదువుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మహిళలను కేవలం ఆర్థికంగా మాత్రమే కాకుండా విద్య, నైపుణ్య రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. తన జీవితమే ఇందుకు ఉదాహరణ అని, వివిధ కారణాలతో నిలిచిపోయిన తన చదువును తిరిగి కొనసాగించకపోయి ఉంటే నేడు ఈ స్థాయిలో ఉండే అవకాశం ఉండేది కాదని ఆమె అన్నారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ద్వారా ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఇంటి దగ్గర నుంచే 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యను కొనసాగించే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. కుటుంబ బాధ్యతలు, పనులు చూసుకుంటూనే మహిళలు చదువును కొనసాగించవచ్చని చెప్పారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క కోరారు.'అమ్మకు అక్షరమాల' కార్యక్రమం ద్వారా లక్షలాది మంది మహిళలు చదవడం, రాయడం, లెక్కలు చేయడం నేర్చుకున్నారని, వారిలో అనేక మంది ఉల్లాస్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. అక్షరాస్యత సాధించిన మహిళలకు ఇకపై 10వ తరగతి పరీక్షలు రాసే అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. "మహిళలు చదువుకుంటే వారికి మరిన్ని ఆర్థిక అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. విద్య మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. అందుకే అక్కచెల్లెమ్మలంతా 10వ తరగతి పరీక్షలు రాసేందుకు ముందుకు రావాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.దగ్గరలోని మీ సేవా కేంద్రాలు, టాస్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం ప్రతి మండలం నుంచి కనీసం 100 మంది మహిళలు 10వ తరగతి పరీక్షలు రాసేలా ప్రోత్సహించాలని అధికారులను, ప్రజాప్రతినిధులను మంత్రి కోరారు."చదువుకు వయసుతో సంబంధం లేదు. 14 ఏళ్లైనా, 40 ఏళ్లైనా చదువును కొనసాగించవచ్చు. చదువుకోవాలనే ఆసక్తి ఉన్న ప్రతి మహిళకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఒక్క అడుగు ముందుకు వేస్తే చాలు.. ఆగిపోయిన చదువును మళ్లీ కొనసాగించవచ్చు. మీ కోసం వచ్చిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని చదువును పూర్తి చేసుకోండి. మీ చదువు మీకు మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది" అని మంత్రి సీతక్క అన్నారు.ఆగిపోయిన చదువును మళ్లీ ప్రారంభించి, విద్యతో కొత్త అవకాశాలకు బాటలు వేసుకోవాలని మహిళలకు మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

రైతు సంక్షేమమే మోదీ సర్కార్ ధ్యేయం

- **2027-28 రబీ పంటల మద్దతు ధరల (MSP) పెంపు చరిత్రాత్మకం**
- **బిజెపి తెలంగాణ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వాపురం లక్ష్మీనర్సయ్య**

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 01:

రైతన్నల సంక్షేమానికి, వారి ఆర్థిక పరిపుష్టికి అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం 202728 రబీ మార్కెటింగ్ సీజన్‌కు గాను కనీస మద్దతు ధరలను (MSP) భారీగా పెంచుతూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని బిజెపి తెలంగాణ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ బస్వాపురం లక్ష్మీనర్సయ్య గారు హర్షం వ్యక్తం చేశారు.బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బస్వాపురం లక్ష్మీనర్సయ్య మాట్లాడిన ముఖ్యాంశాలుదేశ ప్రగతికి రైతన్నలే వెన్నెముక అనే గట్టి నమ్మకంతో మోదీ ప్రభుత్వం పనిచేస్తోంది. అన్నదాతలు పెట్టే ప్రతి రూ. 100 పెట్టుబడికి రూ. 150 రాబడి వచ్చేలా, అంటే ఉత్పత్తి వ్యయంపై కనీసం 1.5 రెట్లు (50% నికర లాభం) లభించేలా కేంద్ర కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుంది.పప్పుధాన్యాలు, నూనెగింజల సాగుకు పెద్దపీట వేస్తోంది. పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహిస్తూ నూనెగింజలు, పప్పుధాన్యాలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చింది. మార్కెట్ ఒడిదుడుకుల వల్ల రైతులకు నష్టం కలగకుండా రక్షణ కల్పిస్తూ అత్యుత్తమ ధరలను ఖరారు చేశారు.అత్యధికంగా కుసుమల కనీస మద్దతు ధరను క్వింటాలుకు ఏకంగా రూ. 675 పెంచారు. రాప్‌సీడ్/ఆవాల పంటకు క్వింటాలుకు రూ. 413 పెంచడం ద్వారా రైతులకు పెట్టుబడిపై ఏకంగా 96 శాతం లాభం చేకూరనుంది. మసూర్ పప్పుకు క్వింటాలుకు రూ. 390 పెంచగా,రైతులకు ఉత్పత్తి వ్యయంపై 92 శాతం నికర రాబడి దక్కనుంది. శనగలకు క్వింటాలుకు రూ. 83, బార్లీకి రూ. 136, గోధుమలకు రూ. 25 చొప్పున కనీస మద్దతు ధరలను పెంచడం జరిగింది. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ (2004 నుండి 2014) పదేళ్ల పాలనతో మోదీ ప్రభుత్వ పాలనను పోల్చి చూస్తే రైతులకు జరిగిన మేలు స్పష్టంగా కనిపిస్తోంది.యూపీఏ పదేళ్ల కాలంలో ఈ 6 రబీ పంటల కొనుగోలు కేవలం 2,302 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కాగా, మోదీ గారి ప్రభుత్వంలో అది ఏకంగా 3,921 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది.

సింగరేణి గణనీయమైన వృద్ధి

- **మొదటి అర్ధ సంవత్సరంలో బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపులో సింగరేణి ముందంజ**
- **గత ఆర్థిక అర్ధ సంవత్సరం కన్నా బొగ్గు రవాణాలో 4 శాతం, ఓవర్ బర్డెన్ తొలగింపులో 11 శాతం వృద్ధి**
- **గత ఏడాది కన్నా తెలంగాణ జెన్ కోకు అధికంగా బొగ్గు సరఫరా**

సింగరేణి భవన్, వెలుతురు అక్టోబర్ 01

సెప్టెంబర్ 30వ తేదీ నాటికి ముగిసిన తొలి ఆర్థిక అర్ధ సంవత్సరంలో సింగరేణి సంస్థ బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపులో గణనీయమైన వృద్ధిని సాధించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలానికి సింగరేణి సంస్థ 287.6 లక్షల టన్నుల బొగ్గును వినియోగదారులకు రవాణా చేయగా ఈ ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధ సంవత్సరంలో గతానికన్నా 4 శాతం వృద్ధితో 299.4 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసింది. అంతే కాకుండా గత ఏడాది తొలి అర్ధ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు 159.1 లక్షల టన్నుల రవాణా చేసిన సింగరేణి ఈ సారి రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు రాష్ట్ర అవసరాలకు పెద్దపీట వేస్తూ 198.2 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడం గమనార్హం. ఇది గత ఏడాది సరఫరా చేసిన బొగ్గు పరిమాణం కన్నా 24.58 శాతం ఎక్కువ. దీనిని బట్టి సింగరేణి సంస్థ రాష్ట్ర విద్యుత్ అవసరాలపై అధిక ప్రాధాన్యత ఇస్తుందని అర్థం అవుతుంది.థర్మల్ విద్యుత్ కేంద్రాల వారీగా చూసినట్లయితే కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రానికి గత ఏడాది తొలి ఆర్థిక సంవత్సరంలో 26.4 లక్షల టన్నుల బొగ్గు సరఫరా చేయగా, ఈ ఏడాది తొలి ఆర్థిక సంవత్సరంలో 39.8 లక్షల టన్నుల బొగ్గును 50.76 శాతం వృద్ధితో రవాణా చేయడం గమనార్హం. అలాగే యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి గత ఏడాది ఇదే కాలానికి 21.5 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయగా ఈ ఏడాది 33.9 లక్షల టన్నుల రవాణాను 57.67 వృద్ధితో రవాణా చేసింది. మణుగూరు లోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కు గత ఏడాది 19.5 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసిన సింగరేణి ఈ ఏడాది 24.4 లక్షల టన్నుల బొగ్గును 25.13% వృద్ధితో రవాణా చేయడం జరిగింది. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి 27.27 శాతం వృద్ధితో 26.6 లక్షల టన్నుల బొగ్గును సింగరేణి రవాణా చేసింది. అలాగే ఎన్.టి.పి.సి విషయానికొస్తే ఎన్.టి.పి.సి తెలంగాణ ప్లాంట్ కు గత ఏడాది ఇదే సమయానికి 19.4 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయగా ఈ ఏడాది 25.3 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయటం జరిగింది ఇంకా ఎన్.టి.పి.సి రామగుండం ప్లాంట్ కు పోయిన ఏడాది సెప్టెంబర్ చివరికల్లా 43.5 లక్షల టన్నులు సరఫరా చేయగా ఈ ఏడాది 42.7 లక్షల టన్నుల బొగ్గు సరఫరా చేసింది.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆదేశాలతో ప్రత్యేక చర్యలు

ఎల్ నినో పరిస్థితుల కారణంగా సింగరేణి సంస్థ రాష్ట్ర విద్యుత్ అవసరాలకు పెద్దపీట వేయాలని విద్యుత్ సంస్థలతో సమన్వయం జరుపుతూ, విద్యుత్ ప్లాంట్ లకు కావాల్సిన బొగ్గును శక్తి మేర సరఫరా చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆదేశాలతో సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిని, రవాణాని పెంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంది.ప్రతినిత్యం సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి అన్ని ఏరియాల జీఎంలతో మాట్లాడుతూ ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు, బొగ్గు రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సజావుగా రవాణా జరపడం కోసం ఐదుగురు ఉన్నతాధికారులకు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలను అప్పగించి పర్యవేక్షిస్తున్నారు.సింగరేణి సంస్థ బొగ్గు అమ్మకాన్ని వ్యాపార దృక్పథంతో కాకుండా రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడమే నైతిక కర్తవ్యంగా భావిస్తూ స్వరాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ఎక్కువ శాతం బొగ్గును రవాణా చేస్తోంది.ఈ వివరాలను తెలియజేస్తూ సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఏడాదికి నిర్దేశించిన 620 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 650 లక్షల టన్నుల బొగ్గు రవాణా సాధించడానికి పూర్తి ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతున్నట్లు వివరించారు.

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.2 కోట్ల చేయూత

హైదరాబాద్, వెలుతురుఅక్టోబరు 1:

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (వైఐపీఎస్) నిర్మాణానికి కార్పొరేట్ సంస్థలు, దాతలు ముందుకు రావడం అభినందనీయమని డిజిపి సి.వి. అన్నారు. విద్య కోసం అందించే సహాయం సమాజంపై శాశ్వత ప్రభావం చూపుతుందని, దాని ప్రయోజనాలు భవిష్యత్ తరాలకు కూడా అందుతాయని పేర్కొన్నారు. మంచిరేవులలోని వైఐపీఎస్ అకడమిక్ బ్లాక్ నిర్మాణానికి ఎంవైకే లాటిక్రెట్ (ఎంవైకే ఫౌండేషన్) రూ.2 కోట్ల కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) లో భాగంగా ఈ విరాళాన్ని అందించింది. ఎంవైకే లాటిక్రెట్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ చైర్మన్ మురళీ యాదమ గురువారం డిజిపి కార్యాలయంలో సి.వి. ఆనంద్‌కు రూ.2 కోట్ల చెక్కును

అందజేశారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ పోలీసు సిబ్బంది పిల్లలతో పాటు సాధారణ ప్రజల పిల్లలకు నాణ్యమైన విద్య, మెరుగైన అవకాశాలు కల్పించడమే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ లక్ష్యమన్నారు. విద్యా సంస్థల నిర్మాణానికి కార్పొరేట్ సంస్థలు, దాతలు, ఇతర భాగస్వాములు అందిస్తున్న సహకారం ప్రాజెక్టుకు మరింత బలాన్నిస్తుందని చెప్పారు. విద్యారంగానికి ఇచ్చే విరాళం, చేయూత ఎప్పటికీ విలువైనదేనని, సమాజ అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రయోజనాలను అందిస్తుందని డిజిపి పేర్కొన్నారు.



ఆర్‌అండ్‌బీలో 222 ఏఈఈ పోస్టుల భర్తీ

- **రాత పరీక్షల షెడ్యూల్ విడుదల.. 466 మంది ఇంజినీర్లకు పదోన్నతులు**

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 01 :

ప్రజా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి పెద్దపీట వేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఆర్‌అండ్‌బీ శాఖలో 222 సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్ల (ఏఈఈ) నియామకాలకు రాత పరీక్షల షెడ్యూల్ విడుదల చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా శాఖలో 466 మంది ఇంజినీర్లకు వివిధ స్థాయిల్లో పదోన్నతులు కల్పించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో 208 మంది డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు (డీఈఈ) ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లుగా పదోన్నతి కల్పించడంతో పాటు 251 మందికి నూతనంగా పోస్టింగ్‌లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. గత పదేళ్లుగా పరిష్కారం కాని ఉద్యోగ సమస్యలను ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు ఉద్యోగులకు పదోన్నతులు ఇస్తూ ఆర్‌అండ్‌బీ శాఖలో పరిపాలనను మరింత బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. ఉద్యోగాలు, అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7231/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, MdI.R.R. DIST, Telangana79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL/2019/78609. Cell: 91773 87328, Email: velthurunewspaper@gmail.com